
ఆంధ్రసచిత్ర వార పత్రిక



18-7-69
40 పై.



ప్రముఖ తారాగణంతో
ప్రముఖ సాంకేతికనిపుణులతో
ప్రముఖ నిర్మాత సహకారంతో

తెలుగు జీవితాన్ని
మృదు మధురంగా
తిరిగి తిరిగి వినాలనిపించే
సంగీతంతో
కన్నులకింపైన దృశ్యములతో
మరల మరల
చూడాలనిపించే సన్నివేశాలతో
వెండితెరకు
వినూత్న కానుక.

శ్రీ సారథీ స్టూడియోస్ వారి

ఆత్మీయులు

సంగీతం: రాజేశ్వరరావు * దర్శకత్వం: వి. మధుసూదనరావు * ఛాయాగ్రహణం: సెల్వరాజ్
నిర్మాత: దుక్కిపాటి మధుసూదనరావు బి.ఎ.

ఉత్తరాలు

వ్యాసాలు

మీరు 23—5—69 వ సంచికలో ప్రచురించిన 2·1 లేక మాదీ మాకు—మీది మాకే. అన్న వ్యాసంపై నేను వ్రాసిన విమర్శను మాత్రమే గాక, దానికి సంబంధించిన యెట్టి విమర్శలు కూడ మీ పత్రికలో కనుపించనందువల్ల మీపై యేర్పడిన దురభిప్రాయము యీ వారము (27.6 69) పత్రిక చూడటంతో తుడిచిపెట్టుకపోయింది నా విమర్శను ప్రకటించినా, ప్రకటించకపోయినా కనీసం యీ క్రింది నాల్గు మాటలనైనా ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

రాశిగారి సమాధానాలలో కొన్ని అనుమానాలు. (1) 2 1 సిద్ధాంతము జరిగిన చరిత్రలోనిదే అయితే దానికి చెప్పే నిర్వచనాలు, చేసే భాష్యాలు అసలును ఉల్లంఘిస్తున్నవి

'ప్రతి సంవత్సరము తెలంగాణా మిగులు నిధుల లెక్క వేయడానికి, ఆ సంవత్సరము తెలంగాణా నికర రెవిన్యూ మిగులుకు, ఆ సంవత్సరం ఆంధ్రప్రాంతం మొత్తము పెట్టుబడిలో మూడవ భాగానికీ, అదనంగా వాస్తవంగా తెలంగాణాలో పెట్టుబడి ఖర్చుకూ మధ్యగల తేడా మొత్తాన్ని కలపడం ద్వారా తేల్చవలసి వుంటుంది' అనేది పెద్దమనుషుల ఒప్పందములో తెలంగాణా మిగులు నిధుల నిర్ణయానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలలో ఒకటి. దీని ప్రకారము తెలంగాణాలోని వ్యయం ఆంధ్రప్రాంతంకంటె అధికమైనప్పటికి మిగులు లెక్కించే అవకాశం లేదు ఎందుకంటే తెలంగాణా మిగులు ధనం, తెలంగాణా నికర రెవిన్యూ మిగులుకంటె ఎక్కువగా ఉంటుంది

(4) 'పెద్ద మనుషుల ఒప్పందము ఎందుకు ఉల్లంఘింపబడింది' వారు ఇచ్చిన వివరాలు యేంత మాత్రము సరిపోవు

తక్కువ ఆదాయాలు, ఎక్కువ లోటు బడ్జెట్లు గలవారు, ఎక్కువ ఆదాయాలు, తక్కువ లోటు గలవారితో కలిసిపోవటానికి ఆరాటపడాలే గాని, ప్రత్యేకతలని, రక్షణలని వెనుక ముందు చూడటం, అలాగే తక్కువ ఆర్థికస్థాయిగల వారిలో కలిసిపోవటాన్ని వారి షరతులను ఎక్కువ ఆర్థిక స్థాయిగలవారు ఎందుకు ఒప్పుకోవాలో దురూహ్యం

ఈ ఆంధ్ర ప్రాంతములో 16 లక్షల యెకరాలకు తెలంగాణాలో 5 లక్షల యెకరాలకు ప్రయోజనకారి యైన నాగార్జునసాగరు ప్రాజెక్టు ఖర్చును 2.1 నిష్పత్తిలోకాక 3 2 నిష్పత్తిలో ఎందుకు భరించాలి? అన్న ప్రశ్నకు 2·1 వాడవచ్చుననటం! యీ వాదాన్ని పూర్తిగా స్వీకరిస్తున్నాననడం సరియైన సమాధానము కాదు -

(5) 'పెద్ద మనుషులవప్పందము' కుమార్ లలిత్ నివేదికలో వాడిన పద్ధతులు, హైకోర్టు కొట్టివేసిన 'ఉద్యోగాలకి ముల్కీలే' అన్న సిద్ధాంతం యివన్ని యేమి రుజువు చేస్తున్నవి? పెద్ద మనుషులనుకొన్నవారి పెద్దమనిషి తరహాని చాటి చెప్పుతున్నాయి!

(7) 'ఎవరికి బుట్టిన బిడ్డరా వెక్కి వెక్కియేడ్వ' అని ఎవరికి వారు విడిపోదామనుకొంటే మరి యీ రాద్ధాంత సిద్ధాంతా లెందుకు?

సులేఖని (కల్లూరు)

* జవాబు

2 కి 1 కలిపితే 3 అంటే, 'ఎలాగ?' అని ఎవరయినా అడిగితే అర్థం అయ్యేట్లు చెప్పే తెలివితేటలు ఈ విలేఖరికి లేవు ఇంతకముందు ఇచ్చిన లెక్కలని తిరిగి పరిశీలించమని మాత్రం సవినయంగా 'సులేఖని' గారిని కోరుకుంటున్నాడు

ఎవరు ఎవరితో కలిసిపోవాలని ఆరాటపడుతున్నా తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలకు మూడింటికీ చెందని ఈ విలేఖరిమాత్రం ప్రత్యేక తెలంగాణా కోరికని బలపరుస్తున్నాడు బలపరచని దెల్లా 1 పొట్ట పోసుకొనటానికి 'ఆంధ్ర' ప్రాంతం నుంచి వచ్చిన వారిని అమానుష హింసలకి లోను చెయ్యటం 2 రాజకీయావసరాలకోసం సరికాని లెక్కలని చూపటం (మదరాసులో ఆంధ్రప్రాంతం విడిపోయేముందు ఏర్పడ్డ ఎంత ఉద్రిక్త పరిస్థితిలోనూ మదరాసులో ఒక్క తెలుగు మనిషి తలమీద ఒక్క వెంట్రుకకి కూడా హాని కలుగలేదు మదరాసు తెలుగువారికి అన్ని నిప్పు పుట్టించే నినాదాన్ని అందరూ నవ్వుతోనే ఎదుర్కొన్నారు ఇక హిందీ వ్యతిరేకోద్యమంలో ఈ ఊరిలో ఉత్తర భారతదేశంవారికి నివరికయినా హాని కల్గిందా?)

ఇంతకముందు ఇవ్వని ఒక లెక్క ఈ విలేఖరి ఈ కింద ఇస్తున్నారు.

1. కుమార్ లలిత్ నివేదిక (సెక్షన్—I 21 వ పేజీ)లో విద్యుచ్ఛక్తి స్కీములమీద ఆదాయం కరెంటు ఖర్చులని పట్టి కేటాయించటం జరిగినదని ఉంది. సెక్షన్ IV లో ఇచ్చిన మొత్తాలు ఇలా ఉన్నాయి.

(అ) ఆంధ్ర ఎలక్ట్రిసిటీ బోర్డు ఆదాయాలు

ఆంధ్ర	రు. 74 కోట్లు
తెలంగాణా	రు. 37 కోట్లు

ఆ) విద్యుచ్ఛక్తి స్కీములమీద ఆదాయాలు

ఆంధ్ర	రు 142 కోట్లు
తెలంగాణా	రు. 70 కోట్లు

'ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి వాడకానికి సంబంధించిన కొన్ని వివరాలు (లక్ష కి వా. గం.)

	1957—58	1967—68
ఆంధ్ర	2,078.0	9,165 5
తెలంగాణా	673 5	4,177 3

ఈ లెక్కల అర్థం ఏమిటో విడమరచి చెప్పటానికి అవసరం లేదుకాని వ్యర్థ ప్రశ్నలు రాకుండా ఉండటానికి చెప్పకలిగిన అర్థం తెలంగాణాలో 1957—58 నుంచి 1967—68 దాకా విద్యుచ్ఛక్తివాడకం 'ఆంధ్ర ప్రాంతంలో సగం కూడా ఎప్పుడూ లేదు కాని, ఆదాయ సంఖ్యలు మాత్రం 2 1 నిష్పత్తిలో ఉన్నాయి!

3 ఇక ఈ విద్యుచ్ఛక్తి స్కీములు పెట్టుబడి కర్చులు 'పెద్ద మనుష్యుల' ఒప్పందం ప్రకారం అయిఉండవచ్చు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం పెట్టినా, ఉత్పత్తి కేంద్రానికి అయ్యే పెట్టుబడి కర్చులని 2.1 నిష్పత్తిలో పంచారు 'ఆంధ్రప్రదేశ్' ఏర్పడిన తర్వాత కొన్ని ఉత్పత్తి కేంద్రాలు తెలంగాణాలో పెట్టారు. ఎన్ని ఆంధ్రలో పెట్టారు? ఈ వివరాలని పరిశీలిస్తే 2 1 పంపకంవల్ల తెలంగాణాకి 12 కోట్లు లాభం వచ్చిందని తెలుస్తుంది (ఏ ప్రాంతంలో అయిన కర్చులు ఆ ప్రాంతానికే రాస్తే!)

లెక్కల్లో తప్పులు చెప్పే కాలం ఎప్పుడో మించిపోయింది! సామూహ్యోద్యోగుల హింస, ప్రజల ఆస్తి విధ్వంసం తగ్గించి ప్రత్యేక తెలంగాణా ఏర్పాట్లు చేసుకుంటే మంచిదని మాత్రం ఈ విలేఖరి మనవి మన ప్రవక్తలకి చాలామందికి హఠాత్తుగా దివ్యజ్ఞానం కలిగిందని వింటాము. చదువుతాము మొన్న మొన్నటిదాకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉంటూ వచ్చిన కొందరు నాయకులకు ఇటువంటి దివ్యజ్ఞానం కలగటం వల్లనే ఇంత శక్తి వచ్చిఉంటుందని ఈ విలేఖరి నమ్మకం. (నమ్మకం మాత్రం హఠాత్తుగా కలిగినది కాదు)!—

—రాశి.

* * *

రచయిత(త్రు)లకి మనవి

కొందరు పాఠకులు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడే రచనలు వేసినవారి చిరునామా కోసం రాస్తూ ఉంటారు. ఈ సమాచారం రచయిత(త్రు)ల అనుమతి లేనిదే తెలుపటం వీలుకాదు. కాబట్టి తమ చిరునామా ప్రచురణకి అభ్యంతరంలేని రచయిత(త్రు)లందరూ తమ వ్రాత ప్రతుల మీద ఆ విధంగా పేర్కొంటే బాగుంటుంది. (సం)

మయి ప్రకటన దృష్ట్యా ఎట్టి పరిస్థితులలోనూ రచయిత(త్రు)ల చిరునామాకోరే ఉత్తరాలకి సమాధానం ఇవ్వటం జరగదు. (సం)




పాండ్స్ ఫేస్ పౌడర్‌తో గంటలకొలది మీ ఛాయ నిర్దోషంగా కళకళలాడుతూ వుంటుంది

పట్టులా మెత్తగావుండే పాండ్స్ ఫేస్ పౌడర్‌తో మీ ముఖాన్ని నిర్దోషంగా సౌందర్యంతో ప్రకాశింపజేసుకోండి. చారలు పడవు.... పగుళ్లు ఏర్పడవు. పాండ్స్ ఫేస్ పౌడర్ అతి సుకుమారంగా సమానంగా మీ చర్మానికి అంటుకొని గంటలకొద్దీ అందాలు చిందుతూ మనోహరంగా వుంటారు!

క్రీమ్ ఫ్లవర్ 8 ఛాయలలో కావలసినది తీసుకోండి: న్యాచురల్-రాచెల్, గోల్డెన్ రాచెల్, పీచ్, సన్‌ట్యాన్, బ్రాంజ్, హాసిగ్లో మరియు వైట్.

మూడు సైజులలో: చిన్నది, మధ్యరకము, పెద్దది.

మీమీ
వ్యక్తిగత ఛాయలకు
అనుగుణ్యంగావుండి
ప్రాముఖ్యత నిచ్చేలా
8 రంగులలో
లభిస్తూంది



ఏ యితర ఫేస్ పౌడర్‌కంటే పాండ్స్ ఫేస్ పౌడర్‌నే చాలామంది స్త్రీలు వాడతారు

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎలో స్థాపితము)

P-4960A

కథలు

20—6—69లో ప్రచురించిన ఎర్రంశెట్టి శాయిగారి కథానిక 'ఒడ్డుచేరని కెరటం' చదివాను చాలా బాగుంది. కాని చాలామంది రచయితలు తరుచుగా చేస్తున్న తప్పునే ఈయన కూడ చేశారు. ఈ కథలో కథానాయకుని తాతగారిని తండ్రికి తండ్రిగా సృష్టించారు అయితే ఆ తాతగారి భార్యను అంటే తండ్రితల్లిని అమ్మమ్మని చేశారు. తల్లి తల్లిని అమ్మమ్మ అనడం రచయితకు తెలియదని కాదు ఈ చిన్న తప్పులు దొర్లకుండా వుంటే చాలా బాగుంటుంది అనిపిస్తోంది మొత్తంమీద కథ బాగానేవుంది

యు సూ ప్రకాశరావు, (విశాఖపట్నం)

*   *   *

యువజన పత్రికలో 'నాలుగోవాడు' అను కథలో ఒకానొకచోట రచయిత ఒకపత్రిక ప్రకటన విషయమై రాస్తూ... ప్రకటన పొస్టు చేశాడ అని వ్రాసారు. గాని ప్రకటనకి ప్రకటన చార్జీలు ఉంటాయని నా నమ్మకం. లేకపోతే ప్రస్తుతం ప్రకటనలు ఉచితముగా వేయుచున్నారా లేక రచయితకి యీ ప్రకటనల విషయం పూర్తిగా తెలియదా??

శతభిషం— (విజయనగరం)

*   *   *

ఈవారం పత్రికలో 'అమల' వ్రాసిన 'ఒప్పు రాలింది' కథ చదివా.

తన [illegible]లో తన తమ్ముడు వ్రాసిన కథకు ఫస్టు ప్రయిజు వచ్చినపుడు అభిమానులు తనను అభినందించడానికి వచ్చినప్పుడు 'ఆహా ఛా! ఆ కథ నేను రాయలేదు నా పేరుతో మా తమ్ముడు రాశాడు' అని రమాదేవి చెప్పలేక పోవడానికి సరి అయిన కారణం కనపడలేదు.

చాలా బరువైన శీర్షికతో అనవసరంగా ఆమెను బలిచేశారు. కథ బాగుంది

శాంతమూర్తి (హైదరాబాద్)

*   *   *

13—6—69 వారపత్రిక చాలా అందంగా వుంది. మా మనస్సులకు ఎంతో ఆనందాన్నిచ్చింది. 'హృదయం నిద్రపోయింది' కథ మనస్సుల ఆకట్టుకొనేది అంటే అతిశయోక్తి కాదు. కాని... 'పిచ్చి కుక్క కాటుకి చికిత్స చెయ్యకపోవడము వలన మరణము సంభవించిందని' కేస్‌షీట్ మీద రికార్డు చేసాడని వ్రాసింది రచయిత్రి. పిచ్చికుక్క కరిచిన [illegible] రోజులకే మరణం సంభవించదు. [illegible] రచయిత్రి మాట ప్రకారమే ధనుర్వాతమువచ్చి మరణము సంభవించిందనుకుంటే పిచ్చికుక్క కాటు వలన ధనుర్వాతమురాదు. ఈ చిన్నపొరపాటు దొర్లక పోతే కథ ఇంకా పుష్టిగా వుండేది

పెల్లకూరి మునిస్వామి (రెడ్డివారిపాలెం)

సీరియల్

మీరు ప్రచురిస్తున్న నవల 'బ్రతుకు బాట' ఎంతో బాగుంది. కాని ఒక అనుమానం. ఈ

ఉత్తరాలు

వారపత్రిక (20—6—69)లో 'విమల' అనే పాత్రధారి వచ్చింది 'ఆవిడ మనయింటికి వచ్చి పదేళ్లు కావొచ్చింది. ఇప్పుడు తల్లిని చూసుకోలేకపోతే చాలా కష్టపడుతుంది' అని వ్రాశారు. కాని, అన్నపూర్ణమ్మ గారికి సంతానము సుమిత్ర, మాధవరావు, రఘుపతి మాత్రమే. ఈ 'విమల' ఎలా కూతురవుతుంది. తెలియజేస్తారా?

'వెలుగునీడలు' రానురాను చాలా హుందాగా వుంటుంది. ఇలాంటి ఉత్తమమైన నవల మా(మీ) పాఠకులకు అందిస్తున్నందుకు రచయిత్రికి అభినందనలు

ఆర్ సుధాకర్‌రావు (నల్లగొండ) (ఆం ప్ర.)

*జవాబు నా నవల 'బ్రతుకుబాట'లో విమలపాత్రని గురించి ప్రారంభ సంచికలలోనే పేర్కొనడం జరిగింది. —పి. సత్యవతి.

మనవి

అనివార్య కారణాలవల్ల ఈ వారం 'స్మ్యాథిల్లీరేఖ' ప్రచురించలేక పోతున్నాము.

— సం॥



హైదరాబాద్‌లో జూలై 6వ తేదీ రాత్రి ఆరున్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ శ్రీ బ్రహ్మానందరెడ్డిపై సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితి అదుపులోకి వచ్చిన అనంతరం తెలంగాణావారిలో ఒకరిని నాయకునిగా ఎన్నుకోడానికి తగిన అవకాశాలని కల్పించడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా పదవిని కొనసాగిస్తారని లెజిస్లేచర్

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 18—7—'69

శ్రీ సౌమ్యనామ సం॥ నిజాషాఢ శు॥ చవితి.

సంపుటము: 61   సంచిక: 47

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


పరిశ్రమలు
బెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం
రాష్ట్రపతిపాలన
ఎంత బాగుందో
తండ్రీ కొడుకులు
కొత్తగా ఇండియాలో ఆవిర్భవించిన మావోయిస్టు పార్టీని లాంఛనప్రాయంగా చైనా గుర్తించింది.
ఐ.రా.స. వేదిక

తెలంగాణా మేధావులకు ఒక మనవి

27—6—69 ఆంధ్రవారపత్రికలో తమ అభిప్రాయాలను వివరించిన శ్రీ చిన్నపరెడ్డి, శ్రీరామచందర్ గారికి నా అభినందనలు తెలియ చేస్తున్నాను. ఇంతవరకు తెలంగాణా మేధావివర్గం తమ అభిప్రాయాలను పత్రికల ద్వారా మిగిలిన తెలుగు ప్రజావళికి వినిపించలేదు. ముందుముందు తెలంగాణా సోదరులు తమ అభిప్రాయాలను విరివిగా పత్రికల ద్వారా వినిపించగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతాన్ని చూచే అవకాశం, అవసరం లభించని ప్రవాసాంధ్రులు (సారీ! తెలుగు ప్రవాసులు) దాదాపు 40 లక్షల మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారున్నారు. వారిలో నేనొకడిని. తెలుగు మాట్లాడే ప్రజానీకాన్ని, ప్రాంతంతో సంబంధం లేక గౌరవిస్తున్నానని భావిస్తున్నాను.

(తె)లంగాణా ఉద్యమం ఆరంభమయినప్పటి నుండీ, తెలంగాణేతర తెలుగు ప్రజలను 'ఆంధ్రాస్ గో బాక్' నినాదంతో వెడలగొట్టి వేడలగొడుతున్నారని వార్తలొస్తున్నాయి. 'తెలంగాణా షేర్, ఆంధ్రా చోర్' నినాదాల వల్ల తెలంగాణా సోదరులు తాము ఆంధ్రులు కానట్లు, కేవలం కోస్తా, రాయలసీమ వారే ఆంధ్రులయినట్లు భ్రమపడుతున్నారని తెలుస్తున్నది. 'నిజమైన ఆంధ్రులు కోస్తావార్సు మాత్రమే' అనే బిరుదును తమకు తెలియకుండానే ప్రదానం చేస్తున్నారు. చరిత్రలోనూ, సాహిత్యంలోనూ ఆంధ్ర శబ్దం తెలుగు పర్యాయ పదంగా చెలామణి అవుతూ వచ్చింది ఇంగ్లీషు బ్రిటిష్‌లాగా. అంతేగాని అది కేవలం కోస్తావారికి అంటగట్టబడుతూ వచ్చింది గాదు. చరిత్ర నొక మారు పరిశీలిద్దాం.

నిజాం దమననీతికి వ్యతిరేకంగా నడిచిన పోరాటం 'తెలంగాణా ఆంధ్రోద్యమం' అని పిలువబడింది. 1901 లో హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం నెలకొల్పబడింది. శ్రీ మాడపాటిని 'ఆంధ్ర పితామహ' అని గౌరవించారు. శ్రీ సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సా...క చరిత్ర' వ్రాశారు. 'నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభలు' జరుపబడ్డాయి. ఈ ఉద్యమ కాలంలోనే ఆంధ్ర సారస్వత పరిషత్ నెలకొల్పబడింది. రాజబహద్దర్ వెంకటరామిరెడ్డిగారి కార్యదీక్ష వల్ల 'ఆంధ్ర బాలికల ఉన్నత పాఠశాల' నెలకొల్పబడింది హైదరాబాద్‌లో. వీటిని బట్టి చూస్తే 1955 వరకు తెలంగాణా సోదరులకు ఆంధ్ర శబ్దంపై ఎట్టి కోపము లేకపోగా, అది అందరి తెలుగువారి కెంతో తమకూ అంటేనని నమ్మినట్లు కన్పిస్తుంది.

1955 తరువాతనే ఆంధ్ర శబ్దం రాజకీయాల్లోకి లాగబడి ఏదో ఫలానా ప్రాంతమే ఆంధ్ర, దానిలోని వారే ఆంధ్రులు అనే విభేదం సృష్టి అయినట్లు కన్పిస్తుంది.

1955 లో శ్రీ ఫజుల్‌అలీ అధ్యక్షతన వెలసిన ఎస్. ఆర్. సి. కమీషం 5 ఏళ్ల వరకు తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఉంచటం మంచిదని సూచించింది. అలా నిర్ణయించటంలో ఆర్థిక వ్యత్యాసం, ప్రజల విముఖత లెక్కలోకి తీసుకోవటం జరిగింది. విశాలాంధ్ర ఏర్పడితే సర్కారు జిల్లాలవారు ప్రజలపై అధికారం చెలాయిస్తారని, అప్పట్లో భావించారు. అయితే రాయలసీమ నాయకులు కొందరు 'విశాలాంధ్ర ఏర్పడితే రాయలసీమ, తెలంగాణా ప్రజలు కలసి కోస్తావారిని అదుపులో పెట్టవచ్చు'నని సూచించారు.

పెద్ద మనుషుల ఒప్పందం ఒకటి జరిగిందని ఇటు కోస్తా, అటు తెలంగాణా సామాన్య ప్రజావళిలోని అధికసంఖ్యాకులకు తెలియదనే చెప్పాలి. దొంగలంతా కలసి వూళ్ళు పంచుకున్న ఒప్పందం అది. సమగ్ర పోచంపాడు ప్రాజెక్టును కుదించి మధ్యరకం ప్రాజెక్టుగా మార్చినప్పుడు తెలంగాణాలోని మేధావివర్గంగానీ, ప్రాంతీయ సంఘంగానీ తన అసమ్మతిని తెలియచేసిందా? ఆనాడు శ్రీ చొక్కారావు, శ్రీ చెన్నారెడ్డి ఈ అన్యాయాన్ని అరికట్టటానికి ఏమి చేశారు? ఎంతమందికి తెలియ చెప్పారు? పాలకవర్గం (ఏ ప్రాంతంవారైనా కానీయండి) అవలంబిస్తూ వచ్చిన అవకాశ వాదానికి, దమననీతికి 2 కోట్ల కోస్తా ప్రజలే కారకులని వారిని ఏకంగా దొంగల క్రింద, విశ్వాసఘాతకుల క్రింద జమ కట్టి ద్వేషిస్తున్నారు. తెలంగాణా సంపదను కోస్తా 'దొంగలు' దోచుకున్నారని భావిస్తున్నారు గదా! ఒకమారు శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలను, రాయలసీమ ప్రాంతాన్నీ తెలంగాణా సోదరులు కొందరు పర్యటించి, నిజానికి ఈ జిల్లాలలో స్వాతంత్ర్యం తరువాత ఏదైనా అభివృద్ధి జరిగినట్లు కన్పిస్తే, అప్పుడు ఈ దౌర్యాన్ని వారికి ఆపాదించవచ్చు. ఇలాంటి



పర్యటనల వల్ల అపోహలు పూర్తిగా పోతాయని నొక్కి చెప్పగలను.

సమిష్టిలో తమకు న్యాయం జరగనప్పుడు ప్రత్యేక రాష్ట్రం కోరే హక్కు ఉంది. దాని కొరకే ఉద్యమం సాగుతున్నది. మానవత దృష్ట్యా తెలంగాణాలో ఉంటున్న తెలంగాణేతరులను హింసించే హక్కు లేదు. తెలంగాణా సోదరులకు ప్రత్యేకించ బడిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో వచ్చి పని చేస్తున్న తెలంగాణేతరులను పంపి, వాటిని తెలంగాణా వారికే ఇవ్వాలని అడిగే హక్కు వారికున్నది. అయితే వారిని కొట్టి, సజీవదహనాలు చేసి, ఆస్తులు దోచి, బుర్రలు గొరిగి వెళ్లగొట్టవలసిన అవసరం లేదు. పోనీ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను ఇలా పంపటం సమంజసమేనని సరిపెట్టుకున్నా, కేంద్ర పరిశ్రమల్లోనూ, వ్యాపారరంగంలోనూ ఉన్న వారిని, డబ్బుతో పొలాలు కొని సేద్యం చేస్తున్న వారిని, హోటళ్లు పెట్టినవారిని, కిళ్లీ కొట్లు పెట్టిన వారిని, రిక్షా లాగి బ్రతికే వారిని, కేవలం ఆంధ్రులనే నేరంతో తన్ని తరిమి వేసే అవసరం ఉన్నదా? ఎందరో మార్వాడీలు, మరాఠీలు, గుజరాతీలు తెలంగాణా వ్యాపారరంగంలోనూ, కేంద్ర రంగంలోనూ ఉన్నారు. ఆల్విన్ మెటల్ వర్క్స్, అజంజాహి మిల్స్, కెసోరాం సిమెంట్ మిల్, సిరిపూర్ పేపర్ మిల్ వారి చేతిలో ఉన్నాయి. మరి వీరు బక్కచిక్కిన బిడ్డల రక్తాన్ని తాగి బలుస్తున్న వారు కారా? పై పరిశ్రమల్లో ఏ ఒక్కటైనా తెలంగాణేతర తెలుగువాని చేతిలో ఉంటే అది ధ్వంసం కాకుండా ఉండేదా? హాస్పిటల్‌లో మానవ సేవ చేస్తున్న కోస్తా నర్సులు కూడా రక్తం త్రాగేవారి క్రింద జమ చేయబడ్డా, ఆంధ్రేతర బూర్జువా వర్గములు మాత్రం, బంధువర్గంగానే ప్రేమించబడుతున్నాయి. వారిని గౌరవించండి. కానీ కోస్తాలో పుట్టటమే నేరంగా భావించి వీరొక్కరే తమ అభివృద్ధిని హరాయిస్తున్న దొంగలుగా భావించటం సబబేనేమో ఆలోచించండి. హిట్లర్, జర్మనీలో యూదులు తప్ప ఎవరైనా ఉండవచ్చుననేవాడు. మీరు శిక్షించవలసింది నేరాన్ని ఒప్పుకొంటున్న పాలకులను (వారు, ఏ ప్రాంతానికి చెందిన పాలకులైనా కానీయండి) నేరాన్ని ఒప్పుకున్న మాత్రాన శిక్షను తగ్గించ నవసరంలేదు. మీరు అది చేయక కోస్తా ప్రజలపై పడుతున్నారు.

ప్రత్యేక రాష్ట్రం పొందండి. భారతదేశంలోని, ముఖ్యంగా ఉత్తరభారత సోదరులకు తావిస్తున్నట్లే, కోస్తా సోదరులకు కూడా కేంద్ర, వ్యాపారరంగాల్లో తావీయండి. కాదంటే ఎవ్వరికీ తావీయకండి. కొందరికి తావిస్తూ, కేవలం తెలుగు తల్లి బాసగా పుట్టటమే నేరంగా భావించి, తెలంగాణేతర తెలుగు సోదరులను నెట్టి వేయటం న్యాయమేమో ఆలోచించండి. మీ అభిప్రాయాలను పత్రికల ద్వారా వినిపించండి.

అ. చంద్రయ్య (రూర్కెల్లా)

ఆ ట లు

క్రీడాకారుల సంఘాలు

ప్రముఖ టెన్నిస్ వృత్తి క్రీడాకారులంతా వారి హక్కులని రక్షించుకోడానికి యిటీవల అంతర్జాతీయ సంఘాన్ని ఒకదాన్ని ఏర్పర్చుకున్నారు. వాస్తవంగా ప్రముఖ వృత్తి క్రీడాకారులలో చాలామంది ప్రతిఫలం పొందేవారుగానే ఉన్నారు. కానీ కొందరు మాత్రం డేవిస్ కప్ పోటీలలో ఆడేందుకు వర్ధమాన క్రీడాకారులుగానే కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు. వృత్తి క్రీడాకారులందరూ ఏదో ఒక విధంగా ఆటలని అజమాయిషి చేసే సంస్థలకి సంబంధించినవారే అయినా ముఖ్యంగా టెన్నిస్ ఆటగాళ్లకి మాత్రం వారి హక్కుల్ని రక్షించుకునేందుకు ఒక సంఘం అంటూ ఉండాలి.

ఇంగ్లండులో ఫుట్‌బాల్ వృత్తి క్రీడాకారులకి సంఘం ఒకటి ఉంది. దానిద్వారా గతంలో వారనేకసార్లు హక్కులకోసం పోరాడిన సందర్భాలు ఉన్నాయి. దీన్ని యిక్కడ ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే అలాంటి సంఘాల ద్వారా ఆటగాళ్లకి రక్షణ కల్పించబడుతుంది. అదీగాక మనదేశం ఆటగాళ్లని దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా దీని ప్రస్తావన యిక్కడ తీసుకు రావడం జరిగింది.


మన ఆటలకి సంబంధించిన కార్యకలాపాలు చాలాభాగం రాష్ట్ర, జాతీయ వ్యవస్థల అదుపాజ్ఞలలో ఉంటాయి. ఆ వ్యవస్థలు స్థానిక పోటీల మొదలుకొని విదేశీ ఆటగాళ్ళు వచ్చినప్పుడు మన దేశంలో పోటీలు ఏర్పాటు చేయుడం, మన ఆటగాళ్ళు విదేశాలలో జరిగే పోటీలలో పాల్గొనడానికి తగిన కార్యక్రమాల్ని రూపొందించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని. ఎన్నిక సంఘం చేసిన ఎన్నికలు ఒక్కొక్కసారి వివాదాస్పదం అవుతాయి. అలాంటప్పుడు ఆటగాళ్ళ సంఘాల అవసరం ఎంతైనా ఉంటుంది. ఏ ఆటలోనైనా ఆటగాళ్ళ సంఘానికి విలువ తప్పకుండా ఉంటుంది. ఈ సంఘం ద్వారా ఆటగాళ్ళు నిర్వాహకులతో [illegible] అర్థవంతమైన చర్చలని, జరపడానికి అవకాశం ఉంటుంది.

అయితే ఒక చోటుచేరిన కొందరు వ్యక్తులు అదీ ఆటగాళ్లతో కూడిన సంఘం దేనిలోనైనా చట్ట సమ్మతంగాని విధానాలకి కూడా దిగే ప్రమాదం లేకపోలేదు. అందులో ఈకాలంలో నిజానిజాల ప్రశ్న తేలకుండానే నేరుగా చర్య తీసుకోవాలనే ఉద్రిక్తత ప్రబలుతున్నది. ఇంకెక్కడైనా అయితే అది ఆ విభాగానికో లేక ఆ పరిశ్రమకో పరిమితం అయివుంటుంది. కానీ ఆటగాళ్ల విషయంలో జరిగినప్పుడు ఆట నిలిపివేయబడటం కొన్ని వేలమంది ప్రేక్షకులు దానివల్ల నిరాశపడటం జరుగుతుంది.

ఆటగాళ్ల సంఘాలు, అజమాయిషీ చేసే వ్యవస్థలతో మంచిగా ఉండి, ఏమైనా భేదాభిప్రాయాలు ఉన్నట్లయితే నిర్మొహమాటంగా చర్చలద్వారా వాటిని పరిష్కరించుకోవచ్చు. ఈ క్రీడాకారుల సంఘాలు క్రమశిక్షణని పెంపొందించడానికి కృషి చేయాలి.

మొత్తం మీద క్రీడాకారులకి ఒక సంఘం ఉండాలన్నది నిర్వివాదాంశం. కానీ అది అజమాయిషీ చేసే వ్యవస్థలకి సహకరిస్తూ క్రమశిక్షణకి బద్ధమై ఉండాలి.

—కె. యస్. నరసింహన్



క్షేమేంద్రుని బృహత్కథామంజరీ కథలు

విచిత్ర వేషధారి సమాగమం

అనువాదం
విదుముల రామచంద్ర



శ్రీ దర్శునికి ముఖరుని మాటలు ఊరట చేకూర్చాయి. ఆతడు, తెచ్చిన ఆహార పదార్థాలను మితంగా భుజించి, అతనితోపాటు ఆ రాత్రే ఎవరికీ కనిపించకుండా దేశాంతరం వెళ్లాడు. మానం తరిగిపోయి, ధనం వ్యయమయిపోయి, స్వజనం కూడా శత్రువులయినప్పుడు స్వదేశంలో ఉండడం కేవలం హాస్యాస్పదం, అదొక విడంబనం.

శ్రీదర్శుని తండ్రి అట్టహాసుడు కూడా, శ్రీదర్శునికి కనిపించకుండా ఇలా అన్నాడు :— 'నాయనా, నీవు త్వరగా మాలవరాజయిన శ్రీసేనునివద్దకు వెళ్లు. జూదగాళ్లకోసం అతను అన్ని కోరికలూ పూరించే మఠం కట్టించాడు. అతడూ చిన్ననాడే పెడదారిపట్టి జూదగాడయ్యాడు. తను బాధలను అనుభవించినవాడు ఇతరుల బాధలను గ్రహించలేడు. అతడు నీ బాధలను గ్రహిస్తాడు. నీ ఇంట్లో మీ అమ్మ రత్న భూషణాలు పాతిపెట్టినవి ఉన్నాయి. వానిని పాథేయంగా తీసుకో. నీకు శుభాలు కలుగుతాయి.'

తండ్రి అయిన అట్టహాసయకుడు కంటికి కనబడకుండా చేసిన ఉపదేశం శ్రీదర్శుడు విన్నాడు. మాలవదేశానికి బయలుదేరాడు.

దారిలో అతనికి పంటచేలతో కళకళలాడే ఒక గ్రామం కనిపించింది. ఆ వూరి వెలుపల ఒక చెరువు వుంది. శ్రీదర్శుడు దప్పికతో మంచినీరు తాగడానికి చెరువు గట్టుకు వెళ్లాడు. అక్కడ అతనికొక చక్కని కన్నులున్న కన్య కనిపించింది. ఆమె కామకేళీవన వల్లరి లాగ నవనవలాడుతూంది. 'ఎవరు నీవు?' అని ఆమెను కుతూహలంతో ప్రశ్నించాడు శ్రీదర్శుడు.

'నేను పద్మగర్భుడనే బ్రాహ్మణుని కుమార్తెను. పేరు పద్మిశ్రీ. నా అన్న పేరు ముఖరకుడు. అతడు చాల గుణవంతుడు. ఆతనిని ద్యూతవ్యసనం పట్టుకుంది. దానితో అతడు దిక్కులు పట్టుకొని వెళ్లాడు. అతనికోసం నేనూ, నాతండ్రీ ప్రపంచమంతా గాలిస్తూ, ఇక్కడికి చేరుకున్నాము. దొంగలు మామీద రాత్రి పడ్డారు. నా తండ్రిని చంపివేశారు.

'ఆ దొంగలరాజు వసుభూతి అనే ద్విజాధముడు. అతడు నన్ను తనకుమారునికి కట్టబెడదామనే పాపబుద్ధితో తన గుడారానికి తీసుకొని వెళ్లాడు. నా పుణ్యం బాగుంది. ఆ కుమారుడు మరొకపాత్తును కొల్లగొట్టడానికి వెళ్లాడు. ఇలాటి ప్రాణసంశయాస్పదమయిన చోట మీరిద్దరి భవిష్యత్తు ఏమవుతుందోనని, నాకు, నా అన్నతో వియోగంవల్ల కలిగిన దుఃఖంకన్నా ఎక్కువ దుఃఖం కలుగుతూంది.'

శ్రీదర్శునితో పాటు ఉన్న ముఖరకుడు ఆమె మాటలు విన్నాడు; ఆమె సంకల్పం గ్రహించాడు. ఆమె తన సోదరి అని తెలుసుకొని, తన తండ్రి మరణించాడని విని చాల దుఃఖపడ్డాడు, మూర్ఛ కూడా పోయాడు.

శ్రీ దర్శనుడు తన మిత్రునికి శీతలోపచారం చేసి అతనిమూర్ఛను పోగొట్టాడు. ముఖరకుడు తేరుకొని, తన చెల్లెలిని ఊరడించాడు. వారు ముగ్గురూ కలిసి చోరనాయకుణ్ని పాతమార్చడానికి ఒక ఎత్తు

వేశారు.

శ్రీ దర్శనుడు ఆ రాత్రి తాను అస్వస్థుడుగా వున్నట్లు నటించాడు. పద్మిష్ఠ దొంగలరేడును అక్కడికి పిలుచుకొని వచ్చింది. శ్రీ దర్శనుడు తను మరణిస్తున్నానని, తనధనం తీసుకోవలసిందని అతని కోరాడు.

దొంగలరాజు 'చచ్చిపోతున్న మనిషిని చంపడ మెందుకు? నాకోసం ఇచ్చిన ధనాన్ని అతడు మరణించిన తర్వాతనే తీసుకొందాం.' అని ఆలోచించి, తన యింటి సమీపంలో అతనికి ఆశ్రయం కల్పించాడు. విధి బలీయం.

వారిద్దరూ దొంగలరేడును హత మార్చి పద్మిష్ఠతో పాటు ధనం తీసుకొని, కారుచీకట్లో అడవులలో పడి వెళ్లారు. అక్కడ ఒక యక్షవనితయిల్లు కనిపించింది. వారు ముగ్గురూ ఆయింటికి వెళ్లి అన్నం అడుక్కొని తిన్నారు; కొన్నాళ్లకు మాలవరాజు పట్టణం చేరుకున్నారు.

మాలవరాజు పట్టణంలో వారొక ముసలమ్మ యింట్లో బసచేశారు. శ్రీ దర్శునికీ పద్మిష్ఠకు పరస్పరం అనురాగం ఏర్పడడం ముఖరకుడు చూచాడు. పద్మిష్ఠను శ్రీదర్శునికిచ్చి వివాహంచేశాడు.

అందరూ కొన్నాళ్లు సుఖంగా ఉండి, పట్టణ సమాచారం తెలుసుకొన్నారు శ్రీ సేన మహారాజు క్షయరోగంతో బాధపడుతున్నాడని, ఒక మాంత్రికుడు అతని వ్యాధి నివారణకు పూనుకున్నాడని, రెండవ సాధకుడు లేకుండా అతనికి సిద్ధి కలుగడం లేదని, అతడు ఎంత వెదికినా, మరొక సాధకుడైన వీరుడు లభించడం లేదని పట్టణంలో గుసగుసలు పోతున్నారు, అప్పుడు మహారాజు మాంత్రికునితో ఇలా అన్నాడట.

'స్వామీ, నా జూదరుల మఠంలో ఎవరైనా వీరులుంటారు. వెదకండి. సత్వసాహసధైర్యాలకు జూదర్లు ఆటపట్లు.'

రాజు ఆజ్ఞ ప్రకారం మాంత్రికుడు జూదర్ల మఠానికి తన మనిషిని పంపించాడు. అతని మాటతో ఈ మఠం సంగతి మొదట్లోనే విన్న శ్రీదర్శనుడు ఆ మఠానికి వెళ్లాడు. రాజపురుషుడు మఠానికి వచ్చి వెదకగానే, తను రెండవ మంత్ర సాధకుడుగా వుండడానికి సిద్ధంగా వున్నానని శ్రీ దర్శనుడు చెప్పాడు.

మాంత్రికునికి సులభంగా సహాయకుడు దొరికాడు. మంత్రధరునితోపాటు భీరువుల గుండెలను అవియజేసే శ్మశానానికి వెళ్లాడు. అతని అజ్ఞతో ఒక శవాన్ని లాగాడు. చిరకాలంగా సాధన చేస్తున్న మరొకడు ఆ శవాన్నే బలవంతంగా పొర్లించి లాగుకు పోవడానికి ప్రయత్నించాడు. వారిద్దరూ చెరొక పక్కన బలంగా లాగుతుండగా, ఆ శవం వికృతంగా అరిచింది. ఆ ఘోరమయిన అరుపులకు పూర్వ సాధకుడు గుండె పగిలి చచ్చాడు. శ్రీ దర్శనుడు ఆ మృత సాధకుణ్ని చంపి, శవాన్ని మంత్రధరుని వద్దకు మోసుకు పోయాడు.

మంత్రధరుడు చుట్టూ చితులుపేర్చి, భయంకరంగా ఉన్నాడు. శ్రీదర్శనుడు తాను మోసుకొని వచ్చిన శవాన్ని యాగస్థలంలో పెట్టాడు. 'మంత్రధరుడు దాని నోటిలో నరుల అస్థిరక్తాలు హోమం చేశాడు. వెంటనే ఆ శవం ముఖం అగ్నిజ్వాలాకులమయింది. ఆ శవం కృత్రిమంగా హాహారవాలు చేసింది. ఆ భయంకరారవాలకు మాంత్రికుడు భయంతో మరణించాడు.

ఆ కళేబరంలో మహావేతాళుడు పుట్టాడని శ్రీదర్శనుడు గ్రహించాడు, ఆ వేతాళుడే మాంత్రికుణ్ని హతమార్చాడని తెలుసుకొన్నాడు; తన ఎదుటే అతడు మరణించడమూ చూచాడు. కోపంతో ఒళ్లు మండిపోయింది. ఒరనుంచి కత్తి లాగి ఆ వేతాళుని చంపబోయాడు.

వేతాళుడు శ్రీదర్శునికి ప్రత్యక్షమై, సమాధానపరిచి అతనికి రెల్ల ఆవాలు ఇచ్చాడు. 'వీరుడా, వీటితో మహారాజు వ్యాధిని పోగొట్టు' అని వరమిచ్చాడు.

శ్రీదర్శనుడు తెల్లవారగానే శ్రీ సేన మహారాజు కొలువు చేరుకొన్నాడు. వేతాళు డిచ్చిన సిద్ధ ఆవాలు రాజుకు సమర్పించాడు. అతడు వాటిని స్వీకరించిన వెంటనే రోగవిముక్తుడయ్యాడు.

శ్రీదర్శనుడు తర్వాత రాజును సపరివారంగా శ్మశానానికి పిలుచుకొని వెళ్లాడు. శవంమీద చచ్చిపడివున్న మంత్రధరుణ్ని చూపించాడు. రాజు శ్రీదర్శుని సాహసానికి సంతోషించి, చిన్న బహుమానాలు ఇవ్వడానికి సిగ్గుపడి, అతనికి యువరాజ పట్టం కట్టాడు. శ్రీదర్శనుడు రాజ్యప్రాప్తితో మనోరథాలు తీరగా, పద్మిష్ఠావదనకమల భృంగమై సుఖంగా వున్నాడు.

ఒకమారు కుబేరునివంటి ఐశ్వర్యవంతుడయిన ఒకవణిజ శ్రేష్ఠుడు ఆమాలవ దేశానికి వచ్చాడు. అతనిపేరు ఉపేంద్రశక్తి. అతడు తన వర్తకుల గుంపుతో పాటు వచ్చాడు. శ్రీదర్శుని దర్శించుకొని ఒకకానుక సమర్పించాడు. అది సముద్రతరంగాలకు కొట్టుకొని వచ్చిన బంగారు హేరంబ విగ్రహం.

శ్రీదర్శనుడు ఆ విగ్రహాన్ని మంత్రజ్ఞులయిన బ్రాహ్మణులతో విధివత్తుగా రత్నఖచితమైన ఒక మందిరంలో ప్రతిష్ఠించి రథయాత్రవంటి ఉత్సవాలు చేయించాడు.

సకల గణాలతోను అక్కడ వేంచేసిన గణాధిపుడు ఆ ఉత్సవాలకు సంతుష్టుడై శ్రీదర్శుని సౌభాగ్యంకోసం తన గణాలకు రహస్యంగా ఇలా ఆదేశమిచ్చాడు.


'హంస ద్వీపరాజుకు అనంగమంజరి అనే కుమార్తె ఉంది. నా వరంతో ఆమె ఒక చక్రవర్తి భార్య కానున్నది. ఆమెకు భర్త ఈ శ్రీదర్శనుడే అగుగాక! మీరంతా ఈ కార్యసిద్ధికి పూనుకోండి.'

గణనాయకుని ఆదేశంతో గణాలు శ్రీదర్శనుడు రత్నాల మంచంమీద పరుండి వుండగా, అతనిని మంచంతోపాటు హంస ద్వీపానికి మోసుకొనిపోయి, క్షణంలో అనంగమంజరి ప్రాసాదంమీద దించాయి.

వాడని ముఖ నేత్ర కమలాలుగల ఆ అనంగమంజరి చంద్రుని క్షయరోగనివారణార్థం విధాత సృష్టించిన అమృతవాపిలాగ వున్నది. విలాస హసితోజ్వల అయిన రతీదేవి ముత్యాలహారంలాగను, కడకంటి చూపుల వయ్యారంతో రత్నమాలికలు సృష్టిస్తున్నట్లు, వెడల్పాటి కన్నులతో కందర్పుని కేళీహరిణంలాగాను, విలాసంగా నెమ్మదిగా నడిచే శృంగార కరిణిలాగ, మన్మథుని కాంతి నదిలాగా,



పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌తో
మీ తరుణ సౌందర్యాన్ని పువ్వురేక మార్దవంగా వుంచుకోండి



పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌లోగల ప్రత్యేక హ్యూమెక్టెంట్‌తో మీ చర్మములోని స్వాభావిక తేమను వుంచుకోండి. పాండ్స్ వానిషింగ్‌క్రీమ్ మీ చర్మాన్ని సుకుమారంగా మార్దవంగా నిత్య యౌవనంగా వుంచి కాపాడుతుంది. దుమ్ము, వాతావరణాలనుండికూడా చర్మాన్ని రక్షిస్తుంది. అతి తేలికగా మంచులా వుండే వానిషింగ్ క్రీమ్ ఒక్కటే సమానంగా రాసుకోవచ్చు. లేకపోతే పౌడరుకు పునాదిగా రాసుకొని పౌడర్ అద్దుకుంటే గంటలకొద్దీ మీ సింగారము చెక్కుచెదరదు.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ. లో స్థాపితము)

పాండ్స్ వానిషింగ్‌క్రీమ్ పౌడర్‌కు విశిష్టమైన పునాది

F-4931

నిర్మలమయిన కాంతి వెన్నెలలాగ వుంది. అబల అయినా, అనేక దేవసుందరులను జయించింది. అంగ సౌష్ఠవంతో ప్రపంచాన్నే తనవైపునకు లాగుతున్నట్టు వుంది. కదలాడే ముంగురులతో మరింత అందంగా కనిపించే ఆ కాంతామణిని చూచి శ్రీదర్శనుడు అనంగతప్తుడయ్యాడు.

ఆ రమణి అతని దగ్గరికి వచ్చి తన ఉంగరం అతని వ్రేలికి తొడిగింది. ఆ ఉంగరం పై తన పేరుండడం చూచి శ్రీదర్శనుడు ఆశ్చర్యపడ్డాడు. ఆమెతో సుఖంగా ఆ రాత్రి గడిపాడు.

అతడు నిద్రపోతుండగా, గణాలు అతనిని త్వరగా పరుగిడే సంకల్పాలవలె స్వనగరం చేర్చాయి. తెల్లవారగానే అతనికి మెలకువ వచ్చింది. అంతా ఆశ్చర్యంగా వుంది. మన్మథుని తాపంతో అతని ధైర్యం తునాతునకలయింది. ఆ సుందరినే స్మరిస్తూ, చక్రమెక్కి పరిభ్రమిస్తున్నట్టుగా భ్రాంతునివలె వుండిపోయాడు.

హంసద్వీపంలో అనంగమంజరి కూడా మన్మథకంపంతో తరంగిత అయింది. ఈ సంగతి ఆమె తండ్రికి తెలిసింది. అతడు ఈ విధంగా ఆలోచించాడు.

'అమ్మాయి చేతి ఉంగరంమీద శ్రీదర్శనుడనే వాని పేరు కనిపిస్తున్నది. అతడు ఎక్కడిరాజో? ఎలా తెలుసుకోడం?'

అతడు ఇలా ఆలోచించి, జ్ఞానదృక్కయిన బ్రహ్మసోముడనే ఖేచర సిద్ధ బ్రాహ్మణుణ్ని పిలిపించి, పుత్రి అభీష్టం అతనికి రహస్యంగా విన్నవించాడు. 'మహానుభావా! నీవు మా అన్ని కార్యాలలోను సిద్ధిని ప్రసాదిస్తున్నావు. ఈ విషయంలో అనుగ్రహించి, నా పుత్రి మనోరథం సిద్ధించేట్టు చేయి.' అని ప్రార్థించాడు.

...బృహత్కథామంజరి

ఆ ఖేచరుడయిన బ్రాహ్మణుడు రాజు ప్రార్థన మన్నించి శ్రీదర్శనుని పట్టణం చేరి, గణపతి మందిరానికి మొదట వెళ్లాడు. అక్కడ సంపదలనే కమలాలకు రవివంటి విఘ్నరాజును పూజించి, నిరాటంకంగా, మంత్ర తంత్ర స్వతంత్ర వాక్కులతో ఈ విధంగా స్తుతించాడు:

'భయంకరమైన విఘ్న పర్వతాలను వజ్రాయుధంలాగా అణచివేసే గజాననునికి నమస్కరిస్తున్నాను. ఏనుగు తొండాలవంటి పాములతో కటిసూత్రం కట్టుకొన్నవాడిని, మదజలంలో తడిసే దంతకాంతులు వ్యాపిస్తుండగా, గంగా యమునా నదీ జలాల మధ్య నిరంతరం క్రీడలు సలిపేవాడిలాగవున్న గణేశ్వరుణ్ని నమస్కరిస్తున్నాను. కుంభస్థలానికి అలదుకున్న సిందూరాన్ని ఘూత్కారాలతో రేపుతూ, దైత్యక్షయానికి అకాలసంధ్యను సృష్టిస్తున్నట్టున్న శంకరకుమారుణ్ని నమస్కరిస్తున్నాను. చేటచెవులతో తుమ్మెదలను పదే పదే ఎగురగొట్టడంతో దంతాలనే చంద్రకాంతులతో చీకటిని ముక్కలు ముక్కలుగా చేసివేస్తున్నట్టున్న హేరంబుని నమస్కరిస్తున్నాను. ఆటలో తన గర్జనలతో షణ్ముఖుని వాహనమయిన నెమలికి మేఘగర్జనమనే భ్రాంతి కలిగించి, దానిని నాట్యమాడేట్టు చేసే గణాధిపుని నమస్కరిస్తున్నాను.'

ఆ బ్రాహ్మణుడు ఇలా గణపతిని స్తుతించి, అక్కడికి వచ్చిన ఒక ఉన్మత్తుడయిన ఒకనర్తకునికి తన మాహాత్మ్యంతో ఉన్మాదం పోగొట్టాడు.

అతడు తర్వాత రాజు కొలువుకువెళ్లి శ్రీదర్శనుని దర్శనం చేసుకొని, హంసద్వీప మహారాజు వృత్తాంతం విన్నవించి, అతనిని హంసద్వీపానికి పిలుచుకు పోయాడు.

అక్కడ హంస ద్వీప రాజు అనంగమంజరిని అతనికిచ్చి వైభవంతో వివాహం చేశాడు. శ్రీదర్శనుడు శ్వశుర గృహంలో సుఖంగా మన్మథోత్సవంలో కొంతకాలం గడిపారు. తర్వాత వ్రతిలయిన ఆ బ్రాహ్మణుడు వారిద్దరిని శ్రీదర్శనుని నగరు చేర్చాడు గగనమార్గంలో. అతడు క్రమంగా అఖిల పృథివిని జయించి చక్రవర్తి అయ్యాడు.


హంస ద్వీపరాజు తనయకు, పద్మిష్ఠకు కొంత కాలానికి ఆ బ్రాహ్మణవ్రతి పూర్వ జన్మ జ్ఞానం కలిగించాడు. వారప్పుడు తామిద్దరూ యక్షకన్యలని తెలుసుకొన్నారు. యక్షరూపం పొందారు, వారిద్దరికి అనంగదర్శనుడని, పద్మదర్శనుడని కుమారులు కలిగారు. శ్రీదర్శనుడు వారిద్దరికి రాజ్యం అప్పగించి భార్యలతో సహా అడవికి వెళ్ళిపోయాడు.

ఆ అడవిలో ఆ ఇద్దరు యక్షవనితలు అతనికి జాతిస్మరణ కలిగించారు. దానితో అతడు యక్షనాయకుడయ్యాడు.

'ఆ యక్షనాయకుణ్ని నేనే. నా పేరు దీప్తశిఖుడు. అట్టహాసుని అనుజుడిని. ఈ యిద్దరు ప్రియురాండ్రూ నిరంతరం నన్ను అనుగమిస్తూంటారు. నాయనా, ఈ అపారమైన సంసారంలో శరీరధారులకు సుఖదుఃఖాలు సంభవిస్తుంటాయి. అందువల్ల దుఃఖపడవద్దు—అని అతడు వాత్సల్యంతో నాకు చెప్పాడు. దానితో నాకు దుఃఖం నెమ్మదిగా తగ్గింది. కొంతకాలం గడిచింది. మీ సహాగమమూ లభించింది.' అని విచిత్ర కథను తన సంగతి చెప్పాడు.

మృగాంకదత్తుడు, అతని మిత్రులు అతని కథ విని ఆశ్చర్యపడ్డారు; మిత్రుడు వచ్చి చేరినందుకు సంతోషమూ పొందాడు.

(ఇంకా ఉంది)





మృత్యువుని సంతోషంగా ఆహ్వానించిన యువతీ యువకులు

వేగంగా వస్తున్న రైలుకు ఒక యువతీ, ఒక యువకుడు ఎదురు వెళ్ళి పట్టాలమీద చెట్టాపట్టా వేసుకుని గమ్మని పడుకున్నారట. దాంతో యిద్దరూ ముక్కముక్కలై పోయారట. కారణం తెలీని యీ దారుణం తంజావూరుకు చెందిన మరుతం పట్టినం అనే వూళ్ళో జరిగింది.

చావువిందు

రాజస్థాన్‌లో నాగూర్ జిల్లాకి చెందిన పొలార అనే గ్రామంలో ఒక వయస్సు మళ్ళినాయన చనిపోయినందువల్ల జూన్ 12 వ తేదీన ఒక విందు ఏర్పాటు చేసుకున్నారట. సామాన్యంగా పల్లెటూళ్ళలో అలాటి వాటికి కాస్త కలవారు వెయ్యో రెండువేల మందినో పిలిచి విందు చేయడం ఆచారమట. కానీ ప్రభుత్వ నిషేధం మీద యీ విందులో కొన్ని వందలమందే పాల్గొన్నారట. ఈ విందారగించిన వారిలో 43 మంది చనిపోడమేగాక మూడు వందల మంది ప్రమాద పరిస్థితిలో వున్నారట. రెండు రోజులకు ముందే చేసిపెట్టిన యీవిందులో ఏదో విష పదార్థం కలిసి వుండవచ్చుని అంచనా. 'చావు విందు' అన్నందు కిది తన పేరును సార్థకం చేసుకున్నట్టుంది.

*   *   *

కరూర్ తాలూకా పూవండాపాళయం అనే వూళ్ళో వళ్ళి అనే ఆమె పడక మంచం మీద చనిపోయి వుందట. అదేమిటంటే 'నా భార్య తప్ప తాగివచ్చి పడుకుని చచ్చిపోయింది' అన్నాడటామె



భర్త. తత్ నువ్వే హత్య చేసుంటావు అని అతన్ని అరెస్టు చేశారట.

టిక్కెట్టులేని రైల్వే అధికారి

వెస్టరన్ (పశ్చిమ) రైల్వే విజిలెన్స్ ఆఫీసరగారు ఒకాయన ప్రతాప్ నగర్— దాభోయ్ స్టేషనుల మధ్య టిక్కెట్టు లేకుండా హాయిగా పైతరగతిలో ప్రయాణం చేస్తున్నాడట. "టిక్కెట్ ప్లీజ్" అని అడిగిన ఆయన సమాధానం విని ఆశ్చర్యపోయాడట. ఈ ఆఫీసరుగారివద్ద వసూలు చేయాల్సిన డబ్బు వసూలు చేశారట. పైగా బాధ్యతాయుతమైన వుద్యోగం చేస్తూ యీ లాంటి పని చేసినందుకుగాను ఆయన మీద తగు చర్య తీసుకుంటున్నారట— దటీజ్ ఫైన్.

*   *   *

వారణాసి సమీపంలో జభానియా, దులాపూర్ రైల్వే స్టేషనుల మధ్య సంభవించిన రైలు ప్రమాదం కేవలం కుట్ర ఫలితమేనని తేలింది. బ్రిడ్జిమీది రైలుకట్ట ఫిష్‌ప్లేటులు, శీలలు వూడదీసి వున్నాయట. ఫది బోగీల రైలులో ఆరు పెట్టెలు తలక్రిందు లయ్యాయి. విపరీతమైన ధన, జన నష్టం సంభవించింది. "రైలుకట్ట పక్కగా ఒక వ్యక్తిని చూశాను. అనుమానంతో రైలు ఆపుదామని ప్రయత్నించాను. కానీ, వేగం ఎక్కువగా వున్నందువల్ల కుదరలేదు. ఈ లోగానే యీ ప్రమాద పరిస్థితి సంభవించింది" అని ఆ రైలు డ్రయివరు తన మరణ వాఙ్మూలంలో చెప్పాడట. ఇలాటి దారుణాలు చేసేవారి నెలా సత్కరించాలో వాళ్ళు దొరికాక ప్రభుత్వం నిర్ణయించాలి.

*   *   *

అగ్నికి ఆహుతి అయిన తల్లి, పిల్లలు

మోనియా (జునఘడ్) అనె గ్రామంలో మణిబెన్ అనె ఆమె ఆరేళ్ళకూతుర్ని వళ్లో కూర్చోపెట్టుకుని టీ కాస్తోందట. వున్నట్టుండి వచ్చిన గాలికి మంటలేచి, ఆమె చీర అంటుకుందట. పక్కనే ఆడుకుంటున్న రెండేళ్ల పిల్లాడు ఆ దృశ్యం చూసి భయంతో గమ్మున వెళ్ళి తల్లిని కౌగలించుకున్నాడట. దాంతో ఆమె లేవడానికి కూడా ఏల్లేక పోయిందట. మొత్తం ముగ్గురూ మంటల్లో కాలిపోయారట. కేకవిని లోపలికి వచ్చిన ఆమె భర్త మంటలార్పే లోగా ఆ అవసరమే లేక పోయిందట.

15 ఏళ్ళ అమ్మాయి అపహరణ

బీహార్ షరీఫ్‌లోని ప్రేమన్‌బిగ అనే వూళ్ళో ఒక యింట్లోకి సుమారు 12 మంది దుండగులు ప్రవేశించి ఆ యింట్లో 15 ఏళ్ళ అమ్మాయిని ఎత్తుకు పోయారట. అడ్డొచ్చిన ఆమె తల్లిని, మరో యిద్దరిని తమ వద్దనున్న ఆయుధాలతో హింసించి మరీ పోయారట. పవిత్ర భారతదేశంలో రానురానూ శాంతి ఎలానూ కరువై పోతోంది. దాంతోపాటు భద్రతా పోతూనే వుంది. ఇక మిగిలిందేమిటి? మన్నా!!

అరువివ్వనందుకు హత్య

పానీయం (!) అరువివ్వలేదని కోపంతో అన్నదమ్ములిద్దరు ఆషాపు యజమానిని బయటికి



లాగి, కత్తితో పొడిచి చంపేశారట. ఇది ఢిల్లీలో షహాదారా అనే చోట జరిగింది.

భర్తను లొంగదీసుకోవడము ఎలా?

పరిమళా సోమేశ్వర్

మీకూ, మీ భర్తకీ మధ్య భేదాభిప్రాయాలు, కోపతాపాలు రావటానికి కొన్ని కారణాలతో మీరు ఆయనచేత వంట, మిగతా యింటిపనులు చేయించటం కూడా వివి మీరు అనుభవం మీద గ్రహించే ఉంటారు.

ఐతే అలా భర్తచేత పనులు చేయించటం చాలామంది స్త్రీలకు తప్పనిసరి అవుతుంది. ముఖ్యంగా యింట్లో పెద్దవాళ్ళెవరూ లేకుండా, భార్యాభర్తలిద్దరే ఉన్నప్పుడు, అందునా వాళ్ళకి ఒకరిద్దరు చిన్నపిల్లలున్నపుడు యిలాంటి అవసరాలు అందరికీ వస్తాయ్.

కాని మంచితనం కొద్దీ యింటిపనులలో భార్యకు సాయపడినా ప్రతి భారతీయుడూ ఆ విషయాన్ని యితరులకు చెప్పుకుంటానికీ, లేదా కనీసం గట్టిగా తనలోతాను అనుకుంటానికీకూడా యిష్టపడడు. అదొక పెద్ద అవమానంగా భావిస్తాడు.

ఇలాంటి విచిత్ర మనస్తత్వం భారతీయులకెలా అలవడిందా అని రీసెర్చి వర్కు చెయ్యటం ప్రారంభించటం శుద్ధ దండుగ. పాశ్చాత్య దేశాల్లోని పురుషులకు అలాంటి పట్టింపులేవీ ఉన్నట్లు కనపడదు. వేషభాషలలో పాశ్చాత్యుల ననుసరించే మనం వారినుండి కొన్ని మంచి అలవాట్లను నేర్చుకోవటానికి సంకోచిస్తాం.

ఆదికాలంలోకూడా శారీరకంగా దృఢంగా ఉండే పురుషుడు వేటాడి ఆహారాన్ని సంపాదించుకువస్తే స్త్రీకి ప్రకృతి సహజమైన లక్షణాలవల్ల విశ్రాంతి అవసరమవటంవల్ల యింటిపట్టునే ఉండి వంటచెయ్యటం, యిల్లు చక్కబెట్టుకోటం, శిశుపోషణ మొదలైన తేలిక పనులు చేస్తుండేది.

ఇలా వీలునిబట్టి, అవసరాన్నిబట్టి యేర్పడిన ఆచారాలు, అలవాట్లు యీనాటికీ సంకుచితమైన అర్థంతోనే ఆచరించబడుతున్నాయ్. ఆడది మొగవాడితో సమానంగా చదువుకుని ఉద్యోగం చేస్తున్న యీ రోజుల్లోకూడా ఆడదే వంటచెయ్యాలనీ, మగవాడు వంటచేస్తే అతని పరువు మర్యాదలకు భంగమనీ భావించటం జరుగుతోంది.

ఒకవేళ భార్యకి యింటిపనులలో సాయం చేసినా ఆ మగవాడిని 'ఆడంగి' అనీ, భర్తచేత పనులు చేయించుకునే స్త్రీకి 'సూర్యకాంతం' అనీ యిరుగమ్మ, పొరుగమ్మ పేర్లు పెడతారు. ఐతే ఆ అమ్మలలా అనటం తమకా అదృష్టం లేదన్న అసూయతోనేనని పాపం యీ దంపతులుకూడా అర్థం చేసుకోలేక, నిజంగానే తాము నేరం చేసినట్లు ఫీలవుతారు.

ఇంకో విషయమేమంటే భార్య కనుక "ఈ రోజుకి మీరు వంట చెయ్యండి." అంటే ఏ మగాడూ చెయ్యడు.

భర్తచేత వంట చేయించటం యెలా?



కారణం—అలా అనటంద్వారా భార్య తనని ఆజ్ఞాపిస్తోందన్న భావంవల్ల అతని దెబ్బతినటం ఒకటి.

అలా అడగ్గానే వంటచేసేస్తే భార్య ముందు ఎక్కడ చులకనై పోతామోనన్న భయం మరోటి.

కాబట్టి భర్తచేత వంట చేయించదల్చుకున్న స్త్రీ చాలా మెలకువగా, ప్రవర్తించాలి.

బాబిగాడికి నీళ్ళు పోస్తూ పోస్తూ కంగారుగా 'ఏమండోయ్ యిలా రండొకసారి. ఆ స్టౌమీద అన్నం పడేసి వచ్చేను. ఉడుకు పట్టిందో, లేదో ఒకసారి చూసి రండి' అని, కొంచెం నమ్మకం పోతున్నట్లు అరవాలి.

దాంతో ఆయన లుంగీ పైకి మడత పెట్టుకుంటూ పరుగెత్తుకొచ్చి అన్నం కలియపెట్టేస్తాడు.


అప్పుడు మీరు తీరికగా ఒక్కొక్క చెంబు నీళ్ళు బాబిగాడి వంటిమీద పోసి, సాధ్యమైనంత మెల్లగా, వాడి వంటిచర్మం గీసుకుపోయి వాడు ఏడ్చేంతసేపు టర్కీ టవల్‌తో వళ్ళు తుడిచి, బట్టలు తొడిగి, పౌడరద్దేసెయ్యండి.

ఈ లోపల అన్నం వార్చి చెయ్యటం, మళ్ళీ కాసేపు మిగిలిన నీళ్ళను యిగిర్చి వేయటం అన్నం రెడీగా డైనింగ్ టేబుల్ మీద పెట్టటం మొదలైన పనులన్నీ ఆయనే ఏర్పాటుచేస్తాడు. ఇంకా కాస్త కూస్త వేడి ముందంటే స్టౌ ఊరికే నష్టంగా వెలిగిపోతోందని దానిమీదనే మూకుడు పెట్టేసి అప్పడాలు కూడా వేయించేస్తారు శ్రీవారు.

అలాగే కూరలు తరిగించాలనుకోండి. ఆయనచేత కత్తిపీట, కూరలుతెచ్చి ముందు పడేసి 'కూరలు తరగండి' అంటే యే భారత భర్త కూడా చస్తే తరగడు. పైగా ఆ మగాడు యే దుర్వాసుని తమ్ముడో ఐతే 'కూరలు తరగనా నీ మొహంకాయ తరగనా' అని విసుక్కుని అనేస్తాడు కూడా.

కాబట్టి మీరు యిలాంటి విషయాల్లో ముక్కుకు సూటిగాపోయేకన్న పెరటి మార్గాన్ని అవలంబించటమే శ్రేయస్కరం.

'చూడండీ! బాబిగాడుపుట్టిన దగ్గరనుండీ నా నడుము ఒకటే లాగుతోంది. క్రిందకూర్చుని కత్తిపీటతో తరగాలంటే



మోకాళ్ళు, గుంజుతున్నాయ్. కొంచెం ఆ కత్తితో దొండకాయలు చక్రాల్లా తరిగివ్వడి. మీరైతే చకచక తరిగేస్తారు. నాకా కత్తి పట్టుకోవటమే చేతకాదు శాస్త్ర! నేను దాంతో తరగటం మొదలెత్తే నంటే యీరోజు మీరింక అన్నంతిని ఆఫీసుకు పోలేరు' అంటూ సహందీనంగా, సహంహాస్యంగా బతిమాలే ధోరణిలో అడగాలి.

అప్పుడింక తప్పనిసరిగా విసుక్కుంటూనో, కసుక్కుంటూనో ఆయనే రెండు నిమిషాలో దొండకాయలు పల్చటి చక్రాల్లా తరిగిచ్చేస్తాడు

బాబిగాడికి స్నానంచేయించే బాధ్యత ఆయన కప్పజెప్పాలనుకోండి అప్పుడేం చెయ్యాలంటే సరిగ్గా మీ ఆయన స్నానం చేసే సమయానికల్లా మీరు వంట యింట్లో మెడలోతువరకు పనిలో మునిగి ఉన్నట్లు కనపడాలి ఆయన బాత్‌రూములోకి వెళ్తున్న అలికిడి వినపడగానే 'ఇదో చూడండీ! మీరు స్నానం చేస్తున్నారా యేమిటి? ఆచేత్తో బాబిగాడిని కూడా తీసుకెళ్ళి వాడి వంటిమీద రెండుచెంబుల నీళ్ళు పోర్లించండి. నేను వంటింట్లో నుండి బయటపడేసరికి ఆవేణ్ణీళ్ళు కాస్తా చల్లబడి ఊరుకుంటయ్' అంటూ విసుగ్గా అనాలి.

అప్పుడాయన 'పాపం నిజంగానే అది పుట్టెడుపనిలో మునిగిఉన్నట్లుంది.' అనుకుని బాబిగాడి వంటిమిద కూడా తనతో పాటుగా రెండు చెంబులనీళ్ళు పోసేస్తే తనకి పోయేదేముందని 'సరే' నంటాడు.

భర్తని...?

ఆ తరువాత స్నానం చేయించటం పూర్తవగానే బట్టలు తొడగటం పౌడరద్దటం లాటి పన్లు కూడా ఆయనే చేసేస్తాడని వేరే చెప్పక్కర్లేదుగా?

ఇక్కడ మనం గమనించవలసిన విషయమేమంటే భర్తకు యింటికి సంబంధించిన యేపని చెప్పినా కూడా అలా చెప్పటంలో మనం ఆజ్ఞాపించినట్లు కనపడకూడదు. బతిమాలే ధోరణిలోనే, లేదా యదాలాపంగా చెప్పినట్లో చెప్పి పనులు జరిపించేసుకోవాలి.

ఆయన కూడా తను చేస్తున్న పనులు ఉద్దేశ్యపూర్వకంగా గాని, మీరు అడగటం వల్లగాని చేస్తున్నట్లు ఫీలవకూడదు అతి సహజంగా ఆ పనులన్నిటినీ తాను చేస్తున్నానన్న భ్రమ ఆయనకి కలగాలి

ఇంకో ముఖ్యమైన విషయమేమంటే అసలు ఈ యింటి పనులు చెయ్యటంలో మొగుడికి పెళ్ళయిన మొదటి నెలల్లోనే ట్రైనింగిచ్చెయ్యాలి. మొక్కగా ఉప్పుడే వంచటం తేలిక, మానైనాక ఆ బ్రహ్మదేవుడు కూడా వంచలేడు — మరీ గట్టిగా ప్రయత్నిస్తే విరిగి ఊరుకుంటుంది.

కాబట్టి కొత్తగా పెళ్ళయిన ఆడది దీపముండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. అంటే తనమీద భర్త అత్యంత ప్రేమానురాగాలు చూపించే మొదటి రోజుల్లోనే ఆయనని తన అవసరాల కనుగుణంగా ప్రవర్తించేలా మలచుకోవాలి.

పెళ్ళయిన కొత్తలో—రెండు మూడు నెలల వరకు యింట్లో ఉన్నంత కాలం పెళ్ళాం కొంగు పట్టుకునే తిరుగుతుంటాడు ప్రతి మగవాడగాను. అవిడ ఎక్కడికి వెళ్తే అక్కడకు వెళ్తాడు. ఆవిడ చెప్పే ప్రతిమాటనీ శ్రద్ధగా వింటాడు. అవిడ ప్రతి కదలికా చాలా అద్భుతంగా ఉందంటాడు. ఆవిడ విన్నా, వినకపోయినా ఎన్నో కబుర్లు చెప్తూ ఆవిడ వెంట వెంటనే తిరుగుతుంటాడు.

మొగుణ్ణి ఆకట్టుకునేందుకు మగువకు యిదే మంచి తరుణం.



ఆ సమయంలో భర్తని ఏ రకంగా కావాలంటే ఆరకంగా తయారు చేయవచ్చు. ఆ తరువాత భార్యమీద పైపై మోజులు తగ్గి మామూలు మనిషైనప్పటికీ మొదటి రోజుల్లో భార్యయిచ్చిన ట్రైనింగు తాలూకు ఛాయలు మాత్రం ఆయనలో అలాగే ఉండిపోతయ్.

కాబట్టి యిచ్చే ట్రైనింగేదో కాస్త ఎక్కువ మోతాదులోనే యిచ్చెయ్యాలి. అదెలాగంటే—

పెళ్ళయిన కొత్తలో మీ ఆయన ఎప్పుడూ మీ వెంటనే తిరుగుతుంటాడు కదా. మీరు వంటచేసే సమయంలో మీ పక్కనే నిల్చుని ఏవేవో కబుర్లు చెప్తుంటే మీరు 'ఊఁ' కొడ్తూనే, మధ్య మధ్య ఆయనవేసే జోక్సుకి పగలబడి నవ్వుతూ (నిజంగా అందులో నవ్వటానికేం లేకపోయినా సరే) 'ఊఁ. తరువాత యేమైందన్నారూ ? వాడాపళంగా ముఖం వేళ్ళాడేసుకు పోయాడంటారా ?—అన్నట్టు ఆ గుండ్రటి గిన్నె యిలాతెండి... థాంక్స్... ఔను, బాగానే బుద్ధిచెప్పారేం ఆ వెధవకి హి హి హి...అరెరె. అప్పుడే పోపు ఎర్రగా వేగిపోయిందే — కాస్త యీ యింగువను అప్పడాల కర్రతో నలుపుకు రండి పోపులో వెయ్యాలి...ఐందా ? ఆ పోడిటివ్వండి. ...అన్నట్టు మొన్న మీరు రామారావుగారింటికి వెళ్ళినప్పుడు ఆయన భార్య యేమన్నదన్నారూ ! ... అయ్యో నామతి మండ. చారులోకి టమాటోలు తరగ

భర్తని...?

టమే మర్చిపోయేను. ఆ రూములో ప్లాస్టిక్ బుట్టలో ఉన్నాయ్ త్వరగా పరుగెత్తుకువెళ్ళి తేండి ... తెచ్చేరా ? ఆ చేత్తోనే ఒక్కోటి రెండు ముక్కలుగా తరగి చింతపండు నీళ్ళలో పడెయ్యండి ... మీ ఆఫీసుకు టైమవుతున్నట్టుందా ? ఇప్పుడే స్నానంచేసి వస్తాను. మీరీ లోపల అన్నం వార్చేయండేం ?...' అంటూ ఆయనను నొప్పించకుండా ఆజ్ఞాపించకుండా అన్ని పనులూ ఆయన నేర్చుకునేట్టు చెయ్యాలి.

ప్రేమ మైకంలో ఉన్న ఆ కుర్రవాడికి ఆ సమయంలో తాను, భార్య వేర్వేరు వ్యక్తులమనీ, తమలో ఎవరధికులు, ఎవరల్పులు ఎవరి బాధ్యతలు హక్కులు ఏమిటి వగైరా విషయాలు అర్థహీనంగా కనపడతాయి. ఆ టైములో మీరేం చెయ్యమన్నా ముందూ వెనకా ఆలోచించకుండా చేసేస్తాడు.


సంసారాన్ని స్వర్గతుల్యంగా చేసుకోదల్చుకుంటే మీరు మీవారిని మీ వారుగా చేసుకుంటానికి యిదే మంచి సమయం! ఇప్పుడు చెయ్యటానికి అలవాటు పడితే ఆ తరువాత కూడా ఆ పనులు చెయ్యటానికి ఆయన సంకోచపడడు. అతిసహజంగా, అనాయాసంగా మీకు పనులలో సాయం చేస్తుంటారు.



మరో రకంగా కూడా మీరు భర్తచేత వంట చేయించటానికి అవకాశం ఉంది. అదేమంటే మీరు వంటకన్న అతి ప్రాముఖ్యత గల మరే పనిలోనైనా నిమగ్నులై ఉన్నట్లు కనపడి, అంత పెద్ద పనిలో నుండి తెమలటం ఎంత కష్టమో, వంటకన్న ముందుగా ఆ పని చెయ్యటం ఎంత అవసరమో మీ ఆయనగారికి అర్థమయ్యేటట్లు వివరించేరంటే...యింక తప్పనిసరిగా ఆయన గరిట చేత్తో పట్టుకోవలసిందే!

నా మటుకు నేను వంట చెయ్యటానికి బద్ధకం వేసినప్పుడు, లేదా ఆయన బొత్తిగా యీ మధ్య కొన్ని రోజులుగా వంటింటి మొహమే చూట్టం మానేసేరన్న అనుమానం కలిగినప్పుడు యిన్ని తెల్లకాగితాలు ముందేసుకుని, కలం చేత్తో పట్టుకుని 'రేపు ఉదయం పది గంటల లోగా ఎలాగైనా ఓ కథ వ్రాసి పత్రికకు పంపాలండీ! ఇప్పుడు మొదలు పెడ్తేకాని అప్పటికి పూర్తి చెయ్యటం కుదరదు. టైమేమో అప్పుడే ఏడు గంటలయింది. రాత్రి పది దాటితే నేను నిద్రకాగలేను. మీకు తెలుసుగా నా సంగతి?' అంటాను. దాంతో ఆయన 'పోనీ! చాలా రోజులుగా నువ్వు వ్రాయటమే లేదు. ఇప్పటికైనా 'మూడ్' వచ్చింది. వ్రాసుకో. అన్నం యీ ఒక్క పూటకి నేను వండేస్తాను. ఆ బెండకాయలు కూడా తరిగి పోపులో వేసేస్తా. నువ్వొచ్చి ఉప్పూ కారం వేద్దువుగాని' అంటూ వంటింటి వైపుకు వెళ్తారు. ఈ రకంగా ఆయన చేత నేను నేను ఎన్ని సాయంత్రాలు వంట చేయించేనో లెక్కేలేదు!

పైవారం: భర్త నుండి వరాలు పొందటం ఎలా ?




మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోబాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి వహోత్సాహములను కలిగింపును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్

'రోష్'





నువ్వూ ఆడదానివే

అడపా రామకృష్ణ

'ఏమండీ. మీపేరేమిటండీ ?'

దాని వెనకాల ఓ చిన్న చిలిపి చిరునవ్వు.

'షటాప్'

'ఎందుకండీ అంత కోపం ?'

ఇదిగో మళ్ళీ చెప్తున్నాను మరోమారిలా అల్లరిచేశావా ప్రిన్సిపాల్‌కు రిపోర్టిచ్చి టి. సి. యిప్పిస్తాను జాగ్రత్త.

'ఏం ! బెదిరిస్తున్నావా ! పో బాబు కిచ్చుకో, నాకేం భయంలేదు నువ్వూ ఒక ఆడపిల్లవే. జ్ఞాపకముంచుకో,' అంటూ కోపంగా సిగరెట్ పీక కాలిక్రింద్రవాసి అక్కడ్నించి నిష్క్రమించాడు, డ్రామాలో సీనులా. దూరంగా మరికొంతమంది స్టూడెంట్స్ వెకిలినవ్వులు, వెర్రిచేష్టలు.

అనితకు కళ్ళ నీళ్ళు తిరిగాయి. 'ఆడదంటే ఎంత బలహీనత, ఎప్పుడూ ఏడిపించటానికే ప్రయత్నిస్తారు 'స్టుపిడ్స్'. తలెత్తుకు తిరిగితే రుద్రమూర్తిరా అంటారు. మామూలుగావుంటే ఎంత గర్వపోతు అంటూ కామెంట్స్ వదుల్తారు, ఈ మగవాళ్ళంతా యింతేగాబోలు. వాళ్ళ ఆనందంకోసం కోర్కెల్ని నెరవేర్చుకోవటానిక శామతో ఆడతారు, ఆడిస్తారు. ఛీ! ఛీ!—

మనసంతా వికలమై, దిగులుగా బస్‌స్టాండులో నిలవలేక నిల్చొంది. ఆలోచనలు ఉండివుండి తలెత్తుతున్నాయి.

ఇంటిదగ్గర అన్నయ్యకు నేనంటే అమాయ ఏర్పడింది. అమ్మా నాన్నకు, అసహ్యం అయినా కన్నకూతుర్ని గనుక అభిమానం చంపుకోలేరు. కొంతమంది స్నేహితులకు కోపం. అసలు నేనేం చేశానని వస్సిలా చంపుకుతింటున్నారు, 'నేనూ ఆడదాన్నే' అన్న ముక్క ఎంత తూచి తూచి అన్నాడతడు. అందుకే ఈ అగచాట్లు, అవమానాలు.

అనిత హైస్కూలు చదువు ముగించి పట్నంలో కాలేజీ చదువుకు అక్కయ్య యింటికి వచ్చింది. ఇక్కడున్నా ప్రశాంతంగా వుంటుందని హాయిగా చదువు సాగించవచ్చునని భ్రమపడింది. కాని వచ్చిన దగ్గరనుండి బావగారి కళ్ళు ఆ పక్కింటి అబ్బాయిమీద, అనితమీద వుంటున్నాయని అనుమానం తలెత్తింది. అంతర్గతంగా యేదో ఊహించుకుంటున్నారని పసి

సవ్యమైన పెంపకానికి రక్ష బోర్న్‌విటా శక్తే!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.

రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో: పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము. మరి దీనిని తయారుచేసేవారు—క్యాడ్‌బరిస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా!

Bensons R3911 TEL

గట్టేంది కూడా, ఆయన మనస్తత్వం తెలుసుకోలేనంతటి లౌక్యం లేనిదికాదు. తనమీద కోపంతో నాన్న బావగారితో ఏదో చెప్పారు. లేకపోతే అనుక్షణం నా నడవడికను పరిశీలిస్తూ ఎత్తిపొడుపులతో జాగ్రత్త అంటూ హెచ్చరించవలసిన అవసరం ఏముంది. వయసులోనున్న ఆడపిల్లలకు అంతటి స్వల్పమైన లోకజ్ఞానం వుండదా?

గతం ముందుకు రాసాగింది. ఆలోచనలు గతాన్ని తవ్వసాగాయి.

మబ్బులుకమ్మిన హృదయంలో గాలివాన చెలరేగుతోంది.

అవి స్కూలుఫైనల్ చదివే రోజులు, ఓ రోజు హైస్కూలునుండి ఇంటికి వస్తున్నాను. ఆ రోజేకాదు ప్రతిరోజూ నేనో అబ్బాయికి దురదృష్టవశాత్తు ఎదురయ్యేదాన్ని. మొదటిరోజుల్లో మామూలుగానే వుండేవాడు. రాను రాను వ్యవహారం ముదిరింది. ఒక్కొక్కప్పుడు ధైర్యం చిక్కబట్టుకొని నవ్వేవాడు. అర్థం పర్థం లేని నవ్వు. అంతరంగంలో అసూయ ద్వేషాలు రగిల్చే విషపునవ్వులా వుండేది. అది మొదలు ప్రతిదినం నాకోసం బీట్స్ కొడుతుండేవాడు. నేనంటే యేదో యిష్టమైన వాడిలా ముక్కు మొహం పెద్దవి చేసుకొని చూచేవాడు, అదను దొరికితే మాట్లాడ

నువ్వూ ఆడదానివే

దామని ప్రయత్నించేవాడు, నన్నుచూచి బెదురుతుండేవాడు మతి. ఓ రోజు మళ్ళీ ఎదురుపడగానే నా అడుగులో అడుగు వేయటం మొదలెట్టాడు. నాకు గొప్ప చిరాకెత్తింది. అసహ్యం కల్గింది. ఏమిటి నన్నింత లోకువ చేస్తున్నాడనిపించింది. చెంప చెళ్ళుమనిపిస్తే బావుండేదనుకున్నా కాని ఏదో బలహీనత, భయం నన్ను వెనక్కు లాగివేసాయి. అకస్మాత్తుగా అటువైపునుంచి వస్తున్న అన్నయ్య కంటపడ్డాం. చూచీ చూడనట్లు సైకిలుమీద పక్కనించే పోయాడన్నయ్య, అప్పుడే అనుకున్నాను నిప్పురగుల్తుందని. అదే నిజమైంది.

కళ్ళల్లో నీళ్ళుతిరిగాయి. చెప్పలేనంత నీరసం నిలువునా కాల్చివేసింది. నేనెంత మంచిగా నీతిగా బ్రతకాలనుకున్నా ఈ పరిస్థితులే నన్నెంతో చెడుగా రూపొందించసాగాయి. ఏంచేయడం?

ఇంట్లో అన్నయ్య అంతా నాగురించి నిర్భయంగా చెప్పాడు. ఏ పాపం పుణ్యం యెరుగని నాపై వీళ్ళందరికీ యెందుకింత ద్వేషం. ఎందుకీ కష్టాలు కావేషాలు అని అనిపించింది నాన్న ద్వేషపూరితమైన

మాటలు విన్నాక. అమ్మకు నేనంటే అదోరకమైన చిన్నచూపు కలిగింది. నాకు పెళ్ళిచేసెయ్యాలని పట్టుపట్టింది. మునుపటిలా నాన్నగారు నన్ను అమ్మా అంటూ ఆదరణతో ఆప్యాయంగా పిలవటం లేదు. ప్రతి పిలుపులోను అయిష్టతే కనిపించసాగింది. అమ్మ నన్ను యేసాయం కోరకుండానే తనపనులు తాను చేసుకుపోతుంది.


ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడే అన్నయ్య అకస్మాత్తుగా ప్రతి విషయానికి కోపం తెచ్చుకుంటూ కసురుకుంటున్నాడు. ఏమిటి నేనుచేసిన నీతిమాలినపని? వీళ్ళంతా నన్నెందుకిలా చిత్రవధ చేస్తున్నారు. లేత హృదయంలో ఆరని చిచ్చు రేపుతున్నారు.

అక్కయ్య పెళ్ళిచేసుకొని దూరంగా వెళ్ళింది. నన్ను పెద్దచదువులు చదివిస్తానని నాన్నగారి మాటకే ఎదురుచెప్పిన అమ్మ ఇప్పుడు పెళ్ళి గొడవా పట్టుకుంది. కుమిలి కుమిలి ఏడ్చింది అనిత. తలగడాలు తడిసినా ఏమిటనే భ్రమపడ్డవాళ్ళు చూచి ఏమనుకోవాలి? అనుకుంది.

అక్కయ్య పెళ్ళికే నానా తంటాలు పడి యున్నవి అప్పులు చేసి ఇంకా ఆ చిన్న చిన్న దెబ్బలనుంచి తేరుకోనిదే మళ్ళీ నా పెళ్ళి తలపెట్టడమేమిటి? ఈ ధన దౌర్భాగ్యాన్నయినా పెంచేరు ప్రతిష్టలే ముఖ్యమని అమ్మ ఆత్మవిశ్వాసం. అవునే నేనంత అప్రతిష్టగా విశ్వాసరంగా ప్రవర్తిస్తున్నానా! ఆడదంటే అందరికీ ఎందుకంత అలుసు. ఎవడో తుంటరివెధవ నీతి నియమాల్ని త్రెంచి అసభ్యంగా అక్కాడిస్తే మధ్య తానా బలికావటం? ఇదెక్కడి న్యాయం. ఈ సంఘపు కట్టుబాట్లు నేనా? ఆడదానికిచ్చే గౌరవం మర్యాదలు యింతేనా?

గుండెల్లో సూదులు తిరుగుతున్నాయి. ఆలోచనలకు హద్దూ పద్దూ లేకుండా పోతుంది. తన జీవితాన్ని చురకత్తులతో కోస్తున్న సంఘంపై తిరస్కృతి కలుగుతోంది.

పరీక్షలైపోయాయి. ఒకరోజు సుశీల తన ఇంటికిరమ్మని మరీమరి బతిమాలింది దాని బలవంతాన ఓరోజు సాయంత్రం చక్కగా తయారై వెళ్ళాను. సుశీల మేడమీద నా గురించే నిరీక్షిస్తున్నట్లు నిల్చొని



చూస్తోంది.

తలుపు దగ్గరకు చేరగానే ఏవో మగ గొంతుకలు వినిపించాయి. అందులో ఒకరిది అన్నయ్యదేనని తేలికగా పసికట్టింది. మాటలు కొంచెం దగ్గరగానే వినిపించ సాగాయి. అన్నయ్యతో అంటున్నాడతను, ఒరేయ్ ఆ అమ్మాయి చాలా నాజూగ్గా వుంటుందిరా! మా సిస్టర్‌తోనే తిరుగు తుంటుంది. ఒకమారు మా ఇంటికికూడా వచ్చింది. మా సిస్టర్ ఆమెతో అన్నీ చెప్పేవుంటుందిలే!' అంటూంటే మా అన్నయ్య గొంతుక అందుకుంది: 'కొంపదీసి నా 'సంధ్య' కాదు కదా! ఇద్దరూ పకపకా నవ్వులు. నాకప్పుడనిపించింది అన్నయ్యలో నున్న ఔదార్యం.

ఈ మగవాళ్ళలోనున్న కుటిలత్వం ఇప్పుడర్థమవుతోంది. రోజూ నా వెంట బడే ఆ వెధవ మగవాడే! మా అన్నయ్య మగవాడే, నాన్న మగవారే! నాన్న చెప్పు చేతల్లో నడిచే అమ్మది మగబుద్ధే! వీళ్ళంతా మగవాళ్ళే! ఛీ! ఛీ! అనుకుంది.

అంతలో సుశీల వచ్చి తలుపు తీసింది. కాని లోపలకు వెళ్ళాలనిపించలేదు. అంతే కాదు యేదో భయంకూడా వేసింది. మనస్సుకు అస్థిరత ఏర్పడింది. 'తల నొప్పిగా వుందే మళ్ళీ ఓమారొస్తాను,' అని బతిమాలబోయింది సుశీలను. అంత లోనే ఆ మగరాయుళ్ళిద్దరూ బయటకు రావడం, నన్ను సీరియస్‌గా చూడ్డం మళ్ళీ ఇద్దరూ లోపలకు వెళ్ళి గుసగుస లాడ్డం అన్నీ ఒక క్షణాన గడిచాయి.

మళ్ళీ ప్రళయం వస్తోంది. తనని తప్పకుండా దహించి తీరుతుంది. అయ్యో భగవాన్ నాకెప్పుడూ చెడే ఎదురౌతోం దేమిటి? నేనేం పాపం చేసుకున్నానో! శాంతి సౌఖ్యం అనేది నాకు వ్రాసిపెట్ట లేదేమో! అని ఏడ్చింది. ఏమీ అర్థం కాని సుశీల నివ్వెరపోయింది.

అన్నయ్య ఇంటికొచ్చి త్రాచుపాములా లేచాడు. 'సిగ్గూ లజ్జా వుండక్కర్లేదూ! నేనేదో అనుకున్నాను అలా అంతమందీ నీ గురించి చెప్పుకోవటం ఏదో గొప్ప అను కుంటున్నావా. అప్పుడేదో అయిపోయింది. దార్లో పడ్డావు బుద్ధొచ్చింది అనుకుంటే మళ్ళీ ఆ సుశీల ఇంటికెందుకెళ్ళావ్' ఏమీ ఎరగనిదానిలా మొఖం పెట్టుకున్నావు. నేనున్నానని'... "అన్నయ్యా!" అంతవరకు ఓర్పుతో సహించి గట్టిగా అరిచింది.

బోరున ఏడవటంతప్ప ఏమీ చేయ లేని అశక్తురాలైంది. ఎదిరించలేదు. అందుకనే స్త్రీకి భగవంతుడు కన్నీళ్లను ప్రసాదించాడేమో!

స్త్రీగా జన్మించినందుకు ఎన్ని అప వాదులైనా ఎంతటి అపనిందలైనా భరిం చాలి గాబోలు.

అన్నయ్య మగవాడు, ఏంచేసినా చెల్లు తుంది. అదే సమ్ప్రదాయం. అయినా నేను స్త్రీగా బలహీనమైనదాన్నే కావొచ్చు. అంతేగా లోకాని [illegible] తప్పూ చేయకపోయినా తప్పుచేస్తే ప్రతిల్లు [illegible] దగ్గర తలవంచుకు తిరాలా! ప్రతి స్త్రీ మాపించే టంత అతి తెలివి దానిలోనున్న అంతర్యాన్ని తరచి చూడ్డానికెందుకు ప్రయత్నిం చరు?

అన్నయ్య చేష్టలను తను విర్భయంగా చూపించలేదు. వాడేం చేస్తున్నాడన్నది ఎవరైనా ఆలోచిస్తున్నారా! ఆలోచించరు అనవసరం.

అన్నయ్యతో తిరిగే 'సంధ్య' నాలాంటి ఓ అన్నయ్యకు చెల్లెలుకాదా!

నువ్వూ ఆడదానివే

అయినా నేనెవరితోను తిరిగాను గనుక. నన్ను నేను రంపస్థకోత పెట్టుకోవటానికి. సిగ్గంతా యెవరు. సిగ్గు కేం వట్టింది అన్యాయంగా నన్ను రచ్చకీడ్చడానికి.

ఎలాగున్నైనా అన్నయ్య కళ్ళు తెరిపించాలనుకుంది. కాని ఎన్నిరోజులు గడిచినా ఏమీ చేయలేక పోయింది. ఈ రోజు 'నీవూ ఆడదానివే' అన్న ముక్కలు చెవుల్లో గింగురు మంటున్నాయి.

అదృష్టవశాత్తు మ్యాగ్జిను పైనలు పోనవటంలో మళ్ళీ అక్కయ్య ప్రోద్బలంతో తనదగ్గరనే వుంచుకొని చదివించ సాగింది.

నాన్నగారు నిన్ను నీ కంట చూడమన్నారని నీ బావతో చెప్పారట. అని మాటల మధ్య అక్కయ్య చెప్పింది. నాన్నకు నా పైన గల తొలి ప్రేమ ద్వేషంగా యింకా మారలేదనిపించింది. అందరిలో వేడుగా నిలబడి జీవితంలో సాధించే సార్థకత యేమిటి? అయినా నానేను అదే ఈ స్త్రీలోనున్న బలహీనతయేమో ! అదే అనుక్షణం నా మానవత్వాన్ని విలువనాకార్పిస్తుంది మంటికి మరణదండన పడుతోంది.

నాగరికత పెరుగుతున్నకొలది సంస్కారం నశిస్తుందేమో ననిపిస్తుంది.

మరునటిదినం మళ్ళీ ఇక్కడ మామూలు, కాలేజీకి వెళ్ళేటప్పుడు బావగారు బస్సు వరకూ రావటం.

పక్కింటబ్బాయి నల్ల కళ్ళద్దాలు పెట్టుకొని నల్లటి మొఖంలోనుంచి తెల్లటి నవ్వులో చూట్టం, వెనకాలనుంచి బ్లాక్ క్వీన్స్ లాంటి అక్కయ్య కళ్ళు, కాలేజీలో వెనకాల మగరాయుళ్ళ వెర్రి కామెంట్స్

ఏమీ అనలేని చేయలేని బలహీనత పిరికితనం పాపం అనితది.

ఆ క్లాస్‌మెట్ మాటలు అనుక్షణం ములుకుల్లా గుచ్చుకుంటున్నాయి. గింగురు మంటూ హృదయాంతరంగాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. 'నువ్వూ ఆడదానివే' అంటూ!

ధర్మపథం



ముక్తికి మూడు సోపానాలు

బులుసు వెంకటరమణయ్య

ముక్తి అంటే ఏమిటి? అది సంసార బంధంనుంచి శాశ్వతంగా విడుదల పొందడం—ఇక పునర్జన్మలు లేకుండా జీవాత్మ పరమాత్మతో ఐక్యం చెందడం!

ఇది సులభంగా లభించేదికాదు; ఒక్కసారిగా లభ్యమయేదీ కాదు. క్రిందినుంచి మేడమీదికి ఎక్కటకు సోపానములు అవసరమైనట్లు ముక్తి అనే గమ్యాన్ని చేరడానికి కొన్ని మజిలీలు ఉన్నవి వాటిలో ముఖ్యమైనవి మూడు. అవి—(1) తస్యైవాహం. (2) తవైవాహం. (3) త్వమేవాహం అనేవి—

తస్యైవాహం అంటే 'నేను ఆ భగవంతుని వాడనే' అని అర్థం. ఈ సృష్టి అంతా భగవంతుని మాయా కల్పితమనీ, అందరూ, సమస్త వస్తువులూ ఆ పరాత్పరునికి లొంగినవే అనీ, నాకు కలిగే మేళ్లకూ, సిరిసంపదలకూ ఆయన అనుగ్రహ వాత్సల్యాలే కారణమనీ దీని అభిప్రాయం. ఇది ప్రథమావస్థ. పసిబిడ్డ పెరిగి పెద్దది కావడానికి తల్లిపాలు ఎటువంటివో, ముముక్షువునకు ఈ మొదటి మెట్టు అటువంటిది. ఇక్కడి తచ్ఛబ్దం ప్రథమ పురుషలో ఉన్నది. తనకంటేను, ఎదుటివానికంటేను ఇతరుని తెలిపేది ప్రథమపురుష! ఇది భగవంతుడికీ, మోక్షకామికీ మధ్య కొంతదూరాన్ని వ్యక్తం చేస్తూ ఉంటుంది.

రెండవది తవైవాహం అనే ద్వితీయ సోపానం. మొదటిస్థితిలో సాధన జరగగా జరగగా ఈ రెండవస్థితికి రావడం సాధ్యమవుతుంది. 'తవైవాహం' అంటే 'నేను నీవాడనే' అని అర్థం. ఈ స్థితికి వచ్చినప్పుడు ముముక్షువు కన్నులయెదుట భగవంతుడు గోచరం కాగలడు. అంటే—భగవంతుడికీ, మానవుడికీ నడుమ వుండే దూరం పోయి సామీప్యం లభించిన దన్నమాట! 'ఓ భగవంతుడా! దేవా నీవాడనయ్యా! పరుడను కానయ్యా! నాకు నీవే దిక్కు' అనే భావం ఇందులో స్పష్టంగా వున్నది. ఎదురుగా వున్న దేవునితో మొర పెట్టుకుంటూ వున్నస్థితి కాబట్టి, యిందులో 'నీవు' అనే అర్థమిచ్చే యుష్మచ్ఛబ్దం ప్రయోగించబడింది. దాని షష్ఠీవిభక్తి 'తవ' 'తవైవ' అంటే 'నీవాడనే' ఇది ఎదట ఉన్నవానిని గురించి చెప్పే మధ్యమ పురుషలో ఉన్నది. ఈస్థితి గమ్యస్థానానికి కొంతదగ్గరగా ఉన్నట్టిది.

మోక్షపదాన్ని చేర్చేది మూడవమెట్టు. అది 'త్వమేవాహం' అనేది. 'నీవే నేను' అని దీని అర్థం. జీవునికీ పరమాత్మకూ భేదం లేదని తెలిపేది యిది! 'నేనే ఆ పరమాత్మను, అందువల్ల లౌకికాలయిన సుఖదుఃఖాదులగు ద్వంద్వాలతో నాకు సంబంధం లేదు; నేను ద్వంద్వాతీతుడను' అనే నిశ్చయజ్ఞానం కలగడమే మోక్షం—లేక ముక్తి. ఎడతెగని సాధనవల్లనే యీస్థితి లభ్యమవుతుంది. ఈ స్థితిని పొందినవారికి పునర్జన్మ అనేది వుండదు. ఇది రెండవ స్థితిలోని సాన్నిధ్యాన్ని దాటిపోయి సాయుజ్యాన్ని చేరుకున్నస్థితి. జీవ, బ్రహ్మలకు ఐక్యభావం ఏర్పడినందువల్ల ఇందు అస్మచ్ఛబ్దమైన 'అహం' అనేదే ప్రాముఖ్యాన్ని వహించినది. అందువల్ల తన్ను బోధించే ఉత్తమ పురుషమే యిందు ప్రధానమయింది. క్రమసాధనలవల్ల ప్రథమ, మధ్యమ స్థితులను అతిక్రమించి ఉత్తమస్థితిని పొందడం ఇందు గమనించ దగింది. జీవాత్మను పరమాత్మతో ఐక్యం పొందించి మోక్షపదాన్ని పొందాలంటే, యీ మూడు సోపానములూ సరియైనవని ముముక్షులు తెలుసుకోవాలి.



సీరియల్



బ్రతుకు బాట

పి. సత్యవతి

జరిగిన కథ

మాధవరావు, విమల, రఘుపతి సుమిత్ర అన్నపూర్ణమ్మగారి సంతానం. తండ్రి చనిపోవడంతో కుటుంబభారమంతా మాధవరావుమీద పడుతుంది. మాధవరావు భార్య ఇందుమతి. కొడుకు విశ్వనాథం. సంసారాన్ని ఈదుతుంటూనే తమ్ముడు రఘుపతి, చెల్లెలు సుమిత్ర పెళ్ళిళ్ళు చెయ్యాలని సంబంధాలు చూస్తాడు. కాని, దూరంగా వుండి ఉద్యోగం చేసుకుంటున్న రఘుపతి కులాంతర వివాహం చేసుకుంటున్నట్టు రాస్తాడు. దాంతో మాధవరావు కృంగిపోతాడు. మాధవరావు అంగీకారంతో సుమిత్ర కాలేజీలో చేరుతుంది. అక్కడే ఆమెకు కుముదినితో పరిచయమవుతుంది. అనుకోకుండా మాధవరావుకు సుబ్బలక్ష్మి తారసపడుతుంది. ఆమెకు సాయం చేయాలనిపిస్తుంది. తమ ఇంట్లో ఒక పోర్షను ఖాళీచేసి ఆమెకిస్తారు. సుమిత్ర కుముదిని సహాయంతో ఉద్యోగం సంపాదించుకుంటుంది

7

వేసవికాలం తెల్లవారుజాము; చలిగాలిలాంటి చల్లటిగాలిని మోసుకొచ్చి మెల్లగా ముఖంమీద వూదింది. కళ్ళు తెరచి కిటికీలోనుంచి బయటికి చూస్తే, చుట్టుపక్కల అందరిళ్ళ కిటికీలలో నుంచి విద్యుద్దీపాల వెలుగులు కనిపిస్తున్నాయి. పరీక్షలొచ్చాయి విద్యార్థులందరికీ— కుముదిని ఎప్పుడో లేచింది కాబోలు టేబిల్ లైటు వేసుకుని శ్రద్ధగా చదువుకుంటోంది.

కప్పుకున్న దుప్పటి తీసేసి 'ఎప్పుడు లేచావు కుముదినీ!' అన్నది సుమిత్ర.

'మూడింటికే లేచాను—కాస్సేపు పడుకో—ఇంకా తెల్లవారలేదు—' అన్నది కుముదిని. కళ్ళు తెరుచుకుని గోడకేసి చూస్తూ అలాగే పడుకున్న సుమిత్రదృష్టి కేలండర్ పైన పడింది

'ఇవాళ ఇరవై రెండో తేదీకదూ!' అన్నది ఉలిక్కి పడినట్టు.

'ఏం?' అన్నది కుముదిని పరాకుగా.

'ఏంలేదు— ఇవాళ నా పుట్టినరోజు—' తనలో తనే అనుకుంది సుమిత్ర నెమ్మదిగా.

'చెప్పావుకాదు! మెనీ హ్యాపీ రిటర్న్స్—' త్వరగా లేచి దంత ధావనం కానీ— పండగ చేద్దాం—' ఉత్సాహంగా లేచి నిలబడింది కుముదిని—

'అందుకే నీకు చెప్పలేదు — నువ్వు హడావుడి చేస్తే నేను వొప్పుకోను—'

'అలా అంటే మేము వొప్పుకోం— మా ఇంట్లో మాయిష్టం వచ్చినట్టు పండగలు చేస్తాం—వద్దనడానికి నువ్వెవరు?' అన్నది కుముదిని గట్టిగా సుమిత్ర నోరుమూసి.

'నీలాంటి ఫ్రెండ్ నాకెలా దొరికిందో నని ఒక్కొక్కసారి ఆశ్చర్యపడుతూంటాను కుముదినీ— లోకంలో చాలామంది మంచి వాళ్ళున్నారు — నిన్ను చూస్తూవుంటే నాకొకటి అనిపిస్తుంది— జీవితం మనం అనుకున్నంత వెగటూ కాదు; లోకం చాలా మంది చెప్పేటంత గుడ్డిదీకాదు అని— ప్రపంచం చాలా అందంగా వుంటుంది. అందులో నీలాంటి గులాబీలు చాలా వున్నాయి అని గ్రహించాను—' ఆవేశంగా అన్నది సుమిత్ర.

'మాట్లాడితే కవిత్వం చెబుతావు— నీ కవిత్వం నా ఎకనమిక్స్‌కి సరిపడదు బాబూ! ముందు కాఫీ చేసుకుందాం పద!' అని సుమిత్ర చెయ్యిపట్టుకుని వంట గదిలోకి లాక్కుపోయింది కుముదిని. అలాగే అమ్మదగ్గరకి పోయి సుమిత్ర పుట్టినరోజు అన్నవార్త చెప్పేసింది. చెల్లెళ్ల చెవుల్లోనూ వూదింది.

అందరూ గబగబ సుమిత్ర దగ్గరకి వచ్చారు. అమ్మగారు ఆముదం సీసా తెచ్చి సుమిత్ర తలకి పెట్టారు—చెల్లెళ్ళు సుమిత్రజడ విప్పారు.

'ఇవాళ సుమిత్ర ఆఫీసుకి రాదని ఫోన్ చెయ్యాలొన్నా—' అని తండ్రికి ఉత్తరువు జారీ చేశారు—

రాగిణీ, అరుణా కలిసి మెనూ కార్డు తయారుచేసి వంటావిడ కిచ్చారు.

సుమిత్రని తలంటు పోసుకోడానికి పంపి ఆమెకేం బహుమానం యివ్వాలా అని అందరూ సమావేశంలో చర్చకి పెట్టారు. ఒకరు చీర అన్నారు. ఇంకొకరు పెయింటింగ్ అన్నారు. మరొకరు మరొకటన్నారు. అద్దం ముందు నిలబడి జడ అల్లుకుంటూ నవ్వుకుంది సుమిత్ర.

ఎన్నో పుట్టినరోజులొచ్చాయి. ఇంత హడావుడీ ఆడంబరమూ తనెప్పుడూ అనుభవించలేదు.

'ఇవాళ నీ పుట్టినరోజు కదుటే'అంటూ బలవంతాన తలంటుపోసేది అమ్మ బతికి వుండగా. తలంటు పోసుకోడం వొక్కటే పండగ చిహ్నం. అంతకిమించిన వేడుక ఆ ఇంట్లో ఇంకొకటి లేదు—వదినెకూడా పిల్లలకి పుట్టినరోజు వేడుకలు చేసేది కాదు.

డబ్బునిబట్టి కోరికలూ, అలవాట్లూ మారుతూ వుంటాయి. లేదా రూపు దిద్దుకుంటూ వుంటాయి.

'బజారుకెడదాం త్వరగా తయారవ్వు సుమిత్రక్కా' అని హాల్లోంచి అరిచింది

అరుణ.

అదే సమయంలో వుళ్ళతో కాటుక రేఖలు దిద్దుకుంటున్న సుమిత్రకి బసవ రాజు జ్ఞాపకం వచ్చాడు. ఇవ్వాళ అతన్ని తన యింటికి ఆహ్వానించాలనిపించింది. కాని ఎలా? అది వీలయేపని కాదే! పరాకుగా పెట్టె తెరిచింది మంచి చీరెకోసం. చీరెల అడుగున కనిపించిన ప్యాకెట్ త్రేళ్ళకి తగిలింది. అప్పటినుంచి విప్పనే లేదు -అందులో వుండే నిజాన్ని చూడలేదు

తను అడగలేదు—

అతను చెప్పలేదు.

అప్రయత్నంగా ప్యాకెట్ విప్పదీసింది. అది ఈవినింగ్ ఇన్ ప్యారిస్ సెంట్. ఆ పరిమళం చాలాయిష్టం తనకి—అదెలా తెలుసురో అతనికి!

ఈరోజు అతడిని చూడాలనే తహ తహ ఎక్కువైంది--

'రా అక్కా త్వరగా!' రాగిణి పిలిచింది మళ్ళీ—

'ఇవ్వాళ అక్క చాలా బావుంది' అరుణ కామెంటు చేసింది.

'అక్క మంచి వాసనొస్తోంది' అంది రాగిణి—



'అవును ఈ మధ్య సుమిత్రకి ఎవరో మంచి సెంట్ బహూకరించారు -' అని వెనుక విసిరింది కుముదిని—

నవ్వుతూ బయలుదేరింది సుమిత్ర మెట్లు దిగుతూ వుంటే బసవరాజు చెప్పిన ఫోన్ నెంబరు జ్ఞాపకం వచ్చింది.

'ఇవాళ మీరంతా నాకొక గంట బయటికి వెళ్ళేందుకు పర్మిషన్ యివ్వాలి—' అన్నది వెంటనే.

'యివ్వం—యివ్వం' అన్నారువాళ్ళు—

'యిస్తాం—' అన్నది కుముదిని ఉదారంగా!

'నీకెన్నాళ్ళుగానో చెప్పాలనుకుంటున్నా కుముదినీ— బసవరాజు గారని, బ్యాంక్‌లో పనిచేస్తారు ఆయనతో పరిచయం వుంది. కొంచెం ఫ్రెండ్‌షిప్ కూడా అయింది. నా పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని పిలవాలనుంది' అన్నది సుమిత్ర చాలా ఆపయిన తరువాత.

'అమ్మ దొంగా! నేను నీకు పరాయిదాన్నా, కానీ, నీ అతిథిని పిలవడానికి నా పర్మిషన్ ఏమిటి!' అన్నది కుముదిని.

రిసీవర్ తీసుకుని, 'ఇవ్వాళ నా పుట్టినరోజు—సాయంత్రం ఆరుగంటలకి బృందావన్‌కి రండి— ఐస్‌క్రీం తిందాం' అని ఫోన్ పెట్టేసింది— సుమిత్ర.

'ఆయనకి ఐస్‌క్రీం అంత ఇష్టమా?' అనడిగింది రాగిణి.

'ఐస్‌క్రీం కాదే! అక్కంటే యిష్టం' అన్నది అరుణ.

బ్రతుకు బాట

'నీతో లాగే ఆయనతో కూడా స్నేహంగా వుంటాను—నన్నర్థం చేసుకో కుముదినీ— ఆయన్ని ఇంటికి పిలిస్తే నాన్నగారూ, అమ్మా ఏమైనా అనుకుంటారేమోనని హోటల్‌కి రమ్మన్నాను— ఏమీ అనుకోకు' అన్నది సుమిత్ర.


'నాకు తెలుసులే సుమిత్రా!' అనేసి టాపిక్ మార్చింది కుముదిని.

సినిమాకి వెళ్ళి తీరాలని పట్టుబట్టిన చెల్లెళ్ళని విడిపించుకుని బృందావన్‌కి వెళ్ళడం సుమిత్రకి చేతకాలేదు.

'అయితే సినిమా కొంచెం అయిపోయాక పోదాం—' అని కండిషన్ పెట్టి వాళ్ళని కూడా హోటల్‌కి తీసుకుపోయింది. బసవరాజు చేత గబ గబ ఐస్‌క్రీం తినిపించి అతన్ని సినిమాకి తీసుకొచ్చింది కుముదిని.

'చెల్లెళ్ళా నేనూ అల్లరిచేస్తూ కూర్చుంటాం—మీరు మాట్లాడుకోండి' అని వాళ్ళకి సలహా యిచ్చింది. అతని ప్రక్కన కూర్చుని సినిమా చూడడం ఏమి ఇబ్బంది అనిపించలేదు. నోరు మూసుకుని బుద్ధిగా కూర్చుని సినిమా చూసేసి అమ్మాయిలను ఇంటి దాకా తీసుకువచ్చి సురక్షితంగా దిగబెట్టాడు.

రిక్షా దిగగానే చెల్లెళ్ళని గబగబ మెట్లెక్కించి పైకి తీసుకువెళ్ళింది కుముదిని.



'గుడ్‌నైట్ మిత్రా!' అన్నాడు బసవరాజు వెనక్కితిరిగి.

'నేను ఎల్లుండి సాయంత్రం ట్రెయిన్‌లో బెజవాడ వెడుతున్నాను. పది హేనురోజులదాకా రాను' అన్నది సుమిత్ర.

'మిమ్మల్ని స్టేషన్‌లో కలుస్తాను—' అంటూ నడిచి వెళ్ళిపోయాడతను

అతను మలుపు తిరిగి అదృశ్యమయ్యేవరకూ చూసి నిట్టూర్చి పైకి వెళ్ళింది సుమిత్ర.

హైదరాబాద్ స్టేషన్‌లో సుమిత్రని రైలెక్కించి కుముదిని వెళ్ళిపోయింది.

ట్రెయిన్ కదలబోతూ వుండగా ఎక్కిన బసవరాజును చూసి కళ్ళు యింతవి చేసుకుంది సుమిత్ర.

'ఎప్పుడు చూసినా మీ ప్రక్కనే స్నేహబృందం వుండాల్సిందే' అన్నాడతను కూర్చుంటూ—

'బావుంది—వాళ్ళు ముందొచ్చినవాళ్ళు.'

'అవును—నేనే వెనకబడ్డవాడిని—'

సీటులో సర్దుకుని కూర్చుని, తను తెచ్చిన ప్యాకెట్ విప్పుతూ,

'మీ పుట్టినరోజున నాదగ్గర డబ్బు లేదు బ్యాంకు బాలెన్సూ లేదు—అప్పిచ్చేవాడూ దొరకలేదు- ఇవ్వాళ దొరికింది— హృదయపూర్వకంగా యిచ్చే ప్రెజెంటేషన్ ఎప్పుడైనా స్వీకరించొచ్చు...' అన్నాడు.

ప్యాకెట్లోంచి లేత నీలం రంగు పట్టుచీర. దానిమీద అక్కడక్కడ జరీపువ్వులున్నాయి.

'ఇంత ఖరీదైన బహుమతులు పుచ్చుకోడం నా కిష్టం వుండదు' అన్నది సుమిత్ర.

'బహుమతి ఎవరన్నా యిచ్చినప్పుడు ఏదైనా తీసుకోవాల్సిందే— బావుందో లేదో చూడండి — లేకపోతే మార్చేద్దాం—' చనువుగా అడిగాడు.

'చాలా బావుంది థాంక్స్—' అన్నది సుమిత్ర.

అతను ఏమిటో చెబుతున్నాడు. తన హ్యాండ్‌బ్యాగ్ తీసుకుని అందులోనుంచి సూట్‌కేస్ తాళాలు తీసి, చీరని సూట్‌కేస్‌లో పెట్టాడు. అదంతా చూస్తూ నవ్వుతూ కూర్చుంది సుమిత్ర. అంత చనువుగా అతను ప్రవర్తిస్తూ వుంటే చూడడానికి బావుంది. సికింద్రాబాద్ స్టేషన్

రావే వచ్చింది. అతను దిగిపోయి, పళ్ళో పత్రికలు కొనుక్కొచ్చి సుమిత్ర ప్రక్కన పెట్టాడు.

'నన్ను దూరదేశానికి పంపుతూన్న ట్లుంది మీ ప్రాణానికి' అన్నది సుమిత్ర.

రైలు బయలుదేరడానికి [illegible]

'దూరమూ దగ్గరా అనేవి వ్యక్తుల మధ్యగల ఆత్మీయతనిబట్టి వుంటాయి సుమిత్రా! నిజానికి మీరు చాలాదూరం వెదుతున్నట్లేవుంది నా ప్రాణానికి. త్వరగా [illegible]

చెయ్యిజూపాడు వనజరాజా.

రైలు కదిలింది చాపిన చేతిని వెనక్కి తీసుకుని గబగబ దిగిపోయాడు వనజరాజా.

అతిన్నిమామూ అలాగే కూర్చున్న సుమి



బ్రతుకు బాట

త్రకి అతను వెళ్ళాక కళ్ళనిండా నీళ్ళు తిరిగాయి —

తన కన్నీళ్ళతో సంబంధంలేని రైలు వేగం అందుకుని అతన్నించి దూరంగా తీసుకుపోయింది సుమిత్రని—

* * *

ఆ ఇంట్లో అమ్మ లేనిలోటు కన పడడం లేదు వదినె ఆదరణలో.

'అత్త ఇప్పుడు బావుంది—ఆవూరినీళ్ళు బాగా సరిపడ్డాయి కాబోలు' అన్నది సావిత్రి. సావిత్రికూడా బాగా పొడుగైంది. అలం కరణలోకూడా అనేక మార్పు లొచ్చాయి. ఎలాగైనా కాలేజి విద్యార్థిని కదా!

'నువ్వు చదువుకునేటప్పుడు ఏ బట్టలు వేసుకునే దానివో, ఎలా వెళ్ళేదానివో! దీనితో వేగడం చాలా కష్టంగా వుంది సుమిత్రా!' అని ఫిర్యాదు చేసింది ఇందు మతి.

ఆ సాయంత్రం అద్దంముందు కూర్చుని ముప్పావుగంట ముస్తాబయిన మేనకోడల్ని చూస్తూ, 'అయితే పరీక్షలెలా వ్రాశావు?' అనడిగింది సుమిత్ర.

'బాగానే వ్రాశాను —' అన్నది సావిత్రి

'నాకోసం మంచి వాచి తెచ్చిస్తానని అనుకుంటూ వుండేదాన్ని—బొత్తిగా టైం తెలుసుకోడం చాలా కష్టంగా వుంది—' అన్నది మరి కాసేపాగి.

'అవును — నువ్వు అలంకరించుకోడానికి ఎంతకాలం పడుతోందో తెలుసుకోడాని కైనా నీకు వాచి అవసరమే. ఈసారి కొని పంపిస్తాలే —' అన్నది సావిత్రివంక వెగటుగా చూస్తూ సుమిత్ర.

గేటు త్రోసుకుని ఇద్దరమ్మాయిలు వచ్చారు లోపలికి.

వాళ్ళు సావిత్రిని మించిపోయారు ఫాషనులో. 'మంచి స్నేహితులే' అనుకుంది వాళ్ళనిచూసి.

'నాన్నా, నువ్వు ఎంత కష్టపడితే మాకు చదువులొస్తున్నాయో గ్రహించదు. వొట్టి పిచ్చిది సావిత్రి!! చెప్పినా అర్థం చేసుకోదు, చిన్నత్తా!' అన్నాడు విశ్వం సావిత్రి వెళ్ళిన దిక్కుగా చూస్తూ.

ఉలిక్కిపడింది సుమిత్ర.

'బాబాయి ఏమంటున్నాడు నాగురించి!' అన్నది తరువాత.

'బాబాయా, పిన్ని నిన్ను గురించి ఎప్పుడూ అనుకుంటూ వుంటారు. నీకోసం పెళ్ళి సంబంధం కూడా చూశారు. ఆయన ఈ వారంలో ఈ వూరొస్తాడట. వచ్చి నిన్ను చూస్తాడట—!'

'ఇప్పుడు నాకేం పెళ్ళి సంబంధాలు విశ్వం! పెళ్ళి ఖర్చు ఎవరు పెట్టు కుంటారు?' అని నవ్వింది సుమిత్ర విరక్తిగా!

'అదేమిటమ్మడూ! మేం ఇద్దరం అన్నలం లేమూ? నీకు పెళ్ళిచెయ్యడానికి!' అని మాధవరావు అంటాడేమోనని ఆశిం చింది సుమిత్ర.

ఆ సంభాషణతో తనకి నిమిత్తం లేనట్లు ముఖానికి పేపర్ అడ్డం వేసు కున్నాడు మాధవరావు. అవతల గదిలో ఇందుమతి మిషన్‌మీద బట్టలు కుట్టు కుంటోంది.

'అయిదు నిముషాలసేపు నిశ్శబ్దం ఆవరించింది గదిలో.

'నీ చదువెలా వుంది విశ్వం?' అన్నది సుమిత్ర ప్రసంగం మార్చి.

'బాగానే వుంది చిన్నత్తా— ఇంకా మూడేళ్ళు ఎలాగో కళ్ళు మూసుకుంటే గట్టెక్కి పోతాను!' అన్నాడు

విశ్వం చాలా పెద్దవాడయ్యాడు. వాడి కళ్ళల్లో కార్యదీక్ష వెలిగిపోతోంది. పట్టుదల ప్రస్ఫుటమౌతోంది.

'బాబాయి నీకేమన్నా సాయంగా వుంటాడా?' అని అడిగింది.

'అదేమిటత్తా అలా అడుగుతావు! వాళ్ళ మూలంగా నెలకి ఇరవై రూపాయలు హాస్టల్ ఖర్చు తప్పింది నాకు. అంతకన్నా సాయం ఏం కావాలి?' వినయంగా అన్నాడు విశ్వం.

'ఫరవాలేదు విశ్వం—నువ్వు వయస్సుకి అనుగుణంగా పెరుగుతున్నావు!' అనుకుంది సుమిత్ర.

'విమలత్తయింటికి వెళ్ళి చూసొద్దాం వస్తావా? రెండురోజుల్లో వద్దాం.'

మాధవరావువైపు చూస్తూ విశ్వాన్ని అడిగింది.

'నాదేం లేదు వాడియిష్టం.' అన్నట్లు వూరుకున్నాడు మాధవరావు. అతని ప్రవర్తన అయోమయంగా వుంది

సుమిత్రకి

'విమలకి నల్లచీరెలంటె యిష్టం— ఇదుగో ఈ నల్లచీరెమీద జరీపువ్వులు కుట్టాను.' అని ఆడబడుచుకో చీరె యిచ్చింది ఇందుమతి.

ఏ రక్త సంబంధమూలేని ఆవిడకి తమమీద వున్న వాత్సల్యం, రక్తసంబంధం వున్న అన్నలో కాలక్రమంగా హరించి పోవడం ఆశ్చర్యం కలిగించింది సుమిత్రకి. విమలకి మళ్లా తను పారె చీరెలు అడగదు. కానీ హృదయం నిండుగా ప్రేమతో 'ఏం! అమ్మడూ!' అని ఒక్కసారి పిలవడానికేం? ఏకగర్భ జనితులమధ్య కూడా త్యాగాలూ, డిప్లొమసీలూ ఎందుకు??

'నీ ధర్మమా అని ఈ మిషన్ వచ్చింది. ఏంత లేదన్నా నెలకి వందరూపాయలు సంపాదిస్తున్నా నిప్పుడు!' అని కృతజ్ఞత కురిసే కళ్లతో ఎన్నోసార్లు అన్నది ఇందుమతి.

వదినె ఆదరణ వెన్నెలలాంటిది అను కుంది సుమిత్ర. ఈ లోకంలో కృతజ్ఞతా విశ్వాసం; ప్రేమా అనేవి క్రమంగా హరించి పోయి, నూటికి ఏ ఒకరిద్దరిలోనో మిగిలి పోతూన్నాయి. మానవత యింకా నిలిచే వున్న దన్నందుకు వాళ్లే చిహ్నాలు.

సుమిత్ర, విమల ఇంటికి వెళ్లి చాలా సంవత్సరాలయింది. చిన్నపిల్లగా వున్నప్పుడు ఆలోచనలకి స్థిరత్వం లేనప్పుడు, ఎప్పుడో వెళ్లింది.

ఇన్నేళ్లకు మళ్లీ తన పుట్టినింటి మనిషంటూ గడపలో అడుగుపెట్టడం విమలకి సంతోషం కలిగించింది.

'రావే సుమిత్రా!' అంటూ చెల్లెల్ని కౌగలించుకుని కళ్ళు తుడుచుకుంది. ఇల్లూ వాకిలీ చాలా ఆగంగా వున్నాయి. పెరట్లో గొడ్లదగ్గర కూడా బాగుచేసి నట్లులేదు వంటఇల్లు సంగతి వర్ణించడం అనవసరం. పిల్లలు 'పిన్నీ పిన్నీ' అంటూ సుమిత్రని చుట్టుకున్నారు. వాళ్ల కోసం తెచ్చినవి ఇచ్చేస్తే దూరంగా వెళ్లిపోయారు.

'మరదలుగారికి మా మీద దయ గలిగిందా! ఇన్నాళ్లకి!' అనే వెటకారంతో కూడిన పలకరింపొకటి విసిరి వెళ్లిపోయాడు విమల భర్త సత్యానందం. పెద్దగుంపు పిల్లల్లో ఒకరిద్దరు మంచిబట్టలు వేసుకున్నారు విమల కూడా నల్లబడిపోయి, చిక్కిపోయివుంది.

'మీరందరూ ఒకట్టై మీ జీవితాలు తీర్చి దిద్దుకుంటున్నారు— నేనే విసిరివేసి నట్లు దూరంగా వున్నాను—'అన్నది విమల ఆ రాత్రి పిల్లలందరూ నిద్రపోయాక, తను కూడావచ్చి చెల్లెలి ప్రక్కన పడు కుంటూ.

పైన వెన్నెల వర్షం కురుస్తోంది. చల్లని పైరుగాలి చెంపల్ని తాకు తోంది.

'ఒకమాట చెబుతాను— కోపగించుకోవు కదూ?' అన్నది సుమిత్ర, విమల ముఖం లోకి పరిశీలనగా చూస్తూ.

'కోపం ఎందుకే పిచ్చిదానా? చెప్పు!' అన్నది విమల సరసమైన కంఠంతో.

'మేమంతా ఏకమై మా జీవితాలని బాగు చేసుకున్నామని అన్నావే! అది అబద్ధం అక్కయ్యా! నా మటుకు నేను



పరిస్థితులు ఎటువెడితే అటు వెడుతూ బ్రతుకుతున్నాను. పెళ్ళి చేస్తామంటే సరేనన్నాను. అది తప్పిపోయింది. చదువుకో మంటే దానికీ సరేనన్నాను. ఇప్పుడు ఉద్యోగం చెయ్యాల్సిన పరిస్థితి వచ్చింది. చేస్తున్నాను—మనందరి జీవితాలూ ఒకటే. నువ్వూ తెలుసుకుంటే నీ జీవితాన్ని ఇంకా కాస్త మెరుగైన పద్ధతిలో నడిపించుకోగలవేమో ఎప్పుడైనా ప్రయత్నించావా?' అన్నది కొంచెం ఆవేశంగా సుమిత్ర!

'నాకేం వున్నదని ఇంకా మెరుగుగా బ్రతకగలను సుమిత్రా! నాకు చదువైనా చెప్పించారా!' అన్నది విమల సాధిస్తున్నట్టు.

'అంతకన్న ఎక్కువేచేశారు అక్కయ్యా! అన్నయ్య నీకోసం యిష్టంలేని పెళ్ళి చేసుకున్నాడు. వాడి సరదాలూ, సంతోషాలూ నీకోసం అర్పణ చేసి, తనకి లభించిన దాంట్లోనుంచే సంతోషం పొందడానికి అలవాటు పడ్డాడు. అంతకన్న ఎక్కువేం కావాలి నీకు?'

విమల మాట్లాడ లేదు—చెల్లెలి మాటలు అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తోందేమో!

'అది త్యాగం అనుకో. పిరికితనం అనుకో! నీకోసం వాడి జీవితం మారింది కదా! కాని నా సంగతి అలా కాదు—చిన్నన్నయ్యకోసం నా జీవితమే మారింది! నా పరిస్థితిలో వుంటే నువ్వేం చేసేదానివో! ఎప్పుడైనా ఆలోచించావా?' అన్నది సుమిత్రే మళ్ళీ.

'నువ్వు చాలా తమాషాగా మాట్లాడతావే సుమిత్రా! అయితే నన్నిప్పుడేం చెయ్యమన్నావో చెప్పు!' అన్నది విమల కాస్సేపాగి.

'అల్లా దారికిరా అక్కయ్యా!' అంటూ లేచి కూర్చుంది సుమిత్ర.

'నీ పిల్లలంతా పెద్దవాళ్ళైనారు కదా! వాళ్ళకోసం నువ్వేం శారీరకంగా ఎక్కువ కష్టపడ నవసరం లేదు. అందుకని ఏదైనా వ్యాపకం పెట్టుకుంటే, మనస్సుకి కొంత క్రమశిక్షణ అలవడుతుంది—కాలక్షేపం అవుతుంది. నాలుగురూపాయలూ గడించవచ్చు—'

'బాగానే వుంది—ఇప్పుడు నేను డబ్బు గడించాలంటే పిడకలు అమ్మాలి. లేకపోతే విస్తళ్ళు కుట్టాలి. అన్నట్టు! వదినె బట్టలు కుడుతోందిటగా సుబ్బలక్ష్మమ్మతో కలిసి!' అని దీర్ఘం తీసింది విమల.

బ్రతుకు బాట

'ఎవరికీ అపకారం చేయకుండా మన రోజులు గడవడంకోసం మిషను కుడితే తప్పేం లేదక్కయ్యా! నువ్వు సూటిగా ఆలోచించడం ఎప్పుడు నేర్చుకుంటావో! నీకు మనుష్యులు ఎప్పుడూ సరిగ్గా అర్థంకారు!' విసుక్కుంది సుమిత్ర.

'నువ్వు చెప్పదలుచుకున్నదేమిటో చెప్పు!' అన్నది విమల చివరికి.

'ఎప్పుడో మీ మామగారి హయాంలో మీరు జమీందార్లు కావచ్చు, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి కదా! ఇంత పెద్ద ఇల్లెందుకు మీకు? సగం అద్దెకివ్వ కూడదా! దానిట్లో నాలుగు గేదెలున్నాయి. ఒకదానికీ సరైన మేతలేదు—పాలు యివ్వవు. అవి అమ్మేసి తిన్నగా పాలిచ్చే గేదెనొక దాన్ని కొనుక్కొని సరిగ్గా మేపకూడదూ? ఇప్పుడెన్నెన్ని ఆధునిక వ్యవసాయ పరికరాలొస్తున్నాయి.

ఎన్ని ఎరువులు వాడకంలోకి వచ్చాయి! వున్న భూమి కౌలుకిచ్చి టెంగు రంగామని వూళ్ళో పెద్దలతో కబుర్లు చెబుతూ కాలం గడపకపోతే మీ ఆయన దగ్గరుండి భూమిలో బంగారం పండించ వచ్చునే?

ఇలాంటివే! కష్టపడితే పైకి వచ్చే మార్గాలు చాలా వున్నాయి అక్కయ్యా! సోమరిపోతులకి ఎప్పుడూ ఎదుగూ బొదుగూ వుండదు. ఆమాటకొస్తే నలభైయ్యో పడిలో మీ ఆయన కింకా ఆడవాళ్ళ స్నేహాలెందుకూ? ఏడుగురు పిల్లల తండ్రి కదా! మాధవన్నయ్య చూడు వదినె అంటే ఎంత ప్రేమగా వుంటాడు!' అన్నది సుమిత్ర గబగబ.

ఆమాటలూ నాలుగు అడిగేసి విమల ముఖంలోకి చూస్తూ కూర్చుంది. ఆమె ముఖంలో మారుతున్న రంగులుచూసి 'నన్ను అర్థంచేసుకో అక్కయ్యా! ఎవరి నుదుటి వ్రాలు ప్రకారం వాళ్ళ జీవితాలు జరిగి పోతాయని నమ్మి చీకటిని తిట్టుకుంటూ కూర్చునే రోజులుపోయాయి. ఎవరి బ్రతుకు బాటలు వాళ్ళు వేసుకుని సుఖంగా నడిచి గమ్యం చేరుకోవలసిన కాలంయిది. మన కోసం పూలబాటలువేసి ఎవరూ సిద్ధంగా వుంచరు. మనమార్గం కంటకావృతం చేయాలనీ ఎవరూ వాంఛించరు! ఒకవేళ అలా జరిగినా, మనం జాగ్రత్తగా వుండి మన బాటలో ముళ్ళని ఏరివేసుకుంటూ నడవడం నేర్చుకోవాలిగానీ, అవి పరచిన వాళ్ళని తిట్టుకుంటూ, విచారిస్తూ కూర్చో కూడదు. అది నా పద్ధతి—' అన్నది సుమిత్ర మళ్ళీ.



'నువ్వు చెప్పేది బాగానే వుంది—కానీ మీబావ నామాట లక్ష్య పెట్టరు—అసలు నన్నేది చెప్పనివ్వరు. ఇంట్లో ఒక్క క్షణం వుండరు—ఇల్లా వుంటూనే ఏడుగురు పిల్లల్ని కన్నందుకు సిగ్గుపడుతూ వుంటాను— అదే మా స్నేహం' అన్నది విమల, తడిసిన కంఠంతో ఆమె తెల్లని కళ్ళల్లో నీరు వెన్నెల్లో మెరిసింది.

'నువ్వాయనతో నవ్వుతూ, సరసంగా మాట్లాడి, ఆయన కిష్టమైన పనులు చేసి చూడు కొన్నాళ్ళు — అప్పుడు వింటాడు నీమాట! కొన్నాళ్ళు నీ కోపాన్ని, విసుగునీ జయించి, చాలా శాంతంగా వున్నట్టు నటించు. చివరికి అదే అర్థం అవుతుంది. అదే అలవాటు కూడా అవుతుంది నీకు!'

'నీ చేత పాఠాలు చెప్పించుకోవాల్సిన అగత్యం వచ్చింది నాకు!'

'చెప్పించుకోకపోతే మానుకో!' కోపంగా అనేసి కళ్ళు మూసుకుంది సుమిత్ర, ఇక మాట్లాడడం యిష్టం లేనట్టు. రాత్రి చాలాసేపటివరకూ నిద్దరాక మంచంమీద అటూ, ఇటూ పొర్లుతున్న విమలకేసి జాలిగా నవ్వుకుంది. కొందరు వయస్సు కనుగుణంగా పెరగరు వాళ్ళ ఆలోచనలు, భావాలూ, హృదయ స్పందన విస్తరించదు. మెదడులో నరాల చురుకుదనం తగ్గిపోతుంది వయస్సుతోపాటు!! ఇలాంటి వాళ్ళకి బోధించబోవడం తెలివి తక్కువ అనుకుంది సుమిత్ర.

(ఇంకా వుంది)

ఎన్. ఎల్. దేవి

శాంతికి లేఖ

ప్రియమైన శాంతి,

నీ జాబు చేరి చాలా రోజులైనది కాని వెంటనే వ్రాయలేక పోయాను మనశ్శాంతి లేక. ఇంటి విషయంలో మనశ్శాంతి బాగానే ఉంది కాని మన రాష్ట్రానికి పట్టిన దుస్థితి, దుర్దశ మూలాన్నే మన శ్శాంతి లేకుండా పోతోంది. ఏమని వ్రాయను? పాఠశాలలు, విద్యాబోధన, పరీక్షలు, పేపర్లు దిద్దడం, నూతన సంవత్సరం, నూతనోత్సాహం ఏది? పాఠశాలలు తెరిచాక మొదలవుతుంది పాత రొటీన్.

ఒక వైపు అతీతమైన ప్రకృతి శక్తులకు లొంగిపోయి ఆహుతి అయింది. పెనుగాలి, వర్షం, వరదలు బీభత్సం చేసేసినవి. ఎంతదారుణం? ఎంత ప్రాణధన నష్టాలు కలిగినవో మనం ఊహించవలెను.

మరొక వైపు రాజకీయ వర్గాలలో భిన్నాభిప్రాయాలేర్పడి రాష్ట్ర విచ్ఛిన్నతకు దారి తీస్తున్నవి. పాడిపంటలకు, సిరి సంపదలకు విశాలాంధ్రగా పేరెన్నిక గన్న దేశాన్ని చీలికలు వేయాలని ఒత్తిడి ఎక్కువ అయింది చీలికలు రావడమెంత సేపు? సమైక్యతే శ్రేయస్కరమని ఎందరు ఘోషిస్తున్నా, నివురుగప్పి రాజుకొని పొగలు గ్రక్కుతూ, మంటలను వ్యాపింపజేస్తోంది. దీన్ని ఆర్పడం దుస్సాధ్యంగా ఉంది.

పసిపాపల నుండి వయోవృద్ధుల వరకు సమ్మెలు, నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు సాగిస్తున్నారు ప్రభుత్వ ఆస్తిపాస్తుల కపారమైన నష్టం కలిగిస్తున్నారు. ప్రజలు భయాందోళనాపూరిత మనస్కులై తమ కార్యకలాపాలనేవిధంగా చేయగలరు? ఈ మధ్య పనిమీద బడికి పోవలసి వచ్చి బస్సు ఎక్కాను, ప్రాణాలు అరచేతితో పెట్టుకొని. కొంతదూరం వెళ్ళాక మా బస్సు మీద రాళ్ళ వర్షం కురిసింది. బస్సులో వాళ్ళకి రోడ్డుమీద పోయేవాళ్ళకి గాయాలు తగిలినవి. నేను మరి కొందరు ఎలా బ్రతికి బయట పడ్డామో ఆ భగవంతునికే తెలియాలి.

ఇల్లు కదలడానికే భయం. ఎంత దూరం నడచి వెళ్లగలం? మనలాంటి మధ్య తరగతి కుటుంబాల వాళ్ళం ఎంతకని రిక్షాల కివ్వగలం?


కళకళ్ళాడుచూ, కన్నుల పండుగగా తీర్చిదిద్దిన విశాలమైన పుర వీధులతో ముచ్చటైన కట్టడములతో, రమణీయమైన ఉద్యానవనములతో విద్యుత్కాంతిలో భాసిల్లు మన ఆంధ్రుల అందాల రాజధాని నేడు ఎలా ఉన్నదో తెలుసా? కళా విహీనంగా నిర్జీవ ప్రతిమలా ఉంది. రాళ్ళు, రప్పలు అసభ్య వ్రాతలు, గాజు పెంకులతో అశాంతితో పురవీధులున్నవి. ఎక్కడ చూసినా పోలీసు వాహనాలే. ఎటు వైపు వెళ్ళినా సైనిక శకటాలే. కర్ఫ్యూ రోజులలో నయితే నిర్మానుష్యం. నిశ్శబ్దం. ప్రకృతి రోదిస్తోందా అనిపించింది. అక్కడక్కడ కాల్పుల ధ్వని, ప్రక్క వీధిలో పదేళ్ల బాలుడు కాల్పుల కాహుతి అయ్యాడని కేకలు, బీభత్సం చెలరేగింది. దోపిడీలు, పగలు ప్రతీకారాలు ఇటువంటి పరిస్థితులలో మనశ్శాంతి దుర్లభం.

ప్రక్కింటి పిన్నిగారు తన ఒక్కగా నొక్క కుమారుని పైన భర్త పోయిన ప్పటి నుంచి ఎటువంటి ఆశలు పెట్టుకున్నారో నీకు తెలుసుకదా! ఫైనలియరని ఎంతగానో మురిసిపోయిందామె కాని ఏం లాభం? వ్యతిరేక భావాలతో విద్యార్థుల అలజడికి కారణభూతమైన కళాశాలలన్ని మూసివేయబడి నాలుగయిదు నెలలైంది. ఈ ఏడాదంతా వ్యర్థమే కదాని చింత విలపిస్తున్నదను కున్నావు. ఎదురింటి బామ్మగారు మనవడి చదువుకని కాపురం పెట్టింది. కళాశాలలు మూసివేసినా తన స్వగ్రామము పోలేక, ఇంటిపట్టున వుండని మనమడితో సతమతమవుతోంది. ఆమె ఎంతకట్టడి చేసినా వినక ఆ అబ్బాయి బయటికిపోయి తిరగడమే. ఓరోజు చెప్పి పెట్టి వెళ్ళిన మనమడి సంగతి పాపము ఆ బామ్మగారికి మర్నాటివరకు తెలియలేదు. రెండువర్గాల వారి కొట్లాటలో చిక్కుకొని హాస్పిటల్లో నున్నాడని తెలిసికొని ఎంత దుఃఖిస్తుందో ఆ ముసలామె.

ఇటువంటి పరిస్థితులలో మనశ్శాంతి ఎలా ఉంటుంది చెప్పు. పోనీ నీ వద్దకు వచ్చి ప్రశాంతంగా వుందామంటే రైళ్ళ మీద ప్రయాణాలు కూడా ప్రమాదంగా నున్నవి. ఏదో ఒక రైలుమార్గంలో ఏదో ఒక దుస్సంఘటన జరుగుతునే వుంటుంది కదా! భయం, భీతి, ఆందోళనలతో ప్రజ లెంత అశాంతితో జీవిస్తున్నారో ఊహించుటకు నలవికాదు.

త్వరలో శాంతిపూరితమైన మనస్సుతో శాంతిబద్ధమైన వాతావరణంలో నీవు తిరిగి వ్రాస్తావని ఆశిస్తూ ముగిస్తున్నాను. నీ శాంతి వచనములతోగూడిన లేఖ నందుకొని మనశ్శాంతిని పొందగలనను ఆశతో వేచి ఉంటాను. నీ ప్రియమైన

ప్రశాంతిదేవి





తరంగాలూ అంతరంగాలూ

మునిగొండ వీరభద్రయ్య

'డాక్టర్! ఈ బాడీ ఎంతో ఫ్రెష్‌గా వుందే! హాస్పిటల్‌నుంచి వచ్చిన శవాల్ని డిసెక్ట్ చేయడానికసలు ఉత్సాహమే రాదు. ఇటువంటి శవాలు ఓ నాలుగు వచ్చినా మెడిసిన్ ఫస్ట్‌క్లాసులో పాసు కాము!' అంటున్నది హరిప్రియ ఎనాటమీ లెక్చరర్‌తో!

'ఈ శవం సెంట్రల్‌జైలు నుంచి వచ్చింది హరిప్రియా! అందుకనే ఈ బాడీ ఇంత ఆరోగ్యంగా వుంది' అన్నాడు ఎనాటమీ లెక్చరర్.

'పాపం ఇంత ఆరోగ్యకరమైన శరీర ముండీ కూడా ఎందుకు చచ్చి పోయాడో' హరిప్రియ ఆపరేటన్‌ని సరిచేసికుంటూ అన్నది. అంతలో అప్పుడే వచ్చిన సహ విద్యార్థి వరప్రసాద్ ఆ శవాన్ని ఆశ్చర్యంగా చూస్తూ నిలబడడం చూచి హరిప్రియ—

'ఏం ప్రసాద్! ఏం చూస్తున్నావు? నువ్వూ నాలాగే ఇంత ఆరోగ్యమైన శరీరం ప్రాణాలెలా వదిలిందని, చూస్తున్నావా?'

'లేదు హరీ! ఈ శరీరం ఎవరిదో నీకింకా జ్ఞాపకం రాలేదా?' దగ్గరికి వస్తూ అన్నాడతను.

హరిప్రియ ఆ శవాన్ని పరీక్షగా చూసింది! వెంట్రుకలు లేని ఆ శవం తల మీద వెంట్రుకల్ని ఊహించుకొన్నది. ఆ శరీరంమీద దుస్తుల్ని ఊహించుకొంది. వెంటనే ఆమెకొక్కక్షణం గుండె ఆగి పోయింది...

అతను?

'ఏకాంతంగా?'

*　　　*　　　*

ఆవేళ హరిప్రియా వరప్రసాదూ గదిలో మంచి హార్ట్ స్పెషలిస్టుల్ని గురించి చర్చించుతూ ఇంటిముందరి కాంపౌండ్‌లోకి వచ్చి లాన్‌లో కూర్చున్నారు.

'ఏమో ప్రసాద్! ఆలోచిస్తుంటే నాకీ శరీరశాస్త్రంమీద నమ్మకం పోతోంది. హృదయం సరిగావుండే హృద్రోగం పాలయిన వాళ్లు కూడా వున్నారు!'

'అంతమాత్రంలో శరీరశాస్త్రం అవిశ్వసనీయం కాదు హరీ! మానసిక ఆరోగ్యం శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుందన్న విషయాన్నికూడా ఎవరూ కాదనలేరు.'

అంతలో కాంపౌండ్‌లోకి ఓ ఇద్దరు యువకులు ఒకరి వెనుకన ఒకరు పరుగెత్తుకుంటూ వచ్చారు. ముందువచ్చిన యువకుణ్ని వెనుకవచ్చిన యువకుడు పట్టుకొని వంచి అతనివీపుమీద గట్టిగా పాలుగు ప్రహారాలు వేశాడు.

వరప్రసాద్ గబగబా లేచి వాళ్లిద్దర్నీ విడిపించాడు. దెబ్బలుతిన్న యువకుడు లేచి తిట్టుకొంటూ బైటకు వెళ్లిపోయాడు.

'ఏమిటోయ్! ఎంత కోపమైతేమాత్రం పశువుల్లాగా కొట్టుకోవడమేమిటి?' మిగిలి వున్నవాణ్ణి అడిగాడు ప్రసాద్.

'మీదాకా వస్తేనే కాని తెలియదు సార్!' అంటూ ఆ వ్యక్తి సమీపంలో హరిప్రియ వుండడం గమనించి మాట్లాడ్డం ఆపేశాడు.

'ఏం జరిగిందసలు?' హరిప్రియే ప్రశ్నించింది.

'మీవంటి మర్యాదస్తులు వినకూడని కథలే అమ్మా!' అతని కంఠంలోంచి దుఃఖం తొంగి చూస్తోంది.

అంతలో హరిప్రియ తండ్రి డాక్టర్ రమణారావుగారు కారులోంచి దిగి వాళ్ల వైపే రావడంతో ఆ వ్యక్తి వెళ్లిపోయాడు.

'అల్లుడు ఉత్తరం వ్రాశాడు హరీ' అంటూ ఆయన ఓ కవర్ని కూతురి చేతిలోవుంచి వరప్రసాద్‌ని పలుకరించి లోపలికి వెళ్లిపోయాడు.

'ఒక్క నిముషం ప్రసాద్! ఈ వుత్తరం చదివి మాట్లాడ్తాను' అంటూ కవర్ని చింపి చదవటం మొదలెట్టింది హరిప్రియ. ఆమె మొహం గంభీరంగా మారిపోయింది. ఆమె కళ్లు ఆ ఉత్తరంలోని అక్షరాల్ని గుచ్చి గుచ్చి చదువుతున్నవి. ఉత్తరం చదవడం అయిపోగానే ఆమె కళ్లెత్తింది. వరప్రసాద్ ఆమెనే విచిత్రంగా చూస్తున్నాడు.

'ఏమిటి ప్రసాద్! చూస్తున్నావు?'

'నువ్వు ఇండియాలోనే వున్నావా? లేక నీవారితో పాటు అమెరికాకే వెళ్లిపోయావా?' అని!

'నిజమే ప్రసాద్! ఆయన వుత్తరం చదువుతున్నప్పుడు అక్కడే వున్నాననిపించింది.'

'ఏమని వ్రాశాడేమిటి మీ శ్రీవారు?' కుతూహలంగా అడిగాడు వరప్రసాద్.

'అక్కడ స్త్రీ పురుషులు ఎంతో స్వేచ్ఛగా తిరుగుతారనీ, స్త్రీ పురుష సంబంధాల్లో మనకు విధించివున్న నియమ నిబంధనల్ని ఆ సమాజం విధించలేదనీ అందుకనే ఆ సమాజం సుఖపడ్తోందనీ, వ్రాశాడాయన.' గంభీరంగా అన్నదామె.

'ఐతే మీ ఆయనా ఆ స్వేచ్ఛలో పడిపోయాడని విచారిస్తున్నావా హరీ,' నవ్వుతూ అడిగాడు వరప్రసాద్.

సమాధానం చెప్పకుండా హరిప్రియ ఆకాశాన్ని చూస్తూ వుండి పోయింది. సూర్యుడప్పుడే అస్తమిస్తున్నాడు. మబ్బుల తునకల మీద ఎర్రరంగు హత్య చేయబడ్డ ఆకాశం శవంలోంచి చించిన మాంస ఖండాల్లా మారిపోయినవి.

పక్షులన్నీ స్వేచ్ఛావిహారాన్ని ముగించుకొని రొద చేస్తూ గూళ్లకి చేరుతున్నవి.

'నేను వెళ్లొస్తాను హరీ!' అంటూ లేచాడు వరప్రసాద్.

'అలాగే ప్రసాద్!'

వరప్రసాద్ వెళ్లిపోయాడు. హరిప్రియ ఆకాశాన్ని చూస్తూ ఊహాలోకాల్లో అమెరికాకి వెళ్లిపోయింది......

నిజంగా అమెరికాలో అలాంటి జీవితం వుందా? నిజమే కావచ్చును. అలాంటి జీవితంలో తప్పేముంది? స్వేచ్ఛా ప్రణయంలో ఒకవేళ ఏదైనావుంటే అది సుఖమే! తనభర్త అమెరికాలో ఎందరెందరు ఆడపిల్లలతో తిరుగుతున్నాడో...! ఈర్ష్యతో హరిప్రియ కదిలిపోయింది. తానెంత దురదృష్టవంతురాలో!

చీకటి పడింది. చలిగాలి మొదలయింది. ఇంతలో హరిప్రియ తండ్రి వచ్చి 'ఒక్కతివే చీకట్లో కూర్చున్నావేమమ్మా!' అనడంతో హరిప్రియ లేచి ఇంట్లోకి వెళ్లింది.

హరిప్రియ భోజనంచేసి లైటార్పి బెడ్‌మీద పడుకొంది. ఆమెకి ఆ సాయంకాలం దృశ్యం జ్ఞాపకం వచ్చింది. ఆ యువకుండెందుకతణ్ని కొట్టాడు? తను కారణమడిగితే— అది మీ లాంటి మర్యాదస్తులు వినగూడని కథలే అమ్మా— అని ఎందుకు చెప్పాడతను? పేదవాడి జేబుకి ధనం దూరమయినట్లుగా ఆరాత్రి హరిప్రియకంటికి నిద్ర దూరమయింది.

మర్యాదస్తులు అనబడే తమ వర్గంలో మాత్రం వినగూడని కథలెన్ని జరగడం లేదు! ఈ వినకూడని కథలే ప్రపంచంలో ఎక్కువగా జరుగుతూ వినదగిన కథలే తక్కువగా జరుగుతవేమో? అందుకే అన్ని భాషల్లోని కాల్పనిక సాహిత్యాల్లోనూ మర్యాద తప్పిన పాత్రలే నాయకత్వం వహిస్తున్నవేమో?

తన భర్త ఆ గంధర్వ లోకంలో ఒక్క వైరాగ్యంతో వుంటాడని తానెలా నమ్మగలదు?

హరిప్రియకి అసూయతో తల బద్దలౌతోంది. క్రమంగా తెల్లవారుఝామున హరిప్రియ నిద్రలోకి జారింది.

ఇది జరిగిన కొన్నాళ్లకి హరిప్రియా వరప్రసాదూ కలిసి కారులో ఊరవతలికి షికారుకెళ్లారు. ఒక చెరువుకట్టదగ్గర దిగి వాళ్లిద్దరూ చెరువుగట్టుమీద కూర్చున్నారు. దూరంగా దిగువన గొర్రెల కాపరి ఒకడు గొర్రెల్ని అదిలిస్తున్నాడు. పడమట సూర్యుడు మండుతున్న ఇనుపగోళంగా మారి చల్లారిన చెరువులోని నీళ్లని వేడి చేయడానికేమో నన్నట్లుగా నీళ్లల్లోపడి పోతున్నాడు!

'హరీ!' వరప్రసాద్ నెమ్మదిగా పిల్చాడు. హరిప్రియ వరాసంగా ఎగిరిపోతున్న పక్షుల్ని చూస్తోంది. చలిగాలి వీస్తోంది.

వరప్రసాద్ చేయి హరిప్రియ ఒళ్లో వాలింది. అతని స్పర్శ ఆమెకి అలవాటే అయినా ఈసారి ఎందుకో అతని స్పర్శ ఆమెని కదిలించివేసింది. ఆ స్పర్శాను భూతిని గమనించనేలేదన్నట్లుగా హరి

ప్రియ నిగ్రహంతో అన్నది.

'ఈ చెరువులో లేస్తున్న చిరు తరంగాల్ని చూడు ప్రసాద్! మెల్లిగా వీచినగాలి ఒకేఒక్క తరంగాన్ని సృష్టిస్తుంది. కాని ఆ ఒక్క తరంగమే అనేక తరంగాల సృష్టికి కారణమై చెరువులోని నిశ్చలత్వాన్ని హరించి పారేస్తుంది.' గంభీరంగా అన్నది హరిప్రియ

'నిజమే! కాని ఆ తరంగాలు లేకుండా వుండే నిశ్చలజలంతో ఈ చెరువుకి శోభ వస్తుందంటావా హరీ!'

'ఈ నాలుగు కట్టల్ని తెంపి అవతల్కి పడనంతకాలమూ ఈ చిన్ని అలలవల్ల శోభ కల్గుతుంది ప్రసాద్!'

'కాని ఒక్కొక్కప్పుడు ఈ చెరువులోని నీరు బైటకు పోవడమే మంచిదేమో హరీ! అలాంటి వీలే లేకపోతే గట్లు తెగి ఈ చెరువే మిగల్దేమో!' అన్నాడు వరప్రసాద్.

హరిప్రియ మౌనంగా చెరువువైపుకి చూస్తోంది. నీళ్ళల్లో నీటిపాములు ఈదుతూ అస్తమయ సూర్యుని కిరణాల వెలుతుర్లో సుందరంగా వెలిగిపోతున్నవి.

'ఆ నీటి పాముల్ని చూడు ప్రసాద్!'

'ఏముంది హరి వాటిల్లో.'

'ఇవే నీటిపాములకి విషముంటే మన మింత సౌందర్యదృష్టితో వాటిని చూడ గలమా?—అని ఆలోచిస్తున్నాను ప్రసాద్!'

'దానికీ దీనికీ పోల్తమిటి హరిప్రియా!'

'శత్రువుని కాటెయ్యాలని పాముకుండే మనస్తత్వమే మనిషికి వున్నదేమో ప్రసాద్! స్త్రీ తన భర్తకి చుట్టూతా ఒక కోట కడ్తుంది. పురుషుడు తన భార్య చుట్టూతా అలాంటిదే ఒక కోట కడ్తాడు. వాటితో...' ఆమె ఆపైన చెప్పలేదు! ప్రసాద్ హరిప్రియకి ఇంకా దగ్గరైనాడు. ఆమె చేతుల్ని తన చేతుల్లో బిగించాడు!

దాన్తో హరిప్రియ గభాల్న లేచి నిలబడి—

'ఇంక వెళ్దాం ప్రసాద్!' అంటూ కారు వైపుకి నడిచింది!

వరప్రసాద్ ఆశ్చర్యంతో లేచి ఆమెని అనుసరించాడు. కారుని నడుపుతూ హరిప్రియ మనస్సులో అనుకొన్నది — చెరువు లోని నీళ్ళని చెరువులోనే వుంచేసిందేం తాను?! ప్రసాద్ స్పర్శలోని సుఖాన్ని అను భవించకుండా తానెందుకు గృహోన్ముఖి

తరంగాలూ ...

మవుతోంది? పిరికితనమా? లేక హృద యంలోని పాపభీతి తననిలా తరిమివేస్తు న్నదేమో? హృదయంలోని ఖాళీ స్థలం వైశాల్యం ఒక్క చదరపుటంగుళమైనా లేదే! ఆ చిన్న స్థలంలో ఈ పాప పుణ్యా లెక్కడ దాక్కుంటున్నవి? అవి వచ్చే జన్మకి కూడా వెన్నంటి వస్తవని ఈ మతాలు జనానికెందుకు అబద్ధాలు చెప్తున్నవి? సుఖాన్ని తిరస్కరింపజేసి ఈ మతాలు మానవుల జీవితాల్ని ఎందుకు దౌర్భాగ్య జీవితాలుగా మారుస్తున్నవి? ఇవేళ్టినుంచి తాను...'

'హరీ! కాదావు!' అని ఇంతలో వర ప్రసాద్ బిగ్గరగా కేక వేశాడు. ఆలోచన్ల నుంచి ఈ లోకంలోకి వచ్చి హరిప్రియ బ్రేక్‌వేసి కారాపి క్రిందికి దిగింది. ఒక వ్యక్తి కారు కెదురుగా వచ్చాడు. క్షణంలో ప్రమాదం తప్పింది! అయినా ఆ వ్యక్తి మోకాలికి కారు ముందుభాగం తగిలి కొంత రక్తస్రావం అవుతున్నది. వరప్రసాద్ సాయంతో ఆ వ్యక్తిని లేవదీసింది హరి ప్రియ.


అతను ?

'ఆనాడు తమ కాంపౌండ్‌లోకి పరుగెత్తు కుంటూవచ్చి మరో యువకుణ్ణి కొట్టిన వాడు!' హరిప్రియ అతణ్ణి తేరపార జూస్తూ—

'కారుక్రింద పడాలని ఎందుకోయ్ ప్రయత్నం చేశావ్?'

'నన్ను చావనీయకుండా ఎందుకమ్మా దయదల్చారు' జాలిగా అడిగాడా యువకుడు.

'కార్లోకూర్చుందాం పద'అంటూ అతణ్ణి వాళ్ళిద్దరూ కార్లోకూర్చోబెట్టి ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌తీసి అతని మోకాలికి కట్టుకట్టారు.



కట్టు కడ్తున్నప్పుడడిగాడు వరప్రసాద్.

'నీ పేరేమిటోయ్!'

'చంద్రయ్య బాబూ!'

'జీవితంమీద ఎందుకు నీకీ విరక్తి?'

'ఈ బండిని లాగడానికిప్పుడు రెండో ఎద్దు సాయం లేదు బాబూ' అతని కంఠంలో తీరని వ్యథ ధ్వనించింది.

'భార్య చచ్చిపోయిందా?'

'లేదండీ! అది చచ్చినా బాగుండేది! అది బ్రతికే నన్ను ప్రతిక్షణమూ చంపు తోంది.'

వరప్రసాద్ ఆపైన చంద్రయ్యని ఇంకేమీ అడగలేదు. కారు నడుపుతూ వెనక్కి తిరిగి అడిగింది హరిప్రియ.

'మీ ఇల్లెక్కడుంది చంద్రయ్యా!'

'మా బస్తీదాకా ఎందుకు లెండమ్మా! ఇక్కడే ఎక్కడైనా ఆపండి.' అన్నాడు చంద్రయ్య వినయంగా.

'ఏదేమిటోయ్! రేపు పొద్దున మళ్ళీ వచ్చి కట్టుకట్టొద్దూ? నువ్వు చూపిం చకపోతే మీ ఇల్లెలా తెలుస్తుంది!' అన్నా దామె.

'ఎంతో దయుగలవాళ్లు తల్లీ మీరు!' గాద్గద్యంతో అన్నాడు చంద్రయ్య. అతను చూపించిన గుడిసెముందు కారాగింది. హరి ప్రియా వరప్రసాదూ అతణ్ణి చెరోవేపు పట్టుకొని గుడిసెలోపలి కుక్కి మంచంమీద పడుకో బెట్టారు.

'నీ భార్యని పిలువు చంద్రయ్యా! నీకెట్లా సేవ చేయాలో చెప్తాము.' అన్నది హరిప్రియ.

'నాకంత అదృష్టముండదులే అమ్మా' అన్నాడు చంద్రయ్య ఆ మాటలకి బాధగా.

హరిప్రియా వరప్రసాదూ ఇళ్ళకు వెళ్ళి తిరిగి మర్నాడు వచ్చారు. అప్పుడు కూడా ఆ గుడిసెలో చంద్రయ్య తప్ప నెవ్వరూ లేరు. అతని జీవితంలోని అపశృతి కొంచెం కొంచెం అర్థమవౌతోంది వాళ్లకి.

'చంద్రయ్యా! ఎలా వుంది నొప్పి.' హరిప్రియ అడిగింది.

'చాలా నొప్పిగా వుందమ్మా! రాత్రల్లా కాలు ఒకటే తీపు!'

అంతలో ఎవరో స్త్రీ లోపలికి వచ్చింది. ఆమె బహుశః చంద్రయ్య భార్య అయి వుంటుందనుకొన్నది హరిప్రియ. ఆమె నిజంగానే చంద్రయ్య భార్య! కాని

డు పిశ్శాచ్వరితోటే మాట్లాడలేదు.
చంద్రయ్య ఆమెని చూసికూడా చూడ
నట్లు ప్రవర్తించాడు!

'రాత్రల్లా నిద్ర లేదమ్మా! నిద్ర రావడానికేదైనా మందివ్వండి' అన్నాడు.

'అలాగే చంద్రయ్యా!' అంటూ కొందు మాత్రలిచ్చి హరిప్రియ వరప్రసాద్‌తో బైలుదేరింది.

ఆ మర్నాడు సాయంకాలం హరిప్రియా వరప్రసాదూ మళ్ళీ చంద్రయ్య గుడిసెకి వచ్చారు. నిజానికి హరిప్రియకి అతనికి ఏరకంగానూ స్నేహం లేకపోయినా ప్రతి మనిషికీ అవతలి మనిషి జీవిత రహస్యాలు తెలుసుకోవాలని వుండే ప్రబలమైన కోరికే ఆమెలోనూ వుండడంచేతా, చంద్రయ్య జీవితంలోని అసంతృప్తికి హేతువుని తెలుసుకోవాలని ఆమెకి గట్టిగాఅనిపించడం చేతా, అన్నింటికి మించి చంద్రయ్య ఆమె కారు కిందే పడడమూ ఆమెని ప్రతి రోజూ అతని ఇంటికి వెళ్ళేట్లుగా చేసినవి — అంత బలంగానూ మిసమిసలాడే ఆరోగ్యకరమైన శరీరంతోనూ వుండే చంద్రయ్య ఆవేళ బాగా నీరసపడిపోయాడు —

'రాత్రి మాత్రలేసుకొన్నా నిద్రపట్టలేదమ్మా'

'ఇవేళ వస్తుందిలే' అంటూ వేరే

తొలంగాలుగా ...

మాత్రలిచ్చి బైటకు వచ్చారు హరిప్రియా వరప్రసాదూ. చంద్రయ్య వాళ్ళిద్దర్నీ ఎంతో కృతజ్ఞతతో చూశాడు. కాని బైట నిల్చుని వున్న అతని భార్య మాత్రం ఒక్క మాటైనా పల్కలేదు!

అక్కణ్ణించి వరప్రసాద్‌తో సినిమాకి వెళ్ళింది హరిప్రియ. రికార్డుల సంగీతం నెమ్మదిగా మోగుతుండగా హరిప్రియ అన్నది.

'చంద్రయ్య పెళ్ళాం అన్యాయంగా ప్రవర్తిస్తోంది.'

'ఆమెని విడిచేసి మరొకర్ని చేసికొంటే పీడాపోతుంది కదా!' అన్నాడు వరప్రసాద్.

హరిప్రియ మౌనంగా వుండిపోయింది — విడవడం అంత తేలికైన విషయమా? చంద్రయ్యకి భార్యమీద ప్రేమ వుందేమో? ఆమె ఇతణ్ణి ప్రేమించడం లేదేమో? అలాంటప్పుడు పురుషుని హృదయంలో ఎంతటి అసూయ చోటు చేసికొంటుంది. భర్తని అలా బాధపెట్టి తాను సుఖపడే దేముంది గనుక! —

సినిమా ముగిసింది. కారులోని వెచ్చదనంతో బైటి చలిగాలి యుద్ధంచేసి అడపాదడపా జయిస్తోంది. కారు నెమ్మదిగా వరప్రసాద్ రూమ్ ముందరికి వచ్చింది. కారునాపి అతనికి గుడ్‌బై చెప్పింది హరిప్రియ.

'లోపలికోసారి వచ్చిపో హరీ!' అన్నాడతను.

'ఇంత రాత్రివేళ ఎందుకు? పైగా నిద్రవస్తోంది' అన్నది హరిప్రియ.

'నెస్‌కఫ్ కలిపి ఇస్తాను పద హరీ!'

అతని బలవంతానికి హరిప్రియ కారు దిగి అతనిగదిలోకి ప్రవేశించింది. అతను లోపలికివెళ్ళి రెండుకప్పులతో నెస్‌కఫ్ కలిపి తెచ్చాడు. ఓ కప్పు ఆమెచేతికిచ్చాడు! ఆమె స్పర్శకి అతనినరాలు ఉద్రేకం వుంచు కున్నవి. అతను కాఫీ తాగుతూ ఆమెనే చూస్తున్నాడు. అది గమనించి హరిప్రియా అతని కళ్ళల్లోకి చూసింది. అతని కళ్ళల్లో భయంకరమైన ఆకలి కన్పించిందామెకి! ఆ కళ్ళల్లో...

ఆకలి తీర్చుకోవడానికి హత్యలైనా చేయగలవాడి భావం! ... కన్పించిందామెకి. అయినా అతన్ని చూస్తుంటే ఎందుకో ఆమెకి భయం కలుగలేదు. బహుశః ఆమె కళ్ళూ అతనికి అలాగే కన్పించినవేమో!

'హరీ!' అతనికంఠం ఏదో మత్తుతో నిండివుంది. అతని శరీరం ఆమెని సమీపించి ఆమెని గట్టిగా చుట్టేసింది. 'హరీ!' అతని కంఠంలో చేదుకలిసిన మామిడిపండు రుచుంది.


అతని పరిష్వంగంలో ఆమెకి ఊపిరాడడంలేదు. అతని పెదాలవేడికి ఆమె చెక్కిళ్ళు కాలిపోతున్నవి. అతని చైతన్యం ముందు ఆమె జడపదార్థమయిపోయిందా?

అంతలో ఏదో గుర్తుకొచ్చి ఆమె తన బలమంతా ఉపయోగించి అతణ్ణి తోసేసింది.

'ఏమిటి హరీ!' వెనక్కి జరిగిన వరప్రసాద్ అడిగాడు ఆదోలా!

'గుడ్‌బై!' గంభీరంగా అంటూ హరిప్రియ బైటకు వెళ్ళిపోయింది. అతనంతచేసినా ఆమెకి అతనిమీద అణుమాత్రమైనా కోపం రానిమాట వాస్తవం! తనని అతనలా ఎందుకు దగ్గరికి తీసికొన్నాడు! తీసికోగలిగాడు! తన మనస్సులో సమ్మతి లేకపోతే ఏ మొగాడైనా అంతటిధైర్యం ఎలా చూపగలడు? అందుకే అతనివేళ అంత ధైర్యం చూపించాడు! పాపం! తన ఆకస్మిక తిరస్కారానికి అతనెంతబాధ పడ్డాడో!

అంతలో ఆమెకి అమెరికా వెళ్ళిన



భర్త గుర్తుకొచ్చాడు. అతని స్మృతితో హరిప్రియ ఉక్కిరి బిక్కిరై పోయింది. ఇదేమిటి? తానిలా అయిపోతోంది! తన మనస్సు స్వాధీనం తప్పుతోందేం? పవిత్రత తనని దినదినమూ అడుగంటి పోతోందేం? ఊహుం. తానేం తప్పు చేస్తోంది. ఇవేళ వరప్రసాద్ ని తిరస్కరించలేదూ తాను! పాపం! రేపతణ్ణి ఓదార్చాలి.

మర్నాడు ఆదివారం. హరిప్రియ అతని ఇంటికి వెళ్ళింది. కాని అతని గదికి తాళం వుంది! చంద్రయ్య గుడిసెకి వెళ్ళి అతన్ని చూసి వద్దామని అనుకొని బస్తీకి కారు మళ్ళించింది హరిప్రియ.

తెల్లని మబ్బుల్లోంచి సూర్యుడు వెలుతురు చిమ్ముతున్నాడు. నీలి ఆకాశం, తెల్లని మబ్బులూ ప్రకృతిని సుందరంగా మారుస్తున్నవి.

దూరం నించే చంద్రయ్య ఇంటి ముందు జనం మూగి వుండడం గమనించిన హరిప్రియకి గుండె గతుక్కుమన్నది. అనుభవంలేని తన వైద్యం వికటించి అతని గాయం వల్ల టెటానస్ వచ్చి, చంద్రయ్యకేమీ ప్రమాదం వాటిల్లలేదు కదా!—కారాపి గబగబా హరిప్రియ గుంపుని తొలగించుకొంటూ లోపలికి వెళ్ళింది.

అక్కడి దృశ్యం హరిప్రియని ఒక్క క్షణం కంపింప చేసింది.

చంద్రయ్యకి చుట్టూతా ఐదుగురు పోలీసులున్నారు! గుడిసెలో మూలన ఒక శవం పడివుంది. ఆ శవం గుండెమీద రక్తం మడుగు వుంది. ఆ శవం కాళ్ళమీద చంద్రయ్యభార్య పడిపోయి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఆ శవం ఇంతకుముందు హరిప్రియచూసిన మనిషిదే! ఆనాడు తన కాంపౌండ్ లో అతన్నే చంద్రయ్య కొట్టేడు!

హరిప్రియనిచూసి చంద్రయ్య వెర్రి నవ్వు నవ్వాడు!

అంత ప్రమాదం వాటిల్లినా చంద్రయ్య ముఖంలో ఎన్నడూ రాని నవ్వు రావడంతో హరిప్రియకి జీవితమర్థమయినట్లనిపించింది.

చంద్రయ్య ఎవ్వరితోటీ అబద్ధమాడలేదు. తన భార్యప్రియుణ్ణి తానే హత్య చేసినట్లు ఒప్పుకొన్నాడతను!

కొర్పు అతనికి యావజ్జీవశిక్ష దుకోంది.

ఆనాడు హారిప్రియా కోర్టుకి వెళ్ళింది. శిక్ష విధించిన తర్వాత చంద్రయ్యని కోర్టు వరండాలో కలిసింది హారిప్రియ!

అతనెంతో విచారగ్రస్తుడై వున్నాడు!

హారిప్రియ కళ్ళల్లో నీళ్ళు తిరిగినవి!

'చంద్రయ్యా! అప్పీలు చేసుకో!' అన్నది.

అతను బాధగా నవ్వాడు.

'చంద్రయ్యా!'

'ఏమిటమ్మా?'

'బాధ పడుతున్నావా?'

'ఏం లేదు కాని దాని మనస్సు పొందలేక పోయినందుకు గుండె బరువౌతోందమ్మా! ఉరిశిక్ష నాకు విధించినా అది పశ్చాత్తాపంతో నా కళ్ళమీద పడే బొట్లతో ఒక్క జీవితం కాదు! ఏడు జీవితాలు గడిపేస్తాను!'

పోలీసులతో జైలుకి వెళ్ళిపోయాడు చంద్రయ్య. హారిప్రియ బాధగా ఇంటికి మళ్ళింది.

ఆనాడు ఏదో ఒక పుస్తకాన్ని వరప్రసాద్‌కివ్వాలని అతని గదికి వెళ్ళింది హారిప్రియ.

వరప్రసాద్ ముసుగులో పడుకొని వున్నాడు. జ్వరం వచ్చింది! రెండు రోజుల్నుంచి గదిలోనే వుంటున్నాడు! అతని పచ్చని గడ్డం పెరుగుతోంది!

'నీ పుస్తకం తీసుకోవాలని వచ్చాను ప్రసాద్' అతను నవ్వుతూ ఆమె కళ్ళలోకి చూస్తూ ఆ పుస్తకాన్ని తీసుకొని మీద పెట్టాడు. హారిప్రియ కూడా మంచం మీదే కూర్చుంది. జ్వరగ్రస్తుడి స్పర్శకి థర్మామీటర్‌లోని పాదరసంలా వరప్రసాద్ ఆమె సాన్నిధ్యంతో ఉద్రిక్తుడై నాడు. అతని కళ్ళల్లోని ఆకలి రెట్టింపయింది. ఒక క్షణం ఆవేశంలో అతను హారిప్రియని కౌగిలించుకున్నాడు.

'ప్రసాద్! నన్ను వదులు!' కఠినంగా అన్నది హారిప్రియ.

అతను వదల్లేదు. అర్థం లేని మాటలో గొణుగుతూ తన పట్టు ఇంకా బిగించాడు వరప్రసాద్!

'నీకే చెబుతున్నాను ప్రసాద్! నన్ను వదులు!' ఇంకా దృఢంగా — రెట్టింపు కాఠిన్యంతో అన్నది. హారిప్రియ ... తాను

తరంగాలా ...

లోపల రగులుతుండే కరిగిపోతున్న సంగతి ప్రసాద్ గమనించలేదు — జడత్వం పొందిన సూర్యకిరణ తీక్షణతకి కరిగి జారిపోయే హిమఖండంలా మారిన అతను ఆమెని వదిలేశాడు!

'దీన్లో తప్పేముంది హారీ!'

'మరి దీన్లో ఏముంది ప్రసాద్!' గంభీరంగా అడిగింది హారిప్రియ.

'సుఖం!' అన్నాడు వరప్రసాద్.

'ఈర్ష్యాద్వేషాలు చుట్టూ ముట్టుకొని వున్న సుఖం నా కక్కర్లేదు ప్రసాద్.'

'నమీద నాకెలాంటి ఈర్ష్య లేదు హారీ!'

'మన సుఖాన్ని ద్వేషించేవాళ్ళుండగా నేను సుఖపడలేను ప్రసాద్!'

గబాల్న హారిప్రియ అవతలికి పరుగెత్తి ఇంటికి వెళ్ళిపోయింది.

ఇది జరిగిన మూడోనాళ్ళకే చంద్రయ్య శవం ఏనాటమీ హాల్లో ప్రత్యక్షం!

* * *

చంద్రయ్యని గుర్తించిన హారిప్రియ మరిల్‌ని డిసెక్ట్ చేయడానికి బదులు చంద్రయ్య గుండెల్ని చీల్చింది!

'ఆవేళ అక్కడకాదు డిసెక్షన్' వరప్రసాద్ అన్నాడు.

'తెలుసు.'

'తెలిసే ఎందుకు ఛెస్ట్‌ని చీలుస్తున్నావ్! అక్కడ నువ్విదివరకు చెప్పిన ఈర్ష్యాద్వేషాలేం కన్పించవు మరి!' నవ్వుతూ అన్నాడు.

'అతణ్ణి మోసగించిన భార్యమీద అతనికి ఉండే ప్రేమ బహుశః కన్పించ వచ్చునని!'



భావ గర్వితంగా అన్నది హారిప్రియ.

'మెడికల్ స్టూడెంట్‌వి! నీలాంటి వాళ్ళకి సెంటిమెంట్స్ వుండడం బాగుండలేదు హారీ!' ఆమె మాటల్ని అర్థం వేసికొంటూ అన్నాడతను.

'మీ లాంటి వైద్య విద్యార్థులకి ఈ ఎముకలగూడు శరీర శాస్త్రాన్ని బోధిస్తుంది. కాని నాదే గూటిలో వుండి పోయిన వెలుగు సాంఘిక శాస్త్రాన్ని బోధించింది. నిజానికి తనని చెప్పింది. ప్రేమని నేర్పింది' అన్నది హారిప్రియ.

'దానితోపాటుగా నిన్నో ఆడ సన్యాసిని చేసింది కూడా!' అన్నాడు వరప్రసాద్.

ఆమాటలు హారిప్రియ గుండెలో బాకుల్లా దిగినవి ... కాని తాను దిగమింగుతూ అతనో నవ్వకుండా ఉండలేదు! తనజీవితాన్ని తాను మోసగించలేదు! హృదయంలోని కోర్కెల్ని అణచలేదు; తాత్కాలిక శక్తితో మంచిని చెడుగా, చెడుని మంచిగానూ చిత్రించవచ్చును. కాని అసలైనది ..హృదయ సత్యమంటూ ఒకటి వుంటుంది సాంఘిక నియమాలకన్నా అది 'స్మితమైనది' వరప్రసాద్ అన్నట్లుగా తాను నిజంగానే సన్యాసి అయి పోతోందా?


కాదు! కాకూడదు! జన్మ జన్మలకి తనకందంటే ఇష్టంలేదు!

మరి???

అతనన్నట్లుగా తాను సెంటిమెంటల్ వ్యక్తి కావచ్చును భర్తని మోసగిస్తున్నాననే భావంతో సుఖపడలేని స్త్రీ కావచ్చును తాను.


అలవాటుగావున్న సంప్రదాయాలు తన సంసారాన బీజప్రాయంగా వుండి తన మనస్సులోని విప్లవశక్తిని అణచివేస్తుండవచ్చును. చెరువులోంచి నీరు గట్లు తెంపుకొని బైటకు పారిపోతుంటే కొందరికి అందంగానే వుండవచ్చును. తనకీ ఊహలో అందంగానే కన్పిస్తోంది. కాని నిజంగా అదే జరిగినప్పుడు దానిలోని సౌందర్యాన్ని తాను చూడగలదా? పట్టెది! తాను పిరికిది! ఆమెని చూస్తూ చిరునవ్వుతో వరప్రసాద్ బైటకు వెళ్ళిపోయాడు.

'ఓహ్! అతని నవ్వెంత చక్కగా వుంది!' ఆ మర్నాటి నుంచి హారిప్రియ మెడిసిన్ చదవడం మానేసింది! ●



C I B A COSMETICS

అజిత్ స్నేహితుల పట్ల దయగా, ఉదారముగా
ఉంటారు. అయినా
వారందరూ ఆయన్ని దూరము
చేసేరు.
ఎందువలన?
కారణము, ఆయన శ్వాస చెడు వాసన వేయడమేను.



బినాకా గ్రీన్‌లో ప్రకృతిసిద్ధమైన
దుర్గంధ నివారిణి అగు క్లోరోఫిల్ ఉంది.
అది మీ శ్వాసను రోజంతా తాజాగా,
కమ్మగా ఉంచుతుంది.

mcm/ciba/284

వెలుగు నీడలు

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

సీరియల్



జరిగిన కథ

రాజశేఖరంగారి ఒక్కే ఒక కూతురు అనుపమ. ఆయన మిత్రుని కుమారుడైన మధుని ఆదుకుని తన యింట్లోనే ఆశ్రయం యిస్తారు. మధుమూర్తి అనుపమ అభిమానాన్ని పొందుతాడు. రాధామాధవీయం నృత్యనాటికతో వారి అనుబంధం మరింత దృఢం అవుతుంది. విదేశాలనించి వచ్చిన అనుపమ బావ విజయకుమార్ వీరి అభిమానాన్ని సహించలేడు. మద్రాసు వెళ్లిన మధుమూర్తి గురించి విజయకుమార్ చెప్పిన సంగతి విని అనుపమ ఊహలు తల్లక్రిందులవుతాయి. మధుమూర్తికి శశికళకి గల సంబంధం ఆమె ఊహించలేకపోతుంది. అపార్థం చేసుకుంటుంది.

(ఇక చదవండి)

13

మధుమూర్తిని గురించి ప్రశ్నించినపుడు కుమార్తె ముఖాన అస్పష్టత పోరాడడం గమనించారాయన.

'ఏం తల్లీ? మధుమూర్తిని ప్రశ్నిస్తున్నా నొచ్చుకుందా ఏమిటి? మన యింటి చాయలకే రావడంలేదు. మన 'విజయ్' ఏదో అన్నాడు మొన్న'

'ఏమన్నాడు?' ఏమాత్రమూ కుతూహలం లేదా కంఠంలో.

'నిన్ను వివాహమాడాలని ఓసారి విజయ్‌తో అన్నాడట!'

'పాపం! రచయితగదా! గాలి మేడల్లో తేలిపోయారేమో!'

యదార్థాన్ని భస్మం చేసివేసింది పట్టరావంత కక్షతో.

తండ్రి ఆశ్చర్యంతో చూస్తూ అన్నారు.

'నీ మనస్సు భ్రమపడి ఆకర్షణతో వూగిపోనందుకు నాకెంతో ఆనందంగా వుందమ్మా! మధుమూర్తి — మధురమూర్తే. కాదనలేను కానీ ఆ శాపగ్రస్తునితో జీవితాన్ని ఏ ధైర్యంతో పంచుకోగలరు?' చిన్నగా నిట్టూర్చారాయన సానుభూతితో.

'ఈ యౌవనం వుంది చూశావ్! మహా ఆకర్షణ నిండివుంటుంది దానిలో. మానవుని జీవితంలో మహత్తరమైన మలుపు యీ యౌవ్వనం. నిగ్రహం, నిశ్చలతా పగ్గాల్లో పనిచేస్తూండాలపుడే.'

అనుపమ తండ్రి అభిప్రాయాల్ని మౌనంగా వింటోంది. కానీ ఆమె మనస్సు ఎక్కడో తేలిపోతోందని తెలుసుకుని ఆయన మాట్లాడ్డం ఆపివేశారు.

తండ్రి ఆఫీసుకు వెళ్లిపోయిన తర్వాత తోటలోని పూలమొక్కల్ని చూస్తూ పిట్టగోడనానుకుని నిలబడిందామె.

అప్పటికి మధుమూర్తిని చూసి పది రోజులయ్యింది.

దూరాన ఎవరో నడుస్తున్నట్లు కన్పించింది. అనుపమ దీక్షగా చూసింది.

దగ్గరగా రాగానే 'ఆ నడిచేది' శశికళా, మధుమూర్తులని గుర్తించింది.

కోపంతో గిరుక్కున వెనుదిరగబోయింది.

కానీ అంతలోనే మధుమూర్తి వాళ్ల యింటివైపు వేలెత్తి చూపిస్తూ ఆమెతో ఏదో అంటున్నాడు.

అంతలో రెండు రిక్షాలు వచ్చాయి. ఇరువురూ వేరువేరు రిక్షాలలో ఎక్కి కూర్చున్నారు.

అనుపమ ఆశ్చర్యాని కవధులు లేకుండా పోయాయి.

'ఇదో అంతర్నాటకమా? ఎందుకో? ఎవరిని మోసే?! నన్నా? ఏం చేయగలను? నా మనస్సు క్షోభిస్తుందనా? నలుగురిమధ్యా తలెత్తగూడదనేమో? ఎంతకైనా తగిపోగలరులే!' ఆమె మనస్సున వింతవింత వూహాలు చెలరేగాయి.

మనస్సున మరుగుతూన్న అనురాగం ఆ మధురమైనవ్యక్తిని మరువలేకపోతోంది. రగులుతూన్న యీర్ష్యాద్వేషాలు అనురాగ ప్రవంతికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

ఎంత ప్రయత్నించినా మధుమూర్తి చిత్రం చెరిగిపోవడం లేదు హృదయఫలకం మీదినుంచి

విజయ్‌కుమార్ వూహాల్లోనైనా సిలు

వదంలేదు.

'మనస్సూ — మమతా — ఓ మధుర మూర్తి కర్పించుకున్నాను! వయస్సూ— అనుభవా— ఓ కుసంస్కారికా బలిచేయాలను కుంటున్నది' ఛీ! అదెంతమాత్రం చేయ లేను. మరి నాన్నగారిమాట ?!' వికలమై పోసాగిందామె హృదయం. భారంగా నిట్టూర్చుస్తూ లోనికి వచ్చి దీపాల వెల్గినా, అంధకారంలోనే కూర్చుండి పోయింది ఎంతోసేపు తలను చేతుల్లో వుంచుకుని.

మరునాడు విజయ్‌కుమార్ వస్తూనే అన్నాడు అనుపమతో—

'రెండా ఎత్తేశారు మీ మాష్టారూ శశి కళా కరిసి' అని

ఆశ్చర్యంతో, విప్పారాయామె నేత్రాలు. కాని వెంటనే వాలిపోయాయి ఎదుటనున్న వ్యక్తి ఆసక్తి చూపించకపోయినా నిరుత్సాహ పడకుండా చెప్పుకు పోసాగాడు డాక్టరు

'ఎప్పనెలలో పెళ్లైనట. మద్రాసు చూడ్డానికి వెళ్లారట. మొత్తానికి భలే చిత్రంగా వుంది మధుమూర్తి వ్యవహారం! అపర ప్రవరాఖ్యుడి నన్నాడు మొదట...'

'నాకవతల పనుంది! నాన్నగారొచ్చే వేళకూడా అయింది' అన్నదామె నిర్లక్ష్యంగా.

ఆ వుపన్యాసకుని వుత్సాహం చప్పగా చల్లారిపోయింది.

రెండవరోజున తోటలో కుర్చీ వేయించు కుని కూర్చుని చూస్తోంది.

ముందు వైపువున్నగేటు తీసేవుంది.

ఎదురుగా వున్న ఫోటో స్టూడియోలో నుంచి ఓ జంట బయటికి వచ్చింది.


శశికళా, మధుమూర్తులే వాళ్లు!!

అనుపమ ఆశ్చర్యంతో చకితురాలైంది. మధుమూర్తి 'స్టూడియో' అతనితో చాలాసేపు మాట్లాడాడు.

'మద్రాసునుంచి హఠాత్తుగా యిక్కడి కెలా వూడిపడ్డారా' అనుకున్నది అనుపమ, విజయ్‌కుమార్ పైన అపనమ్మకంతో.

వెంటనే అక్కడనుంచి లేచి వెళ్లిపోవా అనుకుంది. కానీ ఏదో అవ్యక్తభావం ఆమెను క్షణమాత్రమైనా కదలనీయ కుండా చేసింది.

ఓ అరగంటతర్వాత మధుమూర్తి



రోడ్డు మీదకు వచ్చాడు. శశికళను ఓ రిక్షాలో పంపించివేశాడు.

అనుపమ హృదయం నిర్వచింపరాని ఆలోచనలతో ఆతురత చెందసాగింది.

'ఇటువైపు రారుగదా? వుహూ...' రావాలనే అభిలషించుతోంది మనస్సు.

కానీ విరక్తి పైపైకి లేచిపడుతోంది.

అతడు రోడ్డు ప్రక్కన నిలబడి వుండిపోయాడు కొంతసేపు.

పొరపాటునైనా ముందు కన్పించుతూన్న ఆ భవనం వైపు దృష్టి మరల్చనే లేదు.

ఇంతలో 'స్టూడియో' లోపలి నుంచి ఓ కుర్రాడు 'ఫోటోలు' తెచ్చి అతని చేతిలో వుంచాడు వాటివంకే చూస్తూండిపోయాడతడు కొంతసేపటి వరకు.

అనుపమ మనస్సు ఆగ్రహంతో వూగిపోతోంది.

'ఈ దాసరీలకిది బృందావనమేమో!' క్రోధంతో వివశురాలైంది. ఈర్ష్య బాణంలా దూసుకు వచ్చింది.

కానీ కూర్చున్న చోటు నుంచి కదలలేక పోయింది అంత వివశతలోనూ. అతడు వెళ్ళినా అలాగే శిలావిగ్రహంలా కూర్చుండి పోయింది.

మనస్సున ఎన్నివేల భావాలు ప్రతిద్వంద్వుల్లా వాగ్యుద్ధాన్ని ఆరంభించాయో గానీ సౌందర్యంతో వికసించిన కుసుమంలా వున్న ఆ వదనం కళావిహీనమైపోయింది.

అంధకారం అలముకుంటున్నా ఆ మధురానురాగమయి తర్కవితర్కాల నుంచి బయట పడనేలేదు.

* * *

మధుమూర్తి 'ఎడిటరు'గా పని చేస్తూన్న పత్రికలో విజయకుమార్ ఫోటో ఒకటి కొన్ని వివరాలతో ప్రచురించబడింది.

అనుపమ దిగ్భ్రాంతురాలైంది.

తనకు శత్రువు అయిన ఓ వ్యక్తినంత సహృదయతతో పాఠకలోకానికి పరిచయం చేసిన మధురమూర్తి సంస్కారాన్ని ప్రశంసించకుండా వుండలేక పోయింది.

'పేదల పాలిటి పెన్నిధి డాక్టర్ విజయ్‌కుమార్! ఎంతో విశాల హృదయులు. సంస్కార భావాలు గల వున్నత వ్యక్తి.

వెలుగు.నీడలు

సంఘాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించగల సమర్థులు. ఈ రకమైన విశేషణాలతో నిండి వుంది పరిచయమంతా.

ఆ రాత్రి 'విజయ్‌కుమార్' సంతోషంతో వూగిసలాడిపోతూ వచ్చాడు.

'అనూ! చూశావా? మన పేరు ప్రఖ్యాతులు! పత్రిక మేనేజరుగారూ, మధుమూర్తీ, స్వయంగా వచ్చి వివరాలన్నీ సేకరించుకుని వెళ్ళారు. పాపం? మీ మాష్టారు యీ డాక్టరు అందరిలాంటి వాడనుకున్నాడేమో యిన్నాళ్ళూ! ఈ దెబ్బతో తెలిసి వచ్చింది అయ్యగారికి!'

అనుపమ అతని కోలాహలాన్ని ఆశ్చర్యంతో కళ్ళప్పగించి చూస్తూండిపోయింది.


రెండవ రోజునే 'సంస్కారం—నిదురపోయింది' అన్న కథానిక వెలువడింది.

అందులోని సారాంశం 'విజయ్‌కుమార్' ముఖాన్ని మసిబొగ్గులా మాడ్చివేసింది.

'విదేశాల్లో విజ్ఞానవంతుడైన ఓ యింజనీరు అక్కడే ఓ యువతిని వివాహమాడి స్వదేశానికి మరలివస్తాడు. అన్ని విధాలా సంస్కార హృదయుడే! కానీ శీలం మాత్రం అతని జీవితానికే మచ్చలా వుంది.

ఓ లక్షరూపాయల కట్నానికాశపడి మరో యువతిని పెళ్ళాడాడు. కానీ ఆ యింజనీరు నాటకం బయట పడిపోయింది.

ఆ విదేశీయ వనిత ఓ రెండేళ్ళ పాపతో సరాసరి అతని యింటికే వచ్చేసింది. పెళ్ళినాటి ఫోటోలు, వాళ్ళిద్దరి మధ్యా జరిగిన ప్రణయ విలాసాలకు సాక్ష్యంగా కొన్ని లేఖలు వీటన్నిటితో ప్రత్యక్షమైంది.



అతడు స్తంభించి పోయాడు! బంధువులు శిలాప్రతిమలయ్యారు. చట్టరీత్యా రెండు వివాహాలూ చెల్లవు. కానీ రెండింటికీ ఆధారాలున్నాయి.

దుమ్మెత్తి పోశారు స్వదేశస్థులు. పిల్లగొంతుక్కోశావని విలపించారు తల్లిదండ్రులు.

కోర్టు వరకూ ప్రాకిందా వ్యవహారం. చదువూ, సంస్కారం వుండీ అంతటి వంచన చేసిన ఆ యువకుని అపరాధాన్ని ఏ ఒక్క హృదయమూ క్షమించలేకపోతోంది.

విసిగి వేసారి స్వదేశస్థులే విరమించుకున్నారు విరక్తిలో.

కోర్టు తగిన శిక్ష విధించింది ఆ శిక్షతో ఆ యువకుని అపరాధం క్షమించబడినట్లు కాదు. ఓ నిండు జీవితాన ఆశలు కల్పించి దగ్ధం చేసిన అతని ధైర్యానికీ, ధన పిపాసకూ అందరూ ముక్కుమీద వేలు వేసుకున్నారు.'

అనుపమ కూడా దీర్ఘంగా నిశ్వసించిందా కథ చదవగానే.

'వాట్! ఈ చెత్త కథలు చదువుతూంటే వున్నమతి కూడా పోతుంది!' అని చిందులు వేయసాగాడు.

'నీకెందుకు బావా?! అంతకోపం? అయినా యిందులో 'చెత్త' అన్నదేముందీ?' అన్నది అనుపమ.

'నిజం నిప్పులా వుంటుంది. అందుకే నచ్చదు కొంతమందికి' తిరిగి అంటించిందామె.

'ఏమో! అంతా నాన్‌సెన్స్ వ్యవహారం! ఈ ప్రదేశాల్లో!' విసుగుదల గోచరించిందతని స్వరాన.


వెంటనే అతడు ఘాటుగా ఓ విమర్శ వ్రాసి పంపాడు.

మరుసటి వారంలో ఎడిటర్ స్వయంగా ఆ విమర్శకు సమాధానం వ్రాశాడు—

'రూప, యౌవనాకర్షణలో పడిపోయి నీతినీ, నియమాలనూ దూరంగా విసిరివేసిన వ్యక్తులేనాటికైనా శిక్షింపబడవలసిందే

స్త్రీనీ, శీలాన్నీ చదరంగంలో పావులుగా పరిగణించే మనుష్యులే నేటి సంఘానికి నిజంగా చీడపురుగులు.







శీలం ! మానవుని చరిత్రకు పునాది. సృష్టిలో అందాన్ని, ఆనందాన్ని సృజించ గల కళామూర్తి—స్త్రీ!

నేటి సంఘాన చైతన్యం మేల్కొనా లనే ఈ రకపు కథల్ని ప్రోత్సహించు తున్నాము.

ఈనాటి చదువు మీరన్నట్లు ఏనాటికీ సంస్కారాన్ని నేర్పలేదు. అందుకు బాధ పడవలసినది సంఘం! అంటే మీరూ, నేనూ, మరొకరూ!

మరి ఈ కథ మీకు నచ్చలేదంటే పాఠకలోకానికి ఎంతో ఆశ్చర్యంగా వుంది.'

కోమలంగా వున్నా, సూటిగా కుసంస్కారాన్ని ఛేదించుతూన్న ఆ విమర్శ 'విజయకుమార్'ని నోరు మెదపనీయకుండా చేసింది. ఆ డాక్టరిముఖాన నెత్తురుచుక్క లేకుండా పారిపోయింది.

మళ్ళీ ఆ ప్రసక్తి మాటవరుసకైనా రాలేదాతని నోటినుంచి.

అనుపమ మనస్సులో నవ్వుకోకుండా వుండలేకపోయింది.

అప్పటీనుంచీ ఆతడు 'మధుమూర్తి'ని గురించి అక్షరం కూడా చెప్పడంలేదు.

రాజశేఖరంగారు అడిగినా తెలియదన్నట్లు, మౌనం వహించాడెన్నోసార్లు. తండ్రీ కూతుళ్ళు ఆశ్చర్యపోయారందుకు.

ఆరోజా ఆదివారం కావడం మూలాన రాజశేఖరంగారు అనుపమను వెంటతీసికొని సినిమాకు వెళ్ళారు.

విజయ్‌కుమార్‌ని కూడా ఆహ్వానించారు.

ముగ్గురూ 'టిక్కెట్లు' తీసికొని హాలులోకి వెడుతూండగా 'శశికళ' కన్పించింది.

విజయ్‌కుమార్‌ను చూడగానే ఆమే పలుకరించింది ముందుగా.

'డాక్టరుగారూ! నళిని కూడా వచ్చింది. ఓ నిమిషం ఆగండి! టిక్కెట్లు తీసుకుని వస్తోంది.'

అతడు కళవళ పడిపోయాడామాట వినగానే.

తండ్రీ కూతుళ్ళిద్దరూ 'నళిని' ఎవరా! అని విస్తుపోయారు.

'శశికళ, బావకెలా పరిచయం?' అనుకుంది అనుపమ.

అంతలో ఎత్తు మడమల బూట్లతో విలాసంగా 'హేండ్‌బాగ్'ను వూపుకుంటూ, ఫేషన్ల చిలకలాంటి వో యువతి ప్రవేశించింది.

వెలుగునీడలు

వస్తూనే వడగళ్ళు కురిపించింది.

'హల్లో! ఏమిటివాళ? మాంచి 'మూడ్'లో వున్నారు! డాక్టర్‌గారు? సినిమాక్కూడా వచ్చారే? 'బార్' మూసి వేశారా? ఏరీ? గరల్‌ఫ్రండ్స్?? ఎవరూ దొరకలేదా? సారీ! ఓహ్!' అంటూ అనుపమను చూడగానే నాలుక కరచుకొంది.

రాజశేఖరంగారి కనుబొమలు ముడిపడ్డాయి. చుట్ట కాల్చుకుంటూ మేనల్లుడి కళ్ళల్లోకి సూటిగా చూస్తూండిపోయాడు.

అతనికి మాటే రాకుండా పోయింది. అంతవరకూ నవ్వుతో వెలిగిపోతూన్న ఆ డాక్టరి ముఖం నల్లగా మాడిపోయిందా యువతి కన్పించగానే.

కొంతసేపటికి సంబాళించుకున్నాడు.


విలాసంగా 'సిగరెట్'ను పీలుస్తూ, ఆ పొగల వలయాల్లోకి చూస్తూ అన్నాడు.

'మేమిద్దరం 'ఇంటర్'లో క్లాస్‌మేట్స్‌ం మామయ్యా! చాలా బ్రిలియంట్! నళిని అంటే అందుకే మా కాలేజి అంతా మంచిపేరు!' అంటూ పరిచయం చేశాడు.

శశికళా, నళినీ ఒకరిమొహం ఒకరు చూసుకున్నారు ఆశ్చర్యంతో.

'మరి 'బార్' మాటేమిటి?! మిస్టర్ విజయ్‌కుమార్!' అన్నది నళిని.

'ఓహ్! అదా! ఏమిలేదు మామయ్యా! ఆరోజుల్లో స్టూడెంట్స్ కొందరం కలిసి ఓ చిన్న 'కాంటీన్' మొదలుపెట్టాం! ఫలహారాలన్నీ తయారుచేసిన క్షణంలోనే మాయమయ్యేవి మానోట్లబడి. తర్వాత వుత్త 'కాఫీ' తప్ప మరేమీ వుండేదిగాదు. అందుకే బార్ అని వుడికించేవాళ్ళు మా వాళ్ళంతా!' అంటూ పెద్దగా నవ్వ



సాగాడతడు.

కాని ఆ పరిహాసంలో ఒక్కరూ కూడా పాలుపంచుకోలేదు. పెదవివిప్పి నవ్వలేదు.

ఆట ప్రారంభంకాగానే అందరూ లోనికి వెళ్ళారు.

అనుపమ కావాలనే నళినికీ, శశికళకూ మధ్య కూర్చుంది.

'మధుమూర్తి మాస్టారు రాలేదే?' అడిగిందామె నెమ్మదిగా. శశికళ ఆశ్చర్యపోతూ అన్నది.

'అరే! మీకు తెలియదా? బావను మద్రాసు ఆఫీసుకు 'ట్రాన్స్‌ఫర్' చేశారు! మొన్ననే వెళ్ళాడు!'

'మరి మీ రెక్కడుంటున్నారు?!'

'నేనా?! నళిని వాళ్ళింట్లో!'

'మద్రాసు వెళ్ళరామరి?'

'ఎందుకూ? బావే వస్తాడుగా రేపో ఎల్లుండో!' అంతలో హాల్లో దీపాలు వెలిగాయి 'విశ్రాంతి' అంటూ. వాళ్ళ సంభాషణా ఆగిపోయింది.

అనుపమకు సినిమాకథ ఏ మాత్రమూ మనస్సు కెక్కడంలేదు. తండ్రిమాట కాదనలేక వచ్చి హాల్లో కూర్చున్నట్లు అందరూ గ్రహించారు.

విజయ్‌కుమార్ లేచివెళ్ళి అందరికీ 'డ్రింక్స్' తెప్పించాడు. రాజశేఖరంగారు మాత్రం తీసుకోలేదు.

'నాకా 'డ్రింక్స్' పడవోయ్!' అంటూ.

తర్వాత కథ ముగిసేవరకూ ఎవ్వరూ మాట్లాడలేదు.

వెళ్ళేముందున నళినే అన్నది వెనక నడుస్తూన్న అనుపమకుకూడా వినిపించేట్లుగా—

'మీ వివాహమన్నారు! నమ్మలేకుండా వున్నాను. పెళ్ళి అమ్మమ్మలనాటి పాత చింతకాయపచ్చడి' అనేవాళ్ళు మీ మిత్రు లందరూ ఏకకంఠంతో! మరి ఆ వురి త్రాటినెలా బిగించుకుంటున్నారబ్బా?'

విజయ్‌కుమార్ ముఖం ఎంతగా మాడి పోయిందో ఆ చీకటిలో ఎవరూ గమనించ లేదుగానీ, కంఠస్వరం మాత్రం బలహీనత ను దాచలేకపోయింది.

'ఏదో ఆ వయస్సులో అన్నామేమో! దాన్ని పట్టుకునే వేళ్ళాడాలేమిటి'

'అయితే అవకాశవాదులన్నమాట!' హేళన సూటిగా దూసుకు వచ్చింది బాణంలా.

'అవున్లే! ఏ ఎండకా గొడుగు పట్టాలి

పోతే పైపైకి పోయేదెలా?' శశికళ అందుకుంది వెంటనే.

ఆ తండ్రి కూతుళ్ళిద్దరూ మౌనంగా వింటున్నారు.

జనం పలచబడ్డారు. రాజశేఖరంగారూ, అనుపమా కారెక్కి కూర్చున్నారు.

'శుభలేఖలు కూడా పంపడం మరిచి పోయాననేరు!' అంటూ కేకవేసింది నళిని రిక్షాలో కూర్చుంటూ.

'ఏమిటోయ్! విజయ్! శశికళ కూడా తెలుసునా నీకు?' రాజశేఖరంగారు ప్రశ్నించారు.

వెంటనే జవాబు స్ఫురించలేదతనికి. నిమిషమాత్రం ఆగి అన్నాడు.

'నళినీ వాళ్ళయింటికి వస్తూండేది అపుడపుడు అంతే! అట్టే పరిచయంలేదు!' పేలవంగా ధ్వనించిందతని స్వరం.

ఓ ప్రశ్నకు సమాధానం చెప్పి మరో అనుమానాన్ని సృజించాడా డాక్టరు.

'నళినితో అంత పరిచయముందా?' అన్నారాయన.

'అబ్బే! ఏదో పార్టీలకని ఆహ్వానించేది తనే! అపుడే వాళ్ళయింటికి వెళ్ళుతూండే వాడిని.'

'అంత స్వేచ్ఛవున్న కుటుంబాలంటే నాకు నచ్చదు విజయ్!' మృదువుగావున్న ఆవిమర్శ అతడి హృదయాన్ని బాణంలా చీల్చివేసింది.

పరోక్షంగా ఆ వ్యంగ్యోక్తి తనపైనే విసరబడిందని తెలుసుకున్న ఆ డాక్టరు మళ్ళీ నోరెత్తిన పాపాన పోలేదు. బుద్ధిమంతుడిలా మామగారి విమర్శను ప్రశంసించినట్లే మౌనం దాల్చాడు.


అనుపమ వాళ్ళ సంభాషణ విన్నట్లే లేదు.

నిస్తబ్ధ శాంత ప్రకృతి మసక వెన్నెలలో ప్లావితమై వుండటాన్ని చూస్తూండి పోయింది నిర్నిమేష దృష్టితో.

ఇంటికి రాగానే మౌనంగా భోజనాలు వడ్డించి నిద్రాకులిత నేత్రాలతో నిలువ లేకపోతున్నట్లు వెంటనే వెళ్ళిపోయింది తన గదిలోకి.

కానీ ఆ తండ్రీ కూతుళ్ళిద్దరూ ఒకే విషయాన్ని గురించి ఆలోచనలనల్లుకుంటూనే ఏ ఝామునో కన్నుమూశారు.

(ఇంకా ఉంది)




ఉడతలు చెట్లమీద సంచరించడం చూసాము కాని ఎగరడమా అని సందేహం కల్గవచ్చు పక్షుల్లాగా ఎగరలేక పోయినా, అంతో ఇంతో ఎగిరే శక్తి, నిర్మాణం ఉండే ఉడత జాతులున్నాయి ఇవి ఆఫ్రికాలో, ఉత్తర అమెరికాలో, ఇండియాలో కూడా ఉన్నాయి వీటికి రెక్కలుండవు పక్షుల్లాగా ఎగరవు కూడా. అయినా చెట్టు మించి చెట్టు మీదకు, ఎత్తైన ప్రాంతాలనుంచి క్రిందు ప్రాంతానికి, క్రమంగా గాలిలో జారుకొంటూ దిగుతాయి అక్కడనుంచి త్వరగా పైకిపోయి, మళ్ళీ అలాగే ప్రయాణం చేస్తాయి అవసరమైతే అలా అంచీలమీద చాలా దూరం ఎగురుతాయి, ఇలా ఎగరడాన్ని గ్లయిడింగ్ అంటారు. మనం గాలిజారుడు అనుకోవచ్చు.

ఈ ప్రక్షలో దీనికి ఉపయోగపడడానికి, ముందు వెనక కాళ్ల మధ్య, మెడదగ్గర, చర్మం ఎదిగి ఉంటుంది ఇది, పారాచూట్ మాదిరిగా ఉపయోగపడుతుంది. బాణంలాగా ముందుకు దూసుకుపోతుంది. కాని పైకి ఎగరలేదు. పైకి పోవాలంటే మామూలు ఉడతలా చెట్టు ఎక్కాలిసిందే.

ఆస్ట్రేలియా ఖండంలో ఉడతలను పోలిన జంతువులున్నాయి. వీటిని, ఫెలాంజర్లు అంటారు కంగారూ వర్గానికి చెందిన చిన్న జంతువులు. వీటిలో కొన్ని, ఎగిరే ఉడతల్లాగే చెట్టుమించి, చెట్టుమీదకు 2, 3 వందల అడుగుల దూరం ఎగర గల్గుతాయి!

—జమ్మి కోనేటిరావు.



వారఫలం

18-7-1969 శుక్రవారం మొదలు 24-7-1969 గురువారం వరకు

మేషం వృత్తిలో ఆదాయం పెరుగుతుంది సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది ప్రయాణాలు ఫలిస్తాయి పోటీవారితో మాట పట్టింపులు తగవు వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు రావలసిన డబ్బు సమయానికి అందగలదు

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు

వృషభం ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మిథునం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి మిత్రులకు సహాయం చేయగలరు స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది నూతన వ్యవహారాలు లాభిస్తాయి నూతన విషయాలను తెల్సుకొంటారు

స్త్రీలకు— సంతోషకరమైన వార్తలను వింటారు బంధుమిత్రులను కల్సుకొంటారు

కర్కాటకం భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వృత్తిలో అనుకూల వార్తలను వింటారు రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది

సింహం వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి సాంఘిక కార్యక్రమాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది సంతోషకరమైన వార్తలను వింటారు

కన్య అధికవ్యయం జరుగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి వృత్తిలో ఆదాయం పెరుగుతుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి పుణ్యకార్యాలు చేస్తారు

తుల వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు నూతన విషయాలను తెల్సుకొంటారు

వృశ్చికం వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు, ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు మిత్రుల సహాయం లభిస్తుంది వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ప్రయాసకు గురికాగలరు

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది పోటీవారిలో గౌరవం లభిస్తుంది

ధనుస్సు వృత్తిలో అనుకూల వార్తలను వింటారు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది నూతన వ్యవహారాలు లాభించగలవు స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది ప్రయాణాలు ఫలిస్తాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

మకరం లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి సంతోషకరమైన వార్తలను వింటారు.


కుంభం భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది ఆందోళన కలుగుతుంది వారం ఆఖరులో తిరిగి అనుకూలత యేర్పడుతుంది


స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు బంధుమిత్రులను కల్సుకొంటారు

మీనం వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది రావలసిన డబ్బు సమయానికి అందగలదు వారం ఆఖరులో చికాకులకు గురికాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి

—మహేష్


'నన్ను కాలేజీ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంచుకొన్నారు!'
కాని, కొన్ని నెలలకు ముందు నాకు ఎల్లప్పుడూ నీరసంగా వుండేది. అందువలన నన్ను క్రికెట్ జట్టులో చేర్చుకోలేదు. ఒక డాక్టర్ని చూశాను.
డాక్టరు ఇలా అన్నారు: "నీకు చదువుకు, ఆటకు కావలసిన అదనపు శక్తి కోసం రోజూ హార్లిక్స్ త్రాగు."
హార్లిక్స్ అద్భుతంగా పనిచేసింది. నా ఓపిక, ఉత్సాహములను చూచి నన్ను క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంచుకొన్నారు!
హార్లిక్స్ సహాయముతో ప్రగతి చెందాము!
చురుకుగా వుండే యువతీ యువకులకు వాళ్లు వినియోగ పరిచే శక్తిని ఇవ్వటలో హార్లిక్స్ సహాయపడుతుంది. హార్లిక్స్ నీరసత్వాన్ని పోగొట్టి మిమ్మల్ని మంచి ఆరోగ్యముతో వుంచుతుంది. చిన్న వారికీ పెద్ద వారికీ హార్లిక్స్ శ్రేష్ఠమైన ఆహారము. రోజూ హార్లిక్స్ త్రాగండి!
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!
Horlicks
THE IDEAL FOOD DRINK FOR ALL
హార్లిక్స్ మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారముతో చేర్చి తయారు చేయబడినది.



సన్మానం

గరిమెళ్ల వెంకట సీతారాం

అక్కడ అంతా కోలాహలంగా ఉంది.

వేదికమీద మధ్యగా ఓ నాలుగుకుర్చీలు, ఒక టేబుల్, ఒక ప్రక్కగా ఓ స్టాండ్ మైక్, దూరంగా ఉన్న వాళ్ళను కూడా ఆకర్షిస్తున్నాయి.

వేదికకు కొంచెం దూరంలో రెండు చెట్లకు వేళ్ళాడుతున్న లౌడ్‌స్పీకర్లనుండి సుశీల, ఘంటసాల బొంగురు గొంతుకలు వినపడుతున్నాయి. ఏవో పాతరికార్డులు కాబోలు. జనం అక్కడా అక్కడా పల్చగా ఉన్నారు.

ఉన్న ఆ కొద్దిమంది జనం ఏదోవింత జరగబోతున్నట్లుగ నుల్చొనే విదానంగా వేదికవైపు చూస్తున్నారు.

ఓ బెంగాలిరాల్చి శాల్తి ఒక లెదర్ బెగ్ ఒకఫైలు చంకలో పెట్టుకొని వేదికమీద అటు ఇటు ఓ రెండుసార్లు ఏదో పనిఉన్న వాడిలా మళ్ళా వెళ్ళాడు. నా ప్రక్కగా నుల్చొన్న కళ్ళజోడు' చేతి కర్రాయన్ని అడిగేను 'ఇదేం మీటింగు' అని.

కళ్ళజోడు పై అంచుమీద నుండి నావైపోకసారి, ఒక అరసెకెండు చూసి వేదికవైపు దృష్టి మరల్చేడు ఆ లెదర్ బెగ్ ఫైలు పట్టుకొన్నాయన వేదికమీద మళ్ళా కనపడతాడని కాబోలు.

కొంచెంసేపు నిశబ్దం.

రికార్డులు మారుస్తున్నట్లున్నారు. ఈసారి పాట వినటానికి కొంచెం అసందర్భంగానే ఉంది.

ఎవరిరచనో మరి.

క. జో. చే. కర్రాయన కొంచెం వేదిక దగ్గరకు జరుగుతున్నాడు.

లె బె. ఫైలు పట్టుకొన్నాయన మాధవపెద్ది, రాణీలపాట మధ్యలోనే ఆపించి మైకుదగ్గరకువొచ్చి మైకుమీద చేతివేళ్ళతో టిక్కు టిక్కు మనిపించి,

ఓసారి ఊగి 'సోదర సోదరీ మణులారా! దయచేసి అంతా రావాలని ప్రార్థన. కొంచెం సేపట్లో సభ ప్రారంభం కానున్నది' అని ఎనౌన్సుచేసి పక్కకు తప్పుకొన్నాడు

సగంలో ఆపిన మానవ పెద్ద రాణీల డ్యూయెట్ మళ్లా ప్రారంభమైంది

పల్చగా ఉన్న జనం చిక్కపడ సాగింది.

ఎక్కువగా స్త్రీలు పిల్లలు కనపడుతున్నారు కూర్చోటానికి జాగాలు వెతుక్కొంటున్నారు

ఓ కంచి చీరె ఆమె వేదిక మీద టేబుల్ పైన ఉన్న క్లాత్ సరిచేసి వెళ్లింది.

ఇంతలో ముందున్న వాళ్లలో కలవరం బయలుదేరింది. కొంతమంది నుల్చొన్నారు కూడా ఏమిటో చూద్దామని.

ఓ కారు ఆగిన శబ్దం.

కార్లోంచి దిగిన నలుగురు ఆడవాళ్లు జె. బే. ఫైలాయన దారిచూపిస్తుంటె వొచ్చి ముందువరస కుర్చీలలో ఆసీనులయ్యేరు.

మళ్లా వేదికమీద ఒక్కసారి సంచలనం.

ప్రేక్షకులలో నిశ్శబ్దం.

జె. బే. ఫైలాయన, బట్టతలాయన, చెవులు కొరుక్కొన్నారు వాళ్లిద్దరు కలిసి నైలాన్ చీరలో అరిందాగా ఉన్నఅమ్మాయి చెవి కొరికేరు.

ముగ్గురూకలిసి మెడలు సారించి వేదిక మీదనుండి ప్రేక్షకులలోనికి ముగ్గురూ మూడుదిక్కులూ చూసేరు ఉన్నట్టుండి నైలాన్‌చీర అమ్మాయి వేదికమీద నుండి ఓ హైజంపుచేసి - ఒక ధర్మవరంచీరె తల్లిని కౌగలించుకొన్నంత పనిచేసింది వారిరువురు కలిసి జనాన్ని తోసుకొంటూ పోయి, వోపట్టు పావడా అమ్మాయిని వెతికి పట్టుకొని వేదికమీదకు లాక్కెళ్లి మైకు ముందు నుల్చోపెట్టి, ఆ అమ్మాయి కిరు ప్రక్కల వారిద్దరు బాడీగార్డ్సు మల్లె నుల్చొన్నారు ప్రార్థన గీతానికి యీ హంగామా అంతా అని అప్పుడు బోధపడింది.

'ఇదేం మీటింగు' అని మరో ఇద్దర్ని అడిగిచూసేను. ఎవ్వరికీ తెలిసినట్టుగలేదు.

పాటలు, యీ హంగామా అంతా చూసి, నాలాగే ఎటో వెళ్లిపోతున్నవాళ్లు ఆగి చూస్తున్నారు.

ఆడవాళ్లకు ముందుగానే తెలిసి ఉండాలి. బాగానేతయారై పిల్లా పాపలతో, పాలసీసాలతో మరీ వచ్చేరు.

ఏదైనా బై ఎలక్షన్స్‌లో ఏపార్టీ అయినా ఒక వుమెన్ కేండిడేట్‌ని నుల్చో పెట్టి ఎలెక్షన్ కేంపైన్ చేస్తున్నదేమోనని అనుకొందామంటే ఏ పార్టీ ఫ్లాగ్ కనబడటం లేదు

జె. బే ఫైలాయన మైకువొద్ద మళ్లా ప్రత్యక్షం.

సభ ప్రారంభం కానున్నది కామోసు.

'ఇవాల్టి కార్యక్రమానికి మన పట్టణ మ్యునిసిపల్ చెయిర్‌మన్‌గారిని అధ్యక్షత వహించవలసిందిగా కోరుతూ వారిని వేదిక అలంకరించ వలసిందిగా మీ అందరి తరఫున ఆహ్వానిస్తున్నాను'

యివాల్టి కార్యక్రమం అంటాడెగాని, ఆ కార్యక్రమం ఏమిటో చెప్పేడు కాదు బహుశా ఆ వొచ్చిన వాళ్లందరికి ముందే తెలిసి ఉంటుంది.

చెయిర్‌మన్‌గారు వేదిక మీదకు వెళ్తున్నారు.

యీసారి చెయిర్‌మెన్‌గా శెట్టిగారు ఎలెక్టు అయినట్టుగుంది. బహుశా స్వజాతివాళ్లంతా కలసి కట్టుగా పనిచేసి ఉండాలి.

శెట్టిగారు హుందాగానే జరీకండువా అదీ వేసుకొని మరీ వొచ్చేరు.

వేదికమీద ఏ కుర్చీలో కూర్చోవాలో శెట్టిగార్కి ఎవరో చూపెట్టేరు కూడా.

అతనిమెళ్లో పూలదండ.

అందరూ చప్పట్లు.

శెట్టిగారు మెళ్లో పూలదండ తీసి వేయలేదు ఓసారి వాసన చూసుకొని అలానే ఉంచుకొన్నారు హరిదాసు మల్లె.

జె బే. ఫైలాయన మళ్లా మైకు వొద్దకు వొచ్చి—

'మా సన్మాన ఆహ్వానం అంగీకరించి విచ్చేసిన శ్రీమతి మహాలక్ష్మమ్మగారిని వేదిక అలంకరించ వలసిందిగా కోరుచున్నాను'

సదరు మహాలక్ష్మమ్మగారు వేదిక మీదకు వెళ్తున్నప్పుడే స్త్రీ ప్రేక్షకులలో ఉద్రేకం పుట్టింది అదే పనిగా చప్పట్లుకొట్టటం ప్రారంభించేరు

మహాలక్ష్మమ్మగారి మెళ్లో పూలదండ.

చప్పట్లు యింకా ఎక్కువై ఒకటిన్నర నిమిషం తర్వాత చప్పబడ్డాయి.

యిప్పుడు తెలిసింది. యీ మహాలక్ష్మమ్మగార్కి సన్మానమన్నమాట. కాని ఆ సన్మాన మెందుకు జరుగుతుందో బోధపడలేదు మరో ఇద్దరు, ఒక ఆడ, ఒక మగ, మైకులో ఆహ్వానం లేకుండానే వేదికమీద చివర కుర్చీలను అలంకరించేరు. బహుశా, వారు, ఆ మీటింగు ముఖ్య కార్యకర్తలై ఉంటారు శెట్టిగారు లేచేరు.

మైకు ఎడ్జస్టు చెయ్యబడింది.

శెట్టిగారు దగ్గరు

ప్రేక్షకులవైపు చూసేరు.

జె. బే ఫైలాయనవేపు చూశేరు.

అతను దగ్గరకు వొచ్చేక అతనితో గుసగుసలాడేరు.

అతను వెళ్లేడు

మళ్లా శెట్టిగారి దగ్గు.

'సోదర సోదరీ మణులారా! నిజంగా యీనాడు పండుగదినం'

శెట్టిగారు, శెట్టిగారిలా మాట్లాడ లేదు రిహైర్సడ్‌గానే ఉంది. యిప్పటి కప్పుడే చాలా మీటింగులలో మాట్లాడే ఉండవచ్చు లేదా ఇంటిదగ్గర ఓ పంద సార్లైనా రిహార్సల్స్ చేసి ఉండవచ్చు.

'తెలుగు వారపత్రిక నిర్వాహకులు ఎర్రం వారు యీ సంవత్సరం జరిపిన ఉగాది నవలల పోటీలలో శ్రీమతి మహాలక్ష్మమ్మగార్కి మొదటి బహుమతి రావటం మనకందరికి ఎంతో ఆనందంగా ఉంది. మహాలక్ష్మమ్మగారు మనపట్టణానికి చెందటం మన కందరికి ఓ గర్వ కారణం. వారికి మనం సన్మానం చెయ్యటం చంద్రునకు నూలుపోగు మాదిరి, తెలుగు సాహిత్యానికే ఓ చిన్న చేయూత ఇస్తున్నామన్నమాట. వారి నవల అదే వారపత్రికలో ధారావాహంగా రావటం మీకందరికి తెలుసు. నేను పనుల ఒత్తిడివలన చదవలేదు; గాని మా ఇంట్లో అంతా చదివి ఎంతో మెచ్చుకొన్నారు వారికి ఇంత చిన్న వయస్సులోనే పేరు ప్రఖ్యాతులు రావటం, మంచి భవిష్యత్తుకు నాంది అని నేను వేరే చెప్పనవసరంలేదు. వారికి మన అందరి శుభాకాంక్షలు అందచేస్తున్నాను వారినిగురించి రెండు మాటలు చెప్పవలసిదిగా శ్రీమతి పుల్లారెడ్డిగారిని కోరు

సన్మానం

తున్నాను

ఆ దరగా చప్పట్లు.

మళ్ళా మైకు ఎదురుగ్గా మౌనం.

శ్రీమతి పుల్లారెడ్డిగారి పైట రెప రెపలు—గొంతుగ సవరింపు

'అధ్యక్షుల వారికి, కార్యకర్తలకు, సాహితీప్రియులకు; నా హృదయపూర్వక నమస్కారములు. యీ అఖండ సన్మానం ఎందుకు ఏర్పాటు గావించబడినదో అధ్యక్షులువారు వారి ప్రారంభ ఉపన్యాసములో మీ కందరికీ తెలియపర్చేరు యీనాడు మహాలక్ష్మమ్మగారికి సన్మానం జరుగుతుం దంటె, యీ సన్మానం ఒక్క మహాలక్ష్మమ్మగారికే కాదు యావత్ స్త్రీ ప్రపంచానికి చెందుతుంది. రచయితలు, రచయిత్రులు కోకొల్లలుగా ఉన్న యీ రోజులలో ఒకానొక రచయిత్రి తన మొట్టమొదటి నవలకే బహుమతి కొట్టేయటం మా స్త్రీలందరికీ ఎంతో గర్వంగ ఉంది స్త్రీజాతికి వన్నె తెచ్చేరు వీరు స్త్రీ ప్రపంచంలో సింహిక మణిపూస అంటె అతిశయోక్తి కాదేమో. వీరు బాల్యంనుంచి తెలుగు సాహిత్యానికి ఎంతో సేవచేస్తున్నారు తెలుగు సాహిత్యం వీరికి ఎంతో ఋణపడి ఉంది. రత్నాల్లాంటి వీరి కథలు, మణిపూసల్లాంటి కథానికలు, అనేకం, తెలుగు వార, మాస పత్రికలలో ప్రచురింప బడినవి వారిని గురించి ఏం చెప్పినా ఏం చెప్పదలిచి కొన్నా తక్కువగానే ఉంటుంది. వీరి రచనలు పిల్లా పాపా మొదలుకొని వయస్సు మళ్ళిన వృద్ధులవరకు ఆడా మగా తేడా లేకుండా ఎంతోమంది ఆపేక్షతో చదవడం నేను గమనించేను ఎంతోమంది మగరచయితలు వీరి రచనా విధానాన్ని అనుసరించటానికి ప్రయత్నించటం నాకు తెలుసు శ్రీమతి మహాలక్ష్మమ్మగారు ఇంకా ఇంకా ఎక్కువ రచనలు సాగించి తెలుగు సాహిత్యాన్ని ఒక ఉన్నత పదవికి తీసుకెళ్తారని ఆశిస్తూ నేనింతటితో ముగిస్తున్నా'

నేనుకూడా రచయితను రచనలో నాకున్న అభిరుచివల్ల ఇతర రచయితలు వ్రాసిన అనేక కథలు చదివేను. సదరు మహాలక్ష్మిగారు అనేక కథలు వ్రాసినట్టుగ తల్లి ఒడిలలోనుండి తెలుగు సాహిత్యానికి సేవచేస్తున్నట్టుగ శ్రీమతి పుల్లారెడ్డిగారు వివరించేరు యీ ఒక్క నవల మినహా యీవిడ రచన ఎక్కడా చూసినట్టుగ జ్ఞాపకం రావటంలేదు బహుశా అందరూ చప్పట్లు కొడుతున్నారు

చప్పట్లు కొట్టడంలో మొగాళ్ళు ఎందుకు పాల్గొనలేదా అని గురుమూతూ చూస్తుంది ఒక ఇల్లాలు మొగళ్ళవైపు ప్రేక్షకులనుండి ఏవో చీట్లు వేదికమీద ఉన్న శ్రీమతి మహాలక్ష్మమ్మగారికి చేరేయి. ఏమైనా ప్రశ్న పరంపరలు కామోసు. ఇప్పుడిదొక అలవాటై పోయింది ప్రతి మీటింగులో. చప్పట్లు చల్లారనేలేదు

తర్వాత నక్త శ్రీమతి మనోరమ మైకువద్దకు వొచ్చేరు యీవిడ్ని యింతకు ముందు నాలుగైదు మీటింగు లలో మాట్లాడుతుండగా చూసేను యీ పట్టణంలో యీవిడ ప్రొఫెషనల్ ఆరేటర్ కామోసు


చప్పట్లు చల్లారనేలేదు

ఆవిడ ఉపన్యాసం ప్రారంభించింది. ఏం ప్రారంభించిందో ఏమో చప్పట్లు చల్లారేయి

'1967-69 సంవత్సరములో మూడు ముఖ్య వారపత్రికలలోను నాలుగు మాస పత్రికలలోనూ ముద్రించ బడిన మొత్తం ఇరవై ఆరు సీరియల్ నవల్సులోను ఇరువైరెండు సీరియల్స్ వ్రాసినవారు రచయిత్రులే అంటే మీరు ఆశ్చర్య పోతారేమో కాని ఇది వాస్తవం. అదే సంవత్సరములో పై మూడు ముఖ్య వారపత్రికలలో ప్రచురింపబడిన మొత్తం 502 కథానికలలో 368 కథానికలు రచయిత్రులు వ్రాసేరంటే మీకంతా ఇంకా ఆశ్చర్యపోతారు కాని ఇదికూడా వాస్తవమే'

యీ మనోరమగారు స్టాటిస్టికల్ యమ్. ఏ చదివినట్టుగుంది.

'సాహిత్య ఎకాడమీ మొట్టమొదటి ఎవార్డులు తెచ్చుకొన్న వారిరువురు రచయిత్రులే అది మింగబడలేని చేదు నిజం. ఎవరు ఒప్పుకొన్నా ఒప్పుకోనక పోయినా కొ. కు., రా. వి. శా. లలాంటి వాళ్ళు రచయిత్రులలో కనీసం మూడుజన్మలు అయినా ఉంటారు సాహిత్యంలో విప్లవం తీసుకొచ్చింది స్త్రీ రచయిత్రులు ఆధునిక కథానికా సాహిత్యానికి ఒరవడి పెట్టినవారు, రచయిత్రులే కథా విధానంలో క్రొత్త పుంతలు తొక్కినవారు, చూపెట్టినవారు కూడా రచయిత్రులే. తెలుగు సాహిత్యాన్ని ఉన్నత పదవికి తీసుకెళ్లి ఇంటా బయటా కూడా మన సాహిత్యానికి పేరు ప్రఖ్యాతులకు కారకులు రచయిత్రులు. అసలు తెలుగు సాహిత్యానికి





సన్మానం

మూల విరాట్టులు స్త్రీ రచయిత్రులు ...'

ఏమిటి యీ విడ దబాయింపు, ఒక్కటే గేన్ కొట్టేస్తున్నాది. కథానికా సాహిత్యంలో చైతన్యం తీసుకొచ్చింది రచయిత్రులా? అసలు నన్నడుగుతే యీ డబ్బా వాయించుకొంటున్న రచయిత్రులందరూ వారు ఏదైనా కథ వ్రాసేముందు కొ. కు, రావిశాల కథలు బట్టీ పెట్టడం ఎంతైనా అవసరం మన కథలకు బయట ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులకు కారకులు స్త్రీలా? ఆవిడ ఇంకా దంచేస్తున్నది.

'రచయితలకంటె రచయిత్రులే ఎక్కువ సాహిత్యకృషి చెయ్యగలగటానికి కారణమేమిటి? రచయిత్రుల రచనలే పాఠకుల ఆదరాభిమానములు పొందటానికి కారణం ఏమిటి? యీ మగ రచయితలకు ఒక అపోహ ఉంది. యీనాడు రచయిత్రులకు సంపాదకులనుండి ప్రోత్సాహం లభిస్తున్నదని. అది తప్పు అభిప్రాయము రచన బాగా లేనప్పుడు సంపాదకులు ఎందుకు ప్రోత్సాహమిస్తారు అలా తక్కువస్థాయి రచనలకు ప్రోత్సాహమిస్తే, వారు తమ పత్రికల నెంతకాలం నడపగలరు! ఒక విధంగా చూస్తే యీనాడు పత్రికలు, రచనలకు కొలత బద్దల్లాంటివి. ఒకానొక రచన పత్రికలో స్థానం సంపాదించుకొన్నదంటె ఆ రచన సాహితీ ప్రపంచంలో కూడా స్థానం సంపాదించుకొన్నట్టే మగవాళ్లలో యింకో అపోహకూడా ఉంది స్త్రీలకు తీరిక ఎక్కువ. అంచేత వాళ్లేమైనా అలా వ్రాసేస్తుండవచ్చు అని. ఇలాంటి అసందర్భమైన ఆలోచనలు తమను తాము సమాధాన పెట్టుకోడానికి మినహా వాస్తవంగా నిజంగావు

'యీనాడు మహాలక్ష్మమ్మగారికి మనం సన్మానం చేస్తున్నాం అంటే, యీ సన్మానం యావత్ రచయిత్రి వర్గానికి మనం అందచేస్తున్న ప్రోత్సాహం అని గుర్తించి ప్రచురింప వలసిందిగా, ఇక్కడ ఎవరైనా పత్రికా విలేఖరులుంటే వారికి నా విజ్ఞప్తి. మన యీ ప్రోత్సాహం అందుకొని మహాలక్ష్మమ్మగారే కాకుండా యితర రచయిత్రులుకూడా ముందుముందు యింకా మంచిమంచి రచనలుచేసి పాఠకలోకాన్ని ఉర్రూతలూరేగించగలరని ఆశిస్తూ నేనింతటితో ముగిస్తున్నాను'

అందరూ చప్పట్లు.

కొంపతీసి యీ మనోరమగారు ఏదైనా పార్టీ క్రామెడ్ కాదుకదా అని అనుమానం కలిగింది నాకు

వాచి చూసుకొన్నాను

యీసారి చప్పట్లు ఐదు విమిషాలు గడిచేయి.

సదరు సన్మానగ్రహీత మహాలక్ష్మమ్మగారు మైకువొద్దకు వచ్చేరు.

చల్లారిపోతున్న చప్పట్లు చావుతెలివి మాదిరి మళ్లా ఒక్కసారి ఆకాశాన్నందుకొన్నాయి.

మహాలక్ష్మమ్మగారు ప్రేక్షకులవైపు ఓ అరనిమిషం చూసేరు. దగ్గలేదు.

మైకు టిక్కుటిక్కు మనిపించలేదు.

ఒకే కూటమికి చెందినవాళ్లం గాబట్టి నాకుకూడా కొంతమంది రచయిత్రులతో పరిచయం కలదు. కాని వేదికపై రచయిత్రిని చూడటం ఇదే మొదటిసారి. స్థూలంగా చెప్పాలంటె మహాలక్ష్మమ్మగారు సంసార పక్షంగా ఉన్నారు. ఆడంబరం లేదు. బహుశా బహుమతులందుకోగానే ఎవరైనా నిరాడంబరంగానే తయారవుతారేమో.

'సభాపతికి, సాహితీప్రియులకు, నా నమస్కారములు. యీ అఖండ సన్మానం అందుకోవటంలో నాకేం చెప్పాలో ఎలా చెప్పాలో తెలియటంలేదు. నామీద మీకున్న ఆదరాభిమానాలకు మీకందరికి మొదట నా కృతజ్ఞత చెప్పుకోవాలి సన్మానానికి మొదట నా అంగీకారం అడిగినప్పుడు ఒప్పుకొనటమో మానటమో తేల్చుకోలేకపోయి, చివరకు ఒప్పుకొని ఇప్పుడు మీ ముందున్నాను నిజం చెప్పాలంటె నేను యీ సన్మానానికి తగను అందుకు కారణం చెప్తాను కారణం చెప్పేముందు మీనుండి నేను క్షమాపణ కోరుకోవాలి. క్షమాపణ ఎందుకో కూడా మీకు తెలియపరుస్తాను. యీ సన్మానం ఇంత బ్రహ్మాండంగా జరుగుతుందని, నేను చెప్పే మాటలకు యింతమంది ప్రేక్షకులు ఆతృతతో ఉంటారని ఊహించక పోవటం నా తప్పే. నాయందు మీకున్న ఆదరణ

'అభిమానం చూసేక నిజం దాచకుండా మీముందు ఉంచాలన్న నిశ్చయానికి వచ్చేను. ఆ నిజం ముందే చెప్పక పోవటానికే మీనుండి క్షమాపణ కోరుకొంటున్నాను. ఆ నిజం చెప్పేముందు మా శ్రీవారిగురించి రెండుమాటలు ఇక్కడ చెప్పటం అవసరం.

'వారికి గత పది సంవత్సరములుగా క్రాస్‌వర్డ్ పజిల్స్ సాల్వ్‌చేసి పంపటం ఒక హాబీ అయింది. వారు ఎంతో శ్రమ పడి సాల్వ్ చేసేవారు ఒక్కొక్కరాత్రి రెండు గంటలువరకు డిక్షనరీ దగ్గర పెట్టుకొని కూర్చొనేవారు. యింత శ్రమ పడి సాల్వ్ చేసినప్పటికి ఒక్కసారికూడా మావారికి కట్టిన రూపాయికూడా తిరిగి రాలేదు.

'అదేమాదిరి వారికి, వివిధ జీవిత దృక్పథాలను తీసుకొని, వివిధ మనస్తత్వాల పాత్రలను' సృష్టించి చక్కటి నవల్సు వ్రాయటం కూడా అలవాటు. ఆ వ్రాసిన నవల్సు పత్రికా సంపాదకులకు పంపితే అనకొన్న టైమ్‌కన్న ముందుగానే అవి తిరిగి వొచ్చెయ్యటంకూడా మామూలై పోయింది. పత్రికా సంపాదకు లెవరైనా దీపావళి పోటీలుగాని, ఉగాది నవలల పోటీలు గాని నిర్వహిస్తే, మావారు, పోటీలో పాల్గొనలేకుండా ఉండలేక పోయేవారు. అవికూడా తిరిగి వొచ్చేవి.

'ఆఖరకు విసుగెత్తి ఒకసారి క్రాస్‌వర్డ్ పజిల్ సాల్వ్ చేసి నాపేరుమీదుగా పంపేరు. అంతే పదేళ్లలో మొట్టమొదటిసారిగా వారికి నూరు రూపాయిలు బహుమతి వచ్చింది. దానితో వారికి దిగజారిపోతున్న ఉత్సాహంమళ్లా బలం పుంజుకొంది. తనపేరులోకన్న నాపేరులో ఏదో మహత్తరశక్తి ఉందని ఓ పిచ్చి నమ్మకం కుదిరింది. ఆ నమ్మకమే యీ సారి ఉగాది నవలలపోటీకి నాపేరు మీదుగా ఒక నవల పంపటానికి కారణ హేతువైంది. వారినమ్మకం వృధాపోకుండా ఆ నవల బహుమతి అందుకొంది. బహుమతి అందుకొన్నాక కూడా నిజం దాచకుండా, సంపాదకులకు చెప్పేద్దామా అని మేమిరువురం తర్జనభర్జనకూడా చేసేం. అయితే అప్పటి కప్పుడే ఆ నవల పత్రికలో సీరియల్‌గా ప్రారంభించింది. ఇంక అప్పుడు నిజం ఒప్పుకొంటె మరికొన్ని, కొత్తసమస్యలు ఉత్పన్నవవౌతాయి. అందుచేత, ఏం చెయ్యాలో తెలియక, తుదకు ఏం చెయ్యలేక ఊరుకొన్నాం. కాని ఇప్పుడు యీ సన్మానం చూసేక పాఠకలోకాన్ని మభ్యపెట్టకుండా నిజం వారిముందు ఉంచడానికే నిశ్చయించుకొన్నాను నిజం ఒప్పుకొనకపోతే, అడ్డాలలోనుండి సాహిత్యానికి సేవకాదుగదా ద్రోహం చేసిన దాన్ని అవుతాను యీ విషయంలో సంపాదకులను, పాఠకులను మభ్యపెట్టడం మా తలంపు గాదని, ఒకానొక సంఘటన, పేర్నమీద నమ్మకం దీనికంతటికి కారణమైందని మీరందరు గ్రహించి, మమ్మల్ని క్షమిస్తే మాకు మనశ్శాంతి లభిస్తుంది. మీరు చేసిన యీ సన్మానం పరోక్షంలో ఉన్న మా శ్రీవారికి చెందుతుంది...' మహాలక్ష్మమ్మగారు ఏదో చెప్తున్నారు.

మీటింగు అయిపోలేదు.

కాని యీ సన్మానం షార్ట్సుగురించి మా ఆవిడకు ఎంత వేగంగా చెప్పేద్దామా అని ఇంటికి బయలుదేరేను నా ప్రక్కగా ఒక కారు శరవేగంతో వెళ్లటం ఆ కారులో ఇందాక మాట్లాడిన ప్రొఫెషనల్ ఆరేటర్ శ్రీమతి మనోరమ ఉండటం గమనించేను. ●

డాక్టర్ కబుర్లు


మధుమేహం ఉన్నవారికి సహాయపడటం ఎలా?

ప్రతివారికీ మధుమేహం వున్న వారెవరో ఒకరు తెలిసి ఉంటారు ఇటువంటి వారు ఇన్సులిన్ తీసుకుంటూఉంటారు కొందరికి ఇన్సులిన్ తీసుకున్న తర్వాత కొన్ని గుణాలు రావచ్చు ఈ గుణాలు భయం కలిగించేట్లు ఉంటాయి అవి వచ్చేవారికి సాయం చెయ్యటం ఎలాగ?

ఈ గుణాలు – హఠాత్తుగా జబ్బు చేసి నట్లుంటుంది, పాలిపోవచ్చు, చర్మం తేమగా అవవచ్చు, చెమటలు పట్టవచ్చు, నాడి వేగం కావచ్చు, కంటి పాపలు పెద్దవి కావచ్చు, వణుకు కూడా పుట్టవచ్చు

ఈ గుణాలు వచ్చిన మనిషి తెలివితో ఉంటే కొంచెంచక్కెర, బెల్లం, పళ్లరసం – తీపిది ఏదయినా సరే, ఇవ్వాలి ఎందరో రోగులకి ఇది తెలుసు కాబట్టి తమతో కొంతతీపిపదార్థం ఉంచుకుంటూ ఉంటారు.

తెలివి తప్పిఉంటే డాక్టరుని పిలవాలి తాగటానికి ఏదీ ఇవ్వరాదు (గొంతుకకి అడ్డం పడవచ్చు) ఇంతలో బుగ్గలో చిటి



2.

కెడు చక్కెర లేక కొంతచక్కెర పానకం ఉందవచ్చు. ఈదక్కెర వల్ల స్పృహ మెల్లిగా రావచ్చు. డాక్టరు ఇంజక్షన్‌వల్ల 'షాక్' రాక పోవచ్చు.

హెచ్. ఎల్. హెర్డెన్‌సొన్
(కాపీరయిటు)

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

జి. ఎస్, తల్లాడ

మీరు భగవంతుని సృష్టి నమ్మకం ఉందన్నారు. ఇది మీకు శాస్త్రీయ విజ్ఞాన దృక్పథం లేదని, లేదా శాస్త్రీయ విజ్ఞానం మీద నమ్మకం లేదని, లేదా శాస్త్రీయ విజ్ఞానం లేదని రుజువుచేయటం లేదా?... అటువంటప్పుడు ఎందరికో ఆదర్శవంతులగు మీరు పిరికితనంతో భగవంతుడున్నాడనటంతో సంఘానికి శాస్త్రానికి ద్రోహం చేసినవారు కారా?

చిత్తం. ఏదో మాట్లాడాను. క్షమించండి. కాని, పోనీ మీ శాస్త్రీయ దృక్పథంతో ఋజువు చేసి భగవంతుడు లేడనీ, ఈ సృష్టంతా కాదని మానవ జరామరణ రహస్యానికి గమనానికీ మానవుడే మూలకారణమని నిరూపించరాదా— మావాంట్లకు కనువిప్పు కల్గించరాదా స్వామీ!

ఎస్. కె. ఆర్, హనుమకొండ

దైవం కోసమో ఉద్యమం దన్న మీ కామెంట్ ఎంతసత్యం. లేకుంటే ఈనాడు దినదినం జరుగుతున్న ఈ విధ్వంసాలు చూస్తూ ఊరుకుంటాడా? ఒకరి భవిష్యత్తుకు ఒకరి పేరాశకి భవిష్యత్తుకు పునాది. అన్యాయమనం కదా?...

ప్రామాణికంగా ఆలోచిస్తే అమానుషమే. కాని దైవం ఎక్కడెంత పొడుగు తాడు వదిల్తున్నాడో— ఉరేసుకొందుకని. ఊహించలేని మనం ఆ తాడుతో ఊయలలూగి ఆనందిస్తూంటాం. ఏమంటారు?

జె. వి. ఆర్, సర్వాయిపాలెం

సెక్సు పుస్తకాలలో సెక్సు. సినిమాల్లో సెక్సు. ఆఖరికి దుస్తుల్లో సెక్సు, అమ్మాయిల పోజుల్లో సెక్సు... సెక్సు సెక్సు ప్రపంచమంతా సెక్సు. మానవుని మనుగడకు జీవనాడివంటి స్త్రీ పురుష సంబంధాన్ని నడివీధిలో నగ్నంగా నిలబెట్టి నవ్వులపాలు చేస్తోంది నేటి వ్యాపారం. కొంత కాలానికి మన ప్రభుత్వం వారు అన్నానికి బదులుగా సెక్సుతినిపించినా ఆశ్చర్యపో నక్కరలేదను కుంటాను...

ఎక్కడో పొరబడుతున్నావు బ్రదర్, ఒకళ్ళు తినిపిస్తే తినగల్గేది కాదు ఈ సెక్సు. చూసేవాడి దృష్టిలోనూ చదివేవాడి మనస్సులోనూ తప్పించి దీనికి ప్రత్యేక స్థానంలేదు. మనం వాడదల్చినదే మన కళ్ళకు కన్పించుతుందన్న విషయం మరిచి పోకూడదు!

సి. ఎస్. ఆర్. ఎమ్, పైడిపాడు

ఎవరైనా ఒకమాట అని అనలేదంటే ఏమనాలి?

అని అనలేదన్నవారిపాపానపోవాలని ఊరుకునవలెనో.

బి. హెచ్. జె. ఎస్, భండేపాక

పిల్లలకు తల్లిపాలు ఇవ్వడంవల్ల తల్లి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని విన్నాను. మరి పిల్లలకు వేరేపాలు ఇవ్వ డంవలన పిల్లల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందా?

తల్లి అనారోగ్య పీడితురాలైతేనూ, డాక్టర్ల సలహా అయితేనూ తప్పించి— పిల్లకు పాలివ్వి తల్లి ఆరోగ్యం దెబ్బతినడం ఉత్త అపోహ మాత్రమే. అపోహ కాదు. అర్థం లేనిది కూడా అవుతుంది. పైపాలు పిల్లలకు పట్టేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే— పిల్లల ఆరోగ్యం దెబ్బతినడం సత్యమే. కాచేటప్పుడు, తగిన నిష్పత్తిలో నీళ్ళు కలిపేటప్పుడు పాలు నిల్వ చేసేటప్పుడు, పాలు పట్టే సీసా పరిశుభ్ర పరిచేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండకపోతే డేంజరే మరి

కె. వి. కె; పి వి కె, మద్రాసు

ప్రస్తుత ప్రపంచంలో జరిగిపోతున్న సాంఘిక దురాచారాలను ముఖ్యంగా స్త్రీలకు జరిగిపోతున్న ఘోరమైన అన్యాయాలను దుయ్యపెడుతూ ఓ పెద్ద వ్యాసరాసి పత్రికలో సీరియల్‌గా ప్రచురించేటట్లు చూడకూడదూ? అందువేత తప్త హృదయాలని కొంచెం ఊరడించినవారవుతారు?

మంత్రాలకు చింతకాయలు రాల్తాయన్న నమ్మకం లేదు సఖీ! అయినా, ఇప్పటికే మీరన్న 'దుయ్యపెట్టే' రచనలు చాలా వస్తున్నాయి:— అవి సాధిస్తున్న ప్రయోజనం చూద్దాం ముందు...

కళ్యాణ్, మెట్‌పల్లి

అక్కయ్యా, [illegible] నాగేశ్వరరావు 'జీవితబంధం', [illegible] శివప్రసాద్ 'శ్రీమతి' నవలల్లో ఈ లోకంలో మగవాళ్ళు చెడిపోవడానికి ఎక్కువభాగం ఆడవాళ్ళే అని రాశారు. మరి దీనికి మీరేమంటారు?

అందానికేముంది తమ్ముడూ అది ఆ రచయితల అభిప్రాయం కావచ్చు.... మరి ఈ చెడిపోయే ఆడవాళ్ళనంతా ఎవరు తయారు చేస్తున్నారో ఏ రచయిత్రో రాసే ఉంటుంది చదివి చూద్దాం మంచిది!

ఎ. ఎస్. హెచ్. ఆర్, లంకలకోడేరు

విశాలమైన ఈజగతిలో ఎన్నో లక్షల యుక్త ప్రాణులు స్వేచ్ఛగాను సుఖంగా పాపాల కింద పడి నలిగిపోతున్నాయి కదా? వాటికొరకు సమాజానికి మన వ్యక్తిగా రెండు చుక్కల కన్నీటిబొట్లు రాల్చకలిగే సింధువాహృదయం వేరుకుందా అక్కయ్యగారూ.

మీరు సంగతిమా "దీన స్త్రీ జనాన్ని" గురించే రాశాను నా తపస్సుకు తృప్తి నందింది తమ్ముని బాంటి వాడా! నే పొరబడలేదు కదా?!

జి. జె. ఆర్, అనంతపురం

ఏ సప్తాహాల్లో సాగరు చూస్తే...

చిరునవ్వుల పొంగి ప్రవహిస్తున్నారు. అదేలెక్క పోతే పత్యం భోజనం చాలా ఆరోగ్యమే గాని జబ్బు ఉండదు బ్రదర్.

ఎమ్. ఎస్, ఖమ్మం

వంటింట్లో ఆధునిక పరికరాల వాడే కంపై ఓ వ్యాసం రాస్తారా?

రాయొచ్చు. కాని ఎంత ఆధునిక పరికరాలు వాడినా ప్రేమమైన ఆడదాని చేయి వంటకు మెరుగు దిద్దకపోతే— ఆ భోజనం రుచించదు సుందరిగారూ మరిచి పోకండి దరాలు!

డి. ఎస్. పి, ఏరాల

సి. ఐ. డి. డిపార్టుమెంటులో చేరాలంటే అర్హతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసు కోవాలని ఉంది...

డైరెక్టర్, సి. బి. ఐ.కి వ్రాస్తే వారు మీకు కోరిన అన్ని వివరాలూ తెలియచేస్తారు.


ఎల్. వి. ఆర్, వరంగల్లు

అసభ్య వస్త్రధారణపై మీ అభిప్రాయం వివరించండి

వస్త్రధారణ అసభ్యం అని నేను అభిప్రాయపడ్డం లేదు!

భారత దేశములో కొనబడు ప్రతి 10 రిఫ్రిజరేటరులలో 6 ఉన్నవి

ఆల్విన్!



ఎందుకంటే, ఆల్విన్ రిఫ్రిజరేటరులలో మాత్రమే ఈ లాభాలు ఉన్నవి :

- మీ యవసరమునకు దగినట్లుగా అనేక రకములు—కింగ్‌ఫ్రిజ్, క్వీన్‌ఫ్రిజ్, స్నోఫ్రిజ్, మినిఫ్రిజ్—250 లిటర్ల నుండి 100 లిటర్ల పరిమాణం వరకు
- లోపల బయటకూడా సుందరమైన రూపు, దానితో కలిసిన గొప్ప డిజైను.
- లోపల వాడుకొనుటకు వీలైనంత ఎక్కువ స్థలము ఉండేటట్లు ఊహాజనకమైన నిర్మాణము.
- డబ్బుకు అత్యధికమైన విలువ—ఉపయోగించగల ప్రతి లిటరు పరిమాణమునకు తక్కువ ధర.
- అతి తక్కువ విద్యుచ్ఛక్తి ఖర్చు
- నిశ్శబ్దమైన నడపడి
- దేశవ్యాప్తంగ ఉన్న డీలర్లు, సర్వీస్ స్టేషనులు—100కి పైగా పట్టణాలలో మీరెప్పుడు పిలిచినా తయార్
- పూర్తిగా ఉచితమైన "సర్వీస్" గ్యారంటీ—బదిలీచేసినా, బహుమతిగా యిచ్చినా యీ గ్యారంటీ ఉండును—దేశవ్యాప్తముగానున్న అధికారమొందిన అన్ని సర్విస్ స్టేషన్లవద్ద యీ గ్యారంటీ చెల్లును.




దిహైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ లి.,
సనత్‌నగర్, హైదరాబాద్—18

ASP/HAM/P-35

ఆల్విన్ ఆథరైజ్‌డ డీలర్లు మరియు సర్వీసు స్టేషనులు: ఆగ్రా, అహమదాబాద, అహమద్‌నగర్, అలహాబాద్, అంబాలా, అమృతసర్, అనంతపూరు, అసన్‌సోల్ బెంగుళూరు, బేరిల్లీ, బరోడా, బెల్గాం బర్హంపూర్, భాగల్పూర్, భిలాయ్, భోపాల్, భువనేశ్వర్ బొకారో బొంబాయి 4, కలకత్తా 3, కాలికట్/కోజికోడ్, చండీగర్, కోయంబత్తూర్, కట్టక్, డేరాడూన్, ఢిల్లీ 5, దర్భాంగ, దుర్గాపూర్, ఏలూరు, ఎర్నాకుళం/కొచ్చిన్, గౌహతి, గోవా, గుంటూరు, గ్వాలియర్ హుబ్లి, హైదరాబాద్, ఇండోర్, జబల్‌పూర్, జైపూరు, జంషెడ్‌పూర్, ఝరియా, జోద్‌పూరు, జలందర్, కాకినాడ, కాన్పూరు, ఖరగ్పూరు, కటిహార్, కొల్హాపూర్, కోర్బా, కొట్టాయం, లక్నో, లూధియానా, మదరాస్ 3, మధురై, మంగుళూరు, మీరట్, మొరాదాబాద్, నాగపూరు, నెల్లూరు, పఠాన్‌కోట, పాటియాల, పాట్నా, పాండిచ్చేరి, పూనా, క్విలన్, రాయపూరు, రాజమండ్రి, రాజకోట, రాంచి, రూర్కెలా, సేలం సహారన్‌పూరు, షోలాపూర్, శిలిగుడి, సూరత్, టిన్‌సుకియ, తిరుచిరాపల్లి, తిరునల్వేలి తిరువేంద్రం, టూటికోరిన్, ఉజ్జయిన్, వారణాసి, వేలూరు, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్లు.

ఎప్పుడు కష్టపడి యింటికి అవసరమైన వస్తువులు డీలర్లు సరఫరా చేయబడుచున్నారు. ఆల్విన్ డీలరు నడిగి రోగ వాకు ప్రాప్తి పూర్తి వివరాలు పొందండి!



"సత్తెకాలపు సత్తెయ్య"లో శోభన్‌బాబు, చలం, విజయలలిత

చిత్రసమీక్ష :

సత్తెకాలపు సత్తెయ్య

ఒకే పాత్రమీద కేంద్రీకృతమైన కథ అన్నిరకాల ప్రేక్షకుల్ని సమంగా అలరించడం కష్టం. ఇంత కష్టతరమైన కథని ఆకర్షణీయంగా మలచి ప్రేక్షకులకు మంచి రిలీఫ్ నందించిన చిత్రం ప్రసాద్ ఆర్ట్స్ వారి 'సత్తెకాలపు సత్తెయ్య.'

దేవత లాంటి మనసు గల ఒక అమ్మాయి శాంతి, మనిషి ఎదిగినా అలాంటిమంచిపోయి మనస్తత్వమేకల ఒక సత్తెకాలపు సత్తెయ్య కథ ఇది.

టిఫిన్ కారియర్లు మోసే సత్తెయ్య ఒక కథానాయకుడా? బాక్సాఫీసు సూత్రాలు తెలిసున్న వాళ్ళు ఇంతటి సాహసం చెయ్యగల్గుతారా? అని అనేక ప్రశ్నలు పుదయించాయా అంటే అందుకు అర్థంలేక పోలేదు. టిఫిన్‌కారియర్లు మొయ్యేడమంటూ పుంటుందని ఆంధ్రప్రజలెంతమందికి తెలుసూ? అనేది కూడా ఒక ప్రధాన విషయమే. అయినా చిత్రం ఉత్సాహంగా నడుస్తున్నప్పుడు ఇవేవీ అడ్డరావు. అదే ఈ చిత్రంలో గొప్పతనం. ఒక సరికొత్త పాత్రను పరిచయం చేస్తూ, ఆ పాత్రను ఎంత విజయవంతంగా చిత్రీకరించవచ్చో చూపించారు కథా స్క్రీన్‌ప్లే రచయితా దర్శకుడూ అయిన కె. బాలచందర్.

దర్శకత్వంలో బాలచందర్ ఎంత ప్రతిభ కనపరిచారో అంతకంటే ప్రజ్ఞాయుతంగా నటించారు చలం. చలం ఇదివరకు నటించిన పాత్రల తీరు వేరు, ఈ పాత్ర దారి వేరు. సత్తెయ్యపాత్ర చలం నట జీవితంలో ఒక మైలురాయి. వినోదమూ విషాదమూ మిళితమైన ఈ పాత్రని చలం అతి సమర్థనీయంగా పోషించి జనాన్ని బాగా ఆకట్టుకోగల్గారు. అలానే బేబీ రోజారమణి. రోజారమణి నటనలో పరిపక్వత కొట్టొచ్చినట్టు కనపడింది. అర్థవంతమైన భావప్రకటన ఆ పాత్రని సజీవంగా తీర్చిదిద్దింది. అయితే ఈ పాత్రని కథకోసం బాగా ఉపయోగించుకోవడంవల్ల ఆమెకోరికలు కొంచెం అతి అనిపిస్తాయి. ఆమెకోసం సత్తెయ్య చేసేపనులూ వింతగానే కనపడతాయి. బాక్సాఫీసుకోసం ఆ మాత్రం అసహజత్వం లేకపోతే బాగుండదుమరి! శోభన్‌బాబు రాజశేఖర ప్రేమాయణం చాల సహజంగా వుంది. వారిపాత్రలు చిత్రానికి వన్నె తెచ్చాయి. విజయలలిత పాత్రను దిద్దడంలో కొంత అశ్రద్ధ కనిపించినా ఆమె చాకచక్యంగా నటించి ప్రశంసా పాత్రురాలు కాగల్గింది. గుమ్మడి, యస్వరలక్ష్మి 'సుడిగుండాలు టైప్' తలిదండ్రులుగా హృద్యంగా నటించారు.

యం. యస్ విశ్వనాథం సంగీతం చాలా హాయిగా సాగిపోయింది. అంత వివేకవంతంగానూ కెమెరా చిత్రీకరించింది. ఇప్పుడు ఆంధ్రదేశమంతటా ప్రదర్శింపబడుతున్న 'సత్తెకాలపు సత్తెయ్య' చిత్ర నిర్మాత వి. కె. ప్రసాద్ బహుధా ప్రశంసనీయులు.

—సేకర్ రాజా

సినిమా

'మామంచి అక్కయ్య' నిర్మాత శ్రీ ఆనందమోహన్, కోవలం వస్తారా? అని అడగడం, ఓ. ఎస్. అని నేను అనడంతో అంబాసిడర్ రయ్‌మంటూ గంటసేపట్లో కోవలం చేరడం అనుకోకుండా జరిగిపోయింది.


మేము వెళ్ళిన పది నిమిషాలకు శ్రీయుతులు రాజబాబు, రమాప్రభ (మేకప్‌లో) కెమెరా స్వామిచెప్పిన యాంగిల్స్‌లో నిలబడడం, దర్శకుడు శ్రీ ఆదుర్తి నరసింహామూర్తి 'స్టార్ట్'కు రాజబాబు, రమాప్రభ పాడుతూ ఆడసాగారు.

రాజబాబు : బుల్లెమ్మా, బుల్లెమ్మా (అంటూ కన్ను గీటుతాడు)

రమాప్రభ : బుల్లోడా, బుల్లోడా ఓ సినిమా బుల్లోడా (అంటూ రాజబాబును తన కౌగిలిలో బంధిస్తుంది) 'కట్ ఓ. కే' — అన్నారు దర్శకుడు. 'మన అదృష్టంకొద్దీ సూర్యభగవానుడు తన విజస్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఇం



'నీళ్ళకన్యాణి—దొంగలరాణి'లో విజయలలిత


చూచి ఆనందించండి!
శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్
సగర్వంగా సమర్పించు
విచిత్ర కుటుంబం
దర్శకత్వం:
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత:
వి.కె.వి.సుంకవల్లి
మాటలు
భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు:
డా॥ సి.నారాయణరెడ్డి
సంగీతం
టి.వి.రాజు
కెమెరా:
ఆర్.సంపత్
ఆంధ్ర-సీడెడ్: విజయా
ఒరిస్సా: లక్ష్మి



"ఆత్మీయులు"లో నాగేశ్వరరావు, చంద్రకళ

రోజు మాక్సిమమ్ చిత్రీకరించాలి సుమా' అంటూ శ్రీ నరసింహమూర్తి చురుకుదనాన్ని ప్రదర్శించారు మధ్యాహ్నం నాల్గింటికి ముప్పాతికపాట పూర్తయింది. 'మిగతాది రేపు తీసుకుందాం' అనడం, ఎవరి దారిన వాళ్ళు వెళ్ళడం జరిగిపోయింది.

* * *

సినిమా

విజయా గార్డెన్స్‌లో 'కథానాయకమొల్ల' పాటల రికార్డింగు జరుగుతుందని తెలిసింది వినదామని వెళ్ళాను శ్రీ ఘంటసాల, సుశీల మైక్‌ముందు నిలబడి శ్రీ కోదండపాణి ఆదేశానుసారంగా పాటను ఆలాపించారు. వారి పాటను వింటుంటే స్వర్గలోకంలో ఉన్నట్టు అనిపించింది. అంతటి తియ్యటి పాటను శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి రాశారు

'దొరవో ఎవరవో
నాకొరకే దిగిన దేవరవో'
అంటూ శ్రీమతి సుశీల పాడితే
'వలచి పిలిచేనని
నను పిలిచి పిలిచి
అలిసేనని'

అంటూ శ్రీ ఘంటసాల జతకలిపారు. రసానుభూతి కల్గించే ఈ పాటను శ్రీయుతులు హరనాథ్, వాణిశ్రీలు 'కథానాయక మొల్ల' చిత్రంలో పాడగలరని. ఆ చిత్రా



'భలేరంగడు'లో వాణిశ్రీ

నికి దర్శకత్వం నిర్వహిస్తున్న మీ అభిమాన హాస్య నటుడు శ్రీ పద్మనాభం వ్యక్తపరిచారు: ప్రేక్షకుల్లో భక్తి తాత్పర్యాన్ని పెంపుచేసేందుకు శ్రీ పద్మనాభం పూనుకోవడం అభినందనీయం. ఈ చిత్రం జులై 9న ప్రారంభించబడుతుంది.

* * *

చిత్రకారునిగా గణుతికెక్కిన శ్రీ బాపు దర్శకుడిగా మెచ్చుకోబడుతున్న శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ చిత్రకల్పన బ్యానర్‌లో నిర్మిస్తున్న నవరస భరితమయిన చిత్రంయొక్క షూటింగు దాదాపు

సినిమా డైరీ

● సురేష్ మూవీస్ షూటింగులో శ్రీ నాగేశ్వరరావు జూన్ 28 నుండి 30 వరకు పాల్గొని, జులై 1 న జగపతి 'అక్కాచెల్లెలు' షూటింగులో కలుసుకునేందుకై హైదరాబాదు వెళ్ళారు.

● సారథి స్టుడియోస్ నిర్మించిన 'ఆత్మీయులు' జులై 17న నవయుగా, ద్వారా విడుదలౌతుంది. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన యీ చిత్రానికి శ్రీ వి. మధుసూదనరావు దర్శకుడు, శ్రీ రాజేశ్వరరావు సంగీత నిర్దేశకుడు.

● గౌతమ్ పిక్చర్స్ 'అలీబాబ నలభై దొంగలు' చిత్రం యొక్క షూటింగు జులై 5 నుండి 12 వరకు జరిగింది. శ్రీ రామబ్రహ్మం నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ విఠలాచార్య దర్శకుడు, శ్రీ ఘంటసాల సంగీత దర్శకుడు.

● రెడ్డి అండ్ కో వారి 'ధర్మపత్ని' షూటింగు జులై 1 నుండి 6 వరకు ఎ. వి. ఎం. లో జరిగింది. ముఖ్య నటీనటులు పాల్గొన్న సన్నివేశాలను శ్రీ బి. ఏ. సుబ్బారావు చిత్రీకరించారు.

● మహాలక్ష్మి పిక్చర్స్ షూటింగు ప్రసాద్‌లో జరిగింది. శ్రీ నందనరావు దర్శకత్వంలో ప్రధాన నటీనటులు నటించారు.

● శ్రీకాంత్ ప్రొడక్షన్స్‌వారి షూటింగు వీనస్‌లో జరిగింది. శ్రీ వి. రామచంద్రరావు దర్శకత్వంలో శ్రీయుతులు కృష్ణ, పద్మనాభం, రామకృష్ణ, వాణిశ్రీ పాల్గొన్నారు.


తప్పకచూడండి!
శ్రీలక్ష్మీనారాయణ కంబైన్స్
కదలడు వదలడు
దర్శకత్వం: బి. విఠలాచార్య నిర్మాతలు: కె. సీతారామస్వామి, జి. సుబ్బారావు
VIJAYA

పూర్తి కావస్తుంది. కథలో నూతనత్వం, సంభాషణల్లో పదసౌష్ఠవం, సంగీతంలో అమృతకలశం, దర్శకత్వంలో నైపుణ్యం, నాగేశ్వరరావు నటనలో వుద్వేగం యీ చిత్రంలో కనిపించే ప్రత్యేక అంశాలు అనేది పలువురి అభిప్రాయం. లక్ష్మీ ఫిలింస్‌ద్వారా విడుదలకానున్న ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావు విభిన్న మనస్తత్వాలు గలిగిన అన్నదమ్ముల పాత్రలను ప్రత్యేక ప్రతిభతో పోషించారని రషస్ చూసినవారి అభిప్రాయం. 'సాక్షి'లాంటి ఎక్స్‌పెరిమెంటల్ చిత్రాన్ని నిర్మించి ప్రేక్షకుల్లో నయితే నేమి, పత్రికలలో నయితేనేమి తనకొక ప్రత్యేకతను యేర్పరచుకున్న ఈ కథా కారులకు చిత్రకల్పన నిర్మించే చిత్రం సేయను మాత్రమేగాక వారి శ్రమకుదగ్గ ఫలితాన్నికూడా యివ్వగలదని ఆశించవచ్చు.

* * *

ప్రఖ్యాత రచయిత శ్రీ ఆపేధర్మారావు పద్ధ శిక్షణపొందిన శ్రీ కోట రామ్మోహనరావు 'వైకుంఠపాళి' చిత్రానికి రచయితగానే గాక దర్శకుడిగా కూడా వ్యవహరిస్తూ, మీకు అన్నివిధాలా పప్పేరికిలో కథాపాత్రలను మలచి, కదలో కనిపించే సన్నివేశాలు మీ హృదయాల్లో నిలిచేవిధంగా చిత్రాన్ని సర్వాంగసుందరంగా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ

సినివార్త

హరనాథ్ నాయకుడిగాను, శ్రీమతి కృష్ణ కుమారి నాయికగాను (ద్విపాత్రాభినయం) నటిస్తున్నారు. ఇప్పటికి ఏడు రీళ్ల చిత్రం, అయిదు పాటల రికార్డింగు పూర్తయింది. పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలకానున్న ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను రేలంగి, రాజనాల, త్యాగరాజు, ప్రసాదు, ఏడిద నాగేశ్వరరావు, హనుమయ్య, రమాప్రభ, ఛాయాదేవి, రమాదేవి పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ వేణు సంగీతాన్ని, 'జాగీర్దార్' ఛాయాగ్రహణాన్ని, కె నరసింహారావు కళా దర్శకత్వాన్ని, పసుమర్తి నృత్య దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. శ్రీ రామ్మోహనరావు బహుముఖ ప్రజ్ఞా ప్రాభవాలను యీ చిత్రం వెల్లడిచేస్తుంది.

* * *

'సిపాయి కూతురు' చిత్రంలో కథా నాయకుడిగా నటించి, 'శ్రీ కృష్ణావతారం' చిత్రంలో సుయోధన సార్వభౌముడిగా ప్రశంసనీయంగా నటించిన శ్రీ సత్యనారాయణ మనకున్న మంచి నటుల్లో ఒకరనడం అతిశయోక్తి కాదనుకుంటూ. వృత్తిపై నమ్మకం, కళపై విశ్వాసం, ఆత్మస్థైర్యం యెవరికి వున్నా, యెప్పటికైనా 'మంచి' జరిగితీరుతుంది అనడానికి శ్రీ సత్యనారాయణ ప్రత్యక్ష సాక్ష్యం. శ్రీ సత్యనారాయణ మాంబళంలోని లక్ష్మీ కాలనీలో ఒక చక్కటి బంగళా కొన్నారు.

సినీ తళుకులు

ప్రముఖనటి కుమారి జయలలిత యింటి వద్ద 'గూర్ఖా' కావలి లేదట; అందుకే ఆమెను చూడటానికి అభిమాన ప్రేక్షకులు వందల సంఖ్యలో వస్తున్నారట.

క్యారెక్టర్ నటి శ్రీమతి పుష్ప వారు జానకి ప్రతి రోజూ 'అనాధ శరణాలయం'లోని ఒక విద్యార్థికి కావలసిన ద్రవ్యాన్ని సహాయం చేస్తున్నారట.

ప్రముఖ నటీనటులకు హాలీవుడ్‌లో వలె మద్రాసులో కూడా ప్రత్యేక మేకప్ గదులను కేటాయిస్తున్నారు.

'పే ద పి ల్ల లు'

అనురాధా పిక్చర్స్‌వారి 'పేదపిల్లలు' గోల్డెన్ స్టూడియోలో నిర్మించబడుతూంది. ఇందులో హరనాథ్, వాణిశ్రీ, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రాజబాబు, గుంటూరు వెంకటేష్, విజయలలిత, గీతాంజలి, ఛాయాదేవి, రత్నశ్రీ; కొత్త నటుడు టి. ఎల్లారెడ్డి నటిస్తున్నారు రచన—పాటలు, దేవులపల్లి కృష్ణశాస్త్రి. రత్నం. ఛాయ—సేనరాజ్, కూర్పు—అంకిరెడ్డి, కళ—సోమనాథ్, సంగీతం — ఎస్. రాజేశ్వరరావు, మేకప్—రాజన్, నిర్వహణ—వి. దావన్ రెడ్డి, నిర్మాత—అనూరాధ, దర్శకత్వం—కె. యం. దాస్. ఇటీవల దేవులపల్లి కృష్ణశాస్త్రి వ్రాసిన 'గడియాగనా...ఒక్క గడియాగనా' అనే యుగళగీతాన్ని బాలసుబ్రహ్మణ్యం, సుశీల పాడగా హరనాథ్, వాణిశ్రీలపై చిత్రీకరించారు మరొక పాట ఎస్. ఆర్. ఈశ్వరి పాడగా రికార్డు చేశారు. ఇప్పటికి ఆరు రీళ్లు అయింది.

* * *



"ఖాందాను"లో కృష్ణంరాజు, విజయలలిత



'ప్రేమకానుక'లో హరనాథ్, విజయనిర్మల

ము...ము...ముద్దంటే మోజే అంటూ 'అదృష్టవంతులు' చిత్రంలో కుమారి విజయలలితను మురిపించిన శ్రీ నాగేశ్వర రావు 'అమ్మాయి ముద్దుతప్పా, లవు రవురా నీకు సిగ్గ'

అంటూ కుమారి భారతిని సురేష్ మూవీస్ చిత్రంలో ప్రశ్నించారు భారతి వూరుకుందా? ఏంచేసిందో మీకు తెలియాలిగా. 'అబ్బాయి ముద్దురైపే, కావాలి చాటు మాటే' అంటూ శ్రీఅక్కినేనిని సమీపించింది. అప్సరసలా వుండిన భారతిని శ్రీ నాగేశ్వర రావు తన బాహు బంధాల్లో యిరికించేసారు. ఆపైన యేం జరిగింది? ప్రేమికులిద్దరూ దంపతులయ్యారా? భారతి నాగేశ్వరరావు కేవసౌతుంది? అనెడి సందేహాలను శ్రీ రామానాయుడు తన చిత్రం ద్వారా తీర్చగలరు. హుషారయిన యీ పాటను కలర్‌లో చిత్రీకరించారు. శ్రీ జి. వి. శేష గిరిరావు దర్శకత్వంలో యీ సన్నివేశం విజయా గార్డెన్స్‌లో చిత్రీకరించ బడింది. ఈ చిత్రంలో శ్రీ నాగేశ్వర రావు ద్విపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా వున్నట్టు తెలుస్తోంది. శ్రీ తురయూర్ మూర్తి కథకు శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ



'మాటకారి యుడు'లో నాగభూషణం కాంచన.

సంభాషణలను సమకూర్చగా శ్రీ విశ్వనాథన్ సంగీతాన్ని, శ్రీ భాస్కర్ ఛాయాగ్రహణాన్ని, శ్రీ రాజేంద్రకుమార్ కళాదర్శకత్వాన్ని నిర్వహించిన ఈ చిత్రం నవయుగ ద్వారా సెప్టెంబరులో విడుదల కాగలదని తెలుస్తోంది. శ్రీ రామానాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీమతి లక్ష్మీ వేసిన నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఇదే ప్రధాన పాత్రలను శ్రీయుతులు జగ్గయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, పండరీబాయి పోషిస్తున్నారు.

సినిమా

బికీగా ఉండటం సరదా

శ్రీ రామానాయుడు మరుకయిన వ్యక్తి ఎప్పుడూ బికీగా వుండడం ఆయన కిష్టం. అందుకే ఆగస్టులో 'ఎమ్మెస్సార్' అనేది ఒక చిత్రాన్ని తమిళంలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం విజయా సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరుపై నిర్మిస్తారట, మరొక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో శ్రీ నాగేశ్వరరావు నాయకుడిగా

సెప్టెంబరు అక్టోబరు మాసాల్లో ప్రారంభిస్తారట

రామారావుకి జరిగిన అన్యాయానికి కారకులు?

గర్జనన్నియంటి ప్రసాద్ స్టూడియోలో నిన్నాలు నేను చూసిన దృశ్యాన్ని మీకూ చెప్తాను.

శ్రీ ఎన్. టి. రామారావు అటూ యిటూ పచార్లు చేస్తూ ఆకాశన్ని భూమిని ఏకంగా చూడడం చేత కొంతుకున్నాడా అని చూస్తూ దగ్గరగా వెళ్ళి పలకరించాను. శ్రీ రామారావు ముఖంలో విషాదచ్ఛాయలు కనిపించాయి మనం [illegible] అనుకున్నట్లు అనిపించింది ఆయనలో. ఎర్రబడి వున్నాయి. విరక్తిగా వున్న శ్రీ రామారావు 'విధి'ని గూర్చి నిందించిన వేదాంతపాఠాన్ని మీయాతి [illegible].

'విధి ఒక విషనాయకం'

విషాద కథలకు అది విశేషం'— ఈ పాటన బట్టి శ్రీ రామారావు జీవితంలో పెనుతుఫాను యిప్పుడే వుంటుందని వాతో బాటు మీరూ అనుకుంటారు. ఆపదలో, అదునుకనే శ్రీ రామారావుకు జీవితంలో జరిగిన అన్యాయం యేమిటి? ఆయనకు కారకులెవరు? వారికి మన [illegible] యెప్పుడుతుందా? అనగ ప్రశ్నలకు 'మాతృదేవత' చిత్రమే సమాధానం యివ్వగలదు. ఈ చిత్రంలో బాధలకు విధియే కారణమని చెప్పే పాట శ్రీ నారాయణరెడ్డి కలం నుంచి వెలువడింది. శ్రీమతి సావిత్రి దర్శకత్వంలో శ్రీ రామారావు సుప్రీతంగా నటించారు. శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ స్క్రీన్‌ప్లే, మహదేవన్ సంగీతాన్ని, బి. ఎస్. కృష్ణ ఆర్టు, ఎడిటింగ్ అండ్ సింగ్ కెమెరాను, పీతాంబరం మేకప్‌ను, మూర్తి కూర్పును నిర్వహిస్తున్నారు. చక్కటి కథలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే వున్నారు. 'తోడికోడళ్ళు', 'ఆడపడుచు', 'సంసారం' చిత్రాల సరసన 'మాతృదేవత' అందుకో గలదని భావిస్తున్నారు. ఈ చిత్రాన్ని పూర్వాపిత్రుల్ని విడుదల చేస్తారు. ఈ చిత్రంలో కుమారి చంద్రకళ మిమ్మల్ని తన చలాకీ నటనతో చక్కిలిగింతలు పెట్టగలదని తెలుస్తోంది.

—శ్రీనివాస్

ఉమర్ ఖయ్యాం

శ్రీ ముద్దుకృష్ణ అనువాదం. క్రౌను 15+75+10 పుటలు. వెల పాదా ప్రతి రూ. 2—50 మేలు ప్రతి రూ. 2—50, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరు రోడ్, విజయవాడ—2.

గతాన్ని గురించి విచారించక భవిష్యత్తును నమ్మకోక వర్తమానంలోనే మానవుడు సుఖంగా జీవించాలనీ, మనస్సును ఆకర్షించే మగువ, మధుపాత్ర ప్రక్కను ఉన్నప్పుడే సౌఖ్యం లభిస్తుందనీ మధురకవి అయిన ఉమర్ ఖయ్యాం సిద్ధాంతం రుబాయీలనే అతని పారశీక కవితా గీతికలు యావత్ప్రపంచంలోని రసిక హృదయాలను ఆకర్షించాయి. గత శతాబ్దిలో ఫిడ్జెరాల్డు ఆంగ్లంలో కూర్చిన తర్జుమా వెలువడేవరకూ ఉమర్ ఖయ్యాన్ని గురించి చాలా మందికి తెలియదు. వాటిని చదివిన తర్వాత—ఖయ్యాం సిద్ధాంతాల సంగతి యెలా వున్నా, రసవంతమైన ఆయన కవితా ధోరణి మెచ్చుకోనివారు లేరు.

ఇప్పుడు ప్రపంచంలోని నాగరక భాషలన్నిటిలోకీ ఖయ్యాం రుబాయత్ తర్జుమా చెయ్యబడింది. ఫిడ్జెరాల్డు అనువాదం కొన్నిచోట్లలో మూలాభిప్రాయాన్ని సమంగా వ్యక్తం చెయ్యలేదని అంటారు. ఆవిషయాన్ని నిర్ణయించే అధికారం ఆంగ్ల—పర్షియన్ భాషలు రెండూ బాగా తెలిసిన వారే నిర్ణయించాలి. అనువాదకులందరూ ఫిడ్జెరాల్డు అనువాదం పైనే ఆధారపడి అనువాదాలను సాగిస్తూ వున్నారు. దీని అనువాదాలు తెలుగులో కూడా ఎన్నో వెలువడి ఉన్నాయి.

ప్రసిద్ధికెక్కిన కవుల గ్రంథాల్లో ఇతరులు తమ రచనలను ప్రచారంకోసం చొప్పించే ఆచారం ఎప్పటినుంచో వున్నది ఆ రీతిగానే ఖయ్యాం రచించని రుబాయీలు కొన్ని ఆయన గ్రంథంలో ప్రవేశించాయని చాలా మంది అభిప్రాయం. ముద్దుకృష్ణగారు బాగుగా పరిశీలించి అధిక పాఠాలను విడిచిపెట్టి సరియైన మూలానికే అనువాదం కూర్చినట్లు తెలుస్తున్నది.

కొన్ని దశాబ్దాలకు ముందే ఉమర్ఖయ్యాం గీతాలు తెలుగులోకి రాసాగినాయి ఈ నడుమ చాలా మందికి ఉమర్ ఖయ్యాం మీద మోజు కలిగింది ఎన్నో అనువాదాలు వస్తున్నాయి. రుబాయిని గీత పద్యంగా కూర్చడం ఎంతో అనుకూలమని అంటరూ ఆపద్ధతినే అనుసరిస్తున్నారు. ఇదివరలో కీ. శే. దువ్వూరి రామిరెడ్డిగారు పానశాల అనే పేరుతో చిన్ని పొత్తంలో అనువదించారు గీత పద్యరూపంగా వెలువడిన వాటిలో శ్రీ ముద్దుకృష్ణగారి రచన ఉత్తమశ్రేణికి చెంది వున్నది మూల భావాన్ని రసవంతంగా నాల్గు పాదాలలో ఇరికించడం కష్టం అందువల్ల ఇందులో కొన్ని ఐదు పాదాలతోనూ, కొన్ని ఆరు పాదాలతోనూ కూడా నడిచాయి అయినా నడక సాఫీగానూ రసవంతంగానూ ఉంది. మచ్చునకు—

'మంచివారని మనము ప్రేమించినట్టి
వారిలోపల ఉన్నట్టి సారమెల్ల
పిధియు, కాలము తెగ పిండివేసిరి కద!
వారు లమవంతు మధురిమ మారగించి
చల్లగా జారిపోయిరీ జగతినుండి'

ఖయ్యాం రచనలేవో, తర్వాత చేరినవేవో గ్రహించి రచయిత పరిష్కరించిన 75 రుబాయీలనే అనువదించారు. కాగితానికి ఒక పక్కనే పక్కన శిల్పం నడుమ ఒక్కొక్క గీతమూ చక్కగా అచ్చువెయ్య బడింది. పుస్తకం చివర గీతాల భావాన్ని అర్థం చేసుకోడానికి ఉపయోగించే టిప్పణి, గీత సూచిక చేర్చబడి వున్నవి. గ్రంథం మొదట ఉమర్ ఖయ్యాం జీవిత చరిత్రను గురించీ, ఆయన రుబాయత్తును గురించీ, వివరాలున్నవి. ఉమర్ ఖయ్యాం సందేశం ప్రత్యేకంగా వివరించ బడింది. రచయిత స్వవిషయాన్నీ, అనువాద పద్ధతినీ గురించి ప్రత్యేక ప్రత్యేకంగా సంగ్రహ వ్యాసాలు చేర్చ బడ్డాయి. ముచ్చటైన త్రివర్ణ చిత్రం వున్న జాకెట్తో కూడా ముద్రణ ఆకర్షణీయంగా ఉన్నది. దీన్ని రచించిన ముద్దుకృష్ణగారికీ, చక్కగా ముద్రించి ప్రకటించిన విశాలాంధ్ర ప్రచురణాలయం వారికీ అభినందనలు.

—ఆంగీరస

శ్రీ పడాల రామారావు రచనలు

3 సంపుటాలు క్రౌన్ ఆక్టేవో సైజు. ప్రచురణ ఆంధ్రశ్రీ పబ్లికేషన్స్, రాజమండ్రి—3

'1757'—170 పేజీలు. పాదా ప్రతి రు. 4—00 బైండు రు. 5—00

'1857' — 306 పేజీలు. పాదా ప్రతి రు. 6—50 బైండు రు 8—00

'1947'—400 పేజీలు. పాదా ప్రతి రు. 8—50 బైండు రు 10—00

సుమారు వెయ్యి పుటల ఈ మూడు సంపుటాలలో 1757 నుంచి 1947 వరకు జరిగిన భారత స్వాతంత్ర్య సమర చరిత్ర అద్భుత శైలిలో వర్ణిత మయింది

మన స్వాతంత్ర్య సిద్ధికి తోడ్పడిన వీరుల చరిత్రలు, విప్లవోద్యమాల చరిత్రలూ ఈ 1947 లో చిత్రించ బడ్డాయి

ఈ మహా విప్లవ చరిత్ర రచనలో శ్రీ పడాల ఏవిషయం ఎత్తుకున్నా, ఏ సంఘటన వర్ణించినా సత్యం ఉట్టిపడుతూ, నెత్తురుడుకెత్తిస్తుంది, ఉత్సాహంతో పాటు ఉద్రేకం కలుగుతుంది రచనలో జీవం తొణికిసలాడుతుంది ఇదే ఆయన ప్రత్యేకత

మూడు పెద్ద గ్రంథాలుగా వున్నా, ఈ చరిత్ర అంతా ఒక్క పూపున చదివి పూర్తిచేస్తేగాని వదల బుద్ధి పుట్టదు చదివిన తరువాత— ఇంతటి విప్లవ చరిత్ర మన వెనుక దాగివుందా? ఇన్ని అద్భుత సంఘటనలున్నవా? వీటన్నింటికీ కారకులైన మహావ్యక్తులు ఇంతమంది ఉన్నారా? అని ఈ విధంగా చెప్పలేని హృదయావేదన కలిగి తీరుతుంది

ఈ నాటి స్వతంత్ర భారతలో మన పిల్లలు కన్ను తెరిచి నిజమయిన చరిత్రలు తెలుసుకోవాలంటే, ఇటువంటి రచనలే పాఠ్య పుస్తకాలుగా రావాలి.

—శివశంకరమూర్తి

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


తప్పక చూడండి!
నాగావళి (విజేతా) ఫిలిమ్సు వారి
జరిగిన కథ
కథ-దర్శకత్వం కె.బాబూరావు నిర్మాత కె.ఎ.ప్రభా
ంగీతం ఘంటసాల కెమెరా బుల్‌బులే మాటలు
ఆంధ్ర: జోతీ పిక్చర్సు
సీడెడ్: నవభారత్
నైజాం: ఉషా ఫిలింస్